THE ANDHRA PATRIKA, MADRAS.

పంచమ ముద్రణము
వెల రు. 4-0-0
పోస్టేజి రు. 0-9-0.
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO.

తెలుగు మెఱుగులు
గ్రంథకర్త:
శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు. 2/- తపాలా ఖర్చులు 0-7-0
ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు 1.

Regd. No. M. 1118 సంపుటం 37, సంచిక నెం. 115 వికృతి సం॥ నిజాషాఢ శు॥ దశమి సోమవారం 24-7-1950 విడిపత్రిక వెల 1 అణా.

తూర్పు కోస్తారేవుపట్నం యాంగ్డాక్ తిరిగి ఉత్తరకొరియన్ల వశం

షాంఘేలోని స్పెయిన్ కాన్సల్‌కు ఉద్వాసన

టోక్యో, జులై 22: షాంఘేలో స్పెయిన్ కాన్సల్‌గా ఉన్న జూలియోడీ లారాకొచ్చియో జులై 21 వ తేదీలోగా దేశం విడిచివెళ్ళాలని షాంఘే సైనిక కంట్రోలు సంఘం 11 వ తేదిన ఉత్తరువు చేసిందని పెకింగ్ రేడియో వెల్లడించింది.

లారాకొచ్చియో కమ్యూనిస్టు ప్రభుత్వం పట్ల అగౌరవ భావాన్ని వెల్లడించి కమ్యూనిస్టు ప్రభుత్వి ఉత్తరువులను ఉల్లంఘించాడనీ, క్షమాపణ ఇవ్వటానికి నిరాకరించాడనీ అందువల్ల దేశం విడిచిపెట్టి పోవలసినదని ఉత్తరువు చేయబడినదనీ పెకింగ్ రేడియో వివరించినది.

న్యూయార్క్ నగర రక్షణసన్నాహాలు:

న్యూయార్క్, జులై 22: న్యూయార్క్ నగరంలోనూ, రాష్ట్రంలోనూ నివసిస్తున్న 140 లక్షల మంది ప్రజలను అవాంతర సమయంలో రక్షించటానికి అధికారులు తగినసన్నాహాలు చేస్తున్నారు. రాష్ట్రమంతటా 8 వైళ్ళకి ఒకటిచొప్పున విమానదాడి పరిశీలన స్థావరాలు నెలకొల్పబడ్డవి. వీటిలో 14,500 మంది వలంటీర్లు పని చేస్తున్నారు.

యాటంబాంబు దాడి జరిగితే ప్రత్యేక చికిత్సా కేంద్రాలు

ఆటంబాంబుల దాడికి గురి అయే వారి చికిత్సకోసం 92 మంది అదనపు సైర్గులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడ్డది. 15 వేల మంది నర్సులకుకూడా ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుంది. క్రిమిబాంబులు, విషవస్తుబాంబులు మొదలైనవి దాడి బడితే తీసుకోవలసిన చర్యలకుకూడా ఏర్పాట్లు చేయబడుతున్నవి. అవసరమయితే నగరాన్ని ఖాళీ చేయటానికి కూడా ఏర్పాట్లు జరుగుతున్నవి.

24 గంటల్లో చేయజారిపోయి సట్లుజనరల్ మెకార్థర్ ప్రకటన

టేజాన్‌కు ఆగ్నేయంగాకమ్యూనిస్టుల దాడిఎదుర్కోడానికిఅమెరికన్లసన్నాహం

అమెరికా కార్యాలయం, (కొరియా) జులై 23: కొరియా తూర్పు కోస్తా పట్టణం యాంగ్డాక్‌ను ఉత్తరకొరియన్ సేనలు తిరిగి ఆక్రమించుకున్నవని నేడు వెలువడిన 'మెకార్థర్ కార్యాలయ ప్రకటన తెలియజేస్తున్నది,

అమెరికన్, దక్షిణ కొరియన్ సేనలు, దగ్ధపటలమైన ఈ రేవును ఆక్రమించినట్లు ప్రకటన వెలువడి సరిగా 24 గంటలుమాత్రమే అయింది. గత 24 గంటలలో మిగతారంగాలలో చెప్పదగిన మార్పేమీ లేదని కూడా ఇదే ప్రకటనలో వున్నది. టేజాన్‌కు ఆగ్నేయంగా కొద్ది మైళ్లలో ఉత్తర కొరియన్ల కొత్తదాడి జరుగుతుందేమోనని అమెరికన్లు రక్షణబల నిర్మాణం సాగిస్తున్నారు.

సేవూల్ దగ్గరఉన్న కింపో విమానాశ్రయం మీద అమెరికన్ బాంబర్లు దాడిచేసి భూమి మీద మరుగుచేయబడ్డ 7 విమానాలను నాశనం చేసినవి. విమాన విధ్వంసక ఫిరంగులు తీక్షణంగా ప్రతిఘటించినవి కాని శత్రువిమానాలు రాలేదు. అమెరికన్ విమానాలు రాడార్ల సహాయంతో ఉత్తర కొరియాలో స్థావరాల మీద బాంబులు వేసినవని ఆప్రకటన వెల్లడిస్తున్నది.

15 కొరియన్ విమానాలు అమెరికన్ విమానాశ్రయంమీద అకస్మాత్తు దాడి జరిపినట్లు వచ్చిన వార్త నిజంకాదని అమెరికన్ అధికారులు ప్రకటించారు.

అదనపు అమెరికన్ బలాలు: కొరియాలో

కొరియాలో అమెరికన్ సైన్య కార్యాలయం, జులై 23: గోడానికి కొన్ని మైళ్లు కిందగా మోహరించి ఉన్న అమెరికన్ సేనలు ఈ వేళ కమ్యూనిస్టుల దాడిని ఎదుర్కొంటూ ఉన్నవి. గురువారం నాడు టేజాన్ పడిపోయిన తరవాతి పోరాటంలో రెండు రోజుల పాటు ఉధృతం తగ్గిఉన్న అదను చూసుకుని అమెరికన్లు యుద్ధరంగానికి అదనపు సైన్యాలనూ, సప్లయినూ ఉరికిస్తూనే ఉన్నారు. త్వరలోనే కొరియన్‌లు పెద్ద ఆశ్చర్యం కలిగించే దెబ్బ తినగలరని అమెరికన్లు భావిస్తున్నారు.

అన్ని రంగాలలోను చెదరు వాటుగా పోరాటాలు జరుగుతునే ఉన్నవి. మ్యాగరంగంలో దక్షిణ కొరియన్లకు సహాయంగా అమెరికన్ నీగ్రోసేనలు ప్రవేశపెట్టబడినవి. ఉభయ పక్షాల విమాన బలాలు ఎదిరి బలాల మీద దెబ్బతీస్తూనే ఉన్నవి. టేజాన్ రంగంలో పోరాడుతున్న అమెరికన్ 24 వ పటాలపు సేనాని మేజర్ జనరల్ డీన్ యుద్ధంలో కనిపించకుండా పోయిన వారిలో చేర్చబడ్డాడని అమెరికన్ సైన్య శాఖ నిన్న ప్రకటించింది.

యుద్ధరంగంనుంచి వస్తున్న సరికొత్త

2 వ పేజీ చూడుడు

"ట్రూమన్ శ్రేణి"



కమ్యూనిస్టులు దీనిని దాటిపోరాదంటూ ట్రూమన్ అధ్యక్షుడు గీచిన గిరిగీత

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ఉభయ ప్రధానమంత్రులకృతనిశ్చయం

ఢిల్లీ సంప్రదింపులు మరికొన్నిరోజుల పాటు కొనసాగేసూచన

న్యూఢిల్లీ, జులై 22: భారత ప్రధాని పండిట్ జవహరిలాల్ నెహ్రూ, పాకిస్థాన్ ప్రధాని లియాఖత్ అలీఖాన్, కాశ్మీర్ మధ్యవర్తి సర్ ఓవెన్ డిక్సన్‌గారలు యివాళగూడా కాశ్మీర్ సమస్యపై 5 గంటలసేపు చర్చజరిపారు.

తిరిగి రేపు ఉదయం 10-30 గం॥ లకు సమావేశమవుతారు. కాశ్మీర్ సమస్యపై వీరి చర్చ ప్రారంభమై యిప్పటికిది మూడవరోజు.

కాశ్మీర్ సమస్యపై యీ సంప్రదింపులు దీర్ఘకాలం కొనసాగవచ్చునని, పాకిస్థాన్ ప్రధాని లియాఖతాలీ తన ప్రయాణాన్ని వాయిదా వేసుకొని మరికొన్ని రోజులపాటు ఢిల్లీలోనే ఉండవచ్చునని తెలుస్తున్నది.

ఇవాళ గూడా సమావేశానంతరం సంయుక్త ప్రకటన వెలువడింది. సమావేశం ఉదయము, సాయంకాలము ఎన్నిగంటలనుండి ఎన్నిగంటలవరకూ జరిగినది తప్ప విశేషాలేమీ తెలుపబడలేదు.

మధ్యవర్తి సర్ ఓవెన్ డిక్సన్ తోడ్పాటుతో, కాశ్మీర్ సమస్యపై ఉభయ ప్రధాన మంత్రుల సంప్రదింపులు శుభసూచకంగా ప్రారంభమైనవి. కాశ్మీరు సమస్యను యీ వత్తూ త్వరలో పరిష్కరించాలనే గట్టి పట్టుదలతో, నెహ్రూ, లియాఖతాలీలు, యీసంప్రదింపులు కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంలో యెన్నో అనుబంధ సమస్యలు తిన్నముడిపడి సహజం. వాటన్నింటిని తేల్చుకొని అంతిమాంశాలపైనా సమాధానానికి రావాలంటే కొంతకాలం పట్టవచ్చు. ఉభయులూ సహృదయతతో యిచ్చి పుచ్చుకోవాలనే పంథా అనుసరిస్తే సంప్రదింపులు సాగిస్తున్నట్లు యిక్కడి అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే సంప్రదింపులు 12½ గంటలు జరిగాయి.

ఢిల్లీ ఒడంబడిక

ఒకవంక నెహ్రూ లియాఖతాలీల సంప్రదింపులు సాగుతుంటే, మరొకవంక, భారత విదేశాంగ వ్యవహారశాఖా కార్యదర్శి యస్. దత్తు, పాకిస్థాన్ ప్రభుత్వి ప్రధాన కార్యదర్శి మహమ్మదాలి, ఢిల్లీ ఒడంబడిక ఎలా అమలు జరుగుతున్నదీ 5 గంటలసేపు పరిశీలించారు.

లియాఖతాలీకి అధ్యక్షుని విందు

న్యూఢిల్లీ, జులై 22: భారత రిపబ్లిక్ అధ్యక్షులు డా॥ రాజేంద్రప్రసాద్, పాకిస్థాన్ ప్రధాని లియాఖతాలీ గౌరవార్థం నేటిరాత్రి విందిచ్చారు. ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ, మిగతా మంత్రులు, పాకిస్థాన్ హైకమిషనర్ మధ్యవర్తి సర్ ఓవెన్ డిక్సన్ 300, విదేశాంగశాఖల ఉన్నతోద్యోగులు, యీ విందుకు హాజరైనారు. ఈ విందు సభ 'బాల్‌రూమ్' లో యేర్పాటు చేయబడింది. భవనంపై భారత పాకిస్థాన్ జాతీయ పతాకాలు ఎగుర వేయబడినవి.

కొరియాలో అమెరికా విజృంభణ ఇప్పట్లో సాధ్యపడదట

ఉన్నతోద్యోగి సూచన

వాషింగ్టన్, జులై 22: కొరియాలో అమెరికన్ సేనలు పెద్ద ఎత్తున ఎదురుదాడి జరపటానికి శేరదృతువు మధ్యలోనో, లేక వసంత ఋతువు వచ్చేవరకో సాధ్యపడక పోవచ్చునని అమెరికన్ రక్షణశాఖకు చెందిన ఒక ఉన్నతోద్యోగి నే డిక్కడ వెల్లడించాడు. ఈయన పేరు వెల్లడించటానికి అవకాశం లేదు.

శీఘ్ర విజయాన్ని ఆశించవద్దని ఈయన అమెరికన్‌లను హెచ్చరిస్తున్నాడు.

"మళ్లీ త్వరలోనే అమెరికన్ సేనలు దెబ్బతినవలసివస్తే ప్రజలు భయపడటం గానీ, ఆందోళన చెందటం కానీ కూడదు. శత్రువుకి సాధ్యమైనంతి ఎక్కువ నష్టాన్ని కలిగిస్తూ, వారి గమనాన్ని తగ్గించి వ్యవధి సంపాదించటానికై అమెరికన్ అధికారులు ప్రయత్నిస్తున్నారు," అని ఆయన వివరించాడు.

'సమితిలో సవరైన సభ్యత్వంకమ్యూనిస్టుల నిజాయితీ పరీక్షకు ఉపయోగపడుతుంది'

అమెరికా విదేశాంగమంత్రి ఎచిసన్‌కు నెహ్రూ హెచ్చరిక

జులై 22: కాంగ్రెస్ తుంది.

వ్రాసినట్లు 'న్యూయార్క్ టైమ్స్' రాజకీయ విలేఖరి కథనం:

న్యూయార్కు, జులై 22: న్యూయార్క్ టైమ్సు రాజకీయ విలేఖరి జేమ్స్ రెస్టన్ ఈ వేళ పండిత నెహ్రూ అమెరికా విదేశాంగ శాఖా కార్యదర్శి, ఎచిసన్‌కు కొత్తగా ఒక లేఖ పంపించారనీ విశ్వాస వాతావరణం కలిగించడానికై కమ్యూనిస్టు చైనాను ఐక్యరాజ్య సమితిలో ప్రవేశపెట్టడం అవసరమని దానిలో వ్రాశారనీ చెప్పారు.

అమెరికా ప్రభుత్వశాఖ ఇంతకుపూర్వం ప్రకటించిన లేఖలకంటె వేరే లేఖ లేదు. తమకు నేరలేదని అంటున్నదికాని నూతన లేఖ ఒకటి ఎచిసన్ పేర వచ్చి తీరిందని ఈ విలేఖరి చెబుతున్నాడు.

డీన్ ఎచిసన్ నిన్న పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ కొరియా యుద్ధంలో కొత్తగా జరిగే రాజీప్రయత్నాలను గురించి తమ కేమీ తెలియదనీ, తమకు పండిత నెహ్రూకు మధ్యన ఉత్తరప్రత్యుత్తరాలన్నీ ముగించాయనీ, పండిత నెహ్రూకు ఇంక లేఖ లేవీ వ్రాయవలసిలేదనీ అన్నారు.

రెస్టన్ ఈ విషయంలో ఇల్లాగ చెప్పారు. కొరియా యుద్ధం ముగింపడానికి కమ్యూనిస్టు చైనాను దేవరతుగా సమితిలో తీర్చుకోవాలని పండిత నెహ్రూ తమ లేఖలో వ్రాశారు. అయితే డీన్ ఎచిసన్ ఉత్తర కొరియా కమ్యూనిస్టులు తమ సేనలు 38 వ అక్షాంశ రేఖకు మరలిస్తేగాని యుద్ధ విరమణ జరగదని చెప్పారు.

పండిత నెహ్రూ తమ లేఖలో ఇలాంటి నియమం విధించద్దనీ ఈ నియమం విధిస్తే రష్యా మరికొన్ని నియమాలను విధించవచ్చుననీ, దానివల్ల కొరియాలో రాజీ కుదిరే అవకాశాలు సన్నగిల్లిపోతాయనీ

కమ్యూనిస్టు చైనాను జేవరతుగా సమితిలో తీర్చుకోవాలనీ, దానివల్ల బాగా విశ్వాస వాతావరణం ఏర్పడగలదనీ, అప్పటికే కమ్యూనిస్టులు నిజాయితీతో వ్యవహరించి శాంతికి తోడ్పడకపోతే ప్రపంచంలోని అభిప్రాయం వారికి వ్యతిరేకించగలదనీ, కమ్యూనిస్టుచైనాను సమితిలోచేరిస్తే కొరియా సమస్య శాంతంగా పరిష్కరించబడవచ్చని రష్యా కోరుతున్నదనీ వ్రాశారు.

పండిత నెహ్రూ అంతటితో ఊరుకోకుండా ఫ్రాంసు, క్యూబా, ఈక్వెడారు,

2 వ పేజీ చూడుడు

ఫార్మోజాపై దండయాత్రకు కమ్యూనిస్టుచైనా సంరంభం

కోస్తాలోజాతీయచైనాకుచెందినకిన్మెన్ దీవులపై పెద్దపెట్టునఫిరంగికాల్పులు

తైపే, జులై 22: చైనా కోస్తాకు సమీపంలో ఉన్న ద్వీపాల నుంచి కమ్యూనిస్టులు జాతీయ సైన్యాల ఆక్రమణలోఉన్న కిన్మెన్ లిటిల్ కిన్మెన్ దీవులమీదికి శుక్రవారం రాత్రినుంచి నిర్విరామంగా శతఘ్నికాల్పులు జరపడం మొదలుపెట్టారని చైనా జాతీయ వాదులు ఈ వేళ రాత్రి ప్రకటించారు.

శుక్రవారం సాయంత్రం 6 గం. నుంచి రాత్రి 9 గం. వరకు కిన్మెన్‌మీద మళ్లీ ఈ వేళ లిటిల్ కిన్మెన్‌మీద కమ్యూనిస్టులు శతఘ్నులు పేల్చారట.

ఈ ద్వీపాలమీద దండయాత్ర చేయడానికి సిద్ధంగాకమ్యూనిస్టులు 1500 నౌకలను, మోటారు బోట్లను సమాయత్తపరుచుకున్నట్లు తెలుస్తున్నది. కిన్మెన్ లిటిల్ కిన్మెన్‌ద్వీపాలు చైనాకోస్తాకు ఫార్మోసాకు మధ్యగా ఉన్నవి. కమ్యూనిస్టులు ఈ దీవులమీదికి దండెత్తివస్తే ఫార్మోసాకు ప్రత్యక్ష ప్రమాదం ఏర్పడుతుంది. జాతీయ ప్రభుత్వి స్థావరమైన ఫార్మోసాను సంరక్షించ బలసిందని అధ్యక్షుడు ట్రూమన్ అమెరికా 7 వ నౌకాదళానికి ఇదివరకే ఉత్తర్వులు జారీ చేసియున్నారు. ఈ ఉత్తర్వు ప్రకారంగా అమెరికా నౌకాదళం కిన్మెన్ ద్వీపాల రక్షణకై తక్షణమే యుద్ధానికి దిగకుండా? లేక ఫార్మోసా సైన్యమీదికి వచ్చేవరకు వేచి ఉంటుందా అని ఇప్పుడు ప్రశ్న కలుగుతోంది.

కిన్మెన్ లిటిల్ కిన్మెన్ దీవులమీదికి కమ్యూనిస్టులు దండయాత్రకు సిద్ధమౌతున్నారు. గనుక ఈ పరిస్థితిలో మీరు ఏమి చేయదలచిందీ తక్షణమే తెలియ జేయవలసిందని కోరుతూ చైనా జాతీయ ప్రభుత్వం వాషింగ్టన్‌కు ఇంతకుముందే ఒక సందేశం పంపింది. లోగడ తాను జారీచేసిన ఉత్తర్వు ఫార్మోసాకు మటుకే వర్తిస్తుందని ట్రూమన్ సమాధానం చెబుతూడా లేక కిన్మెన్ దీవులకు కూడా ఈ ఉత్తర్వును అన్వయింప జేస్తాడా తెలుసుకోవాలని జాతీయవాదులు ఆతురతతో నిరీక్షిస్తున్నారు.

కిన్మెన్ లిటిల్ కిన్మెన్‌దీవులపై స్థావరాలు ఏర్పరుచుకొని జాతీయసైన్యాలు ఈమధ్య కొంతకాలం చైనాకోస్తాపై దిగ్బంధం జరిపినై.

కమ్యూనిస్టులు క్రితం అక్టోబరులో ఈ దీవులమీద దండయాత్రచేసి విఫలులైనారు. జనరల్ హులియెన్ నాయకత్వాన ఈ ద్వీపాలమీద ప్రస్తుతం 40 వేల జాతీయ సైన్యం ఉంది.

పోతే ఈసందర్భంలో ఇంకో అంశం కూడా తేలవలసి ఉంది. ఫార్మోసారక్షణకై 7 వ నౌకాదళాన్ని ట్రూమన్ నియోగించినప్పుడు, కమ్యూనిస్టుచైనా మీద దాడులు జరపవద్దని ట్రూమన్ జాతీయవాదులను అనుశాసించాడు; ఈ నిషేధాన్ని ఎత్తివేసి జాతీయవాదులకు ఇకనైనా కమ్యూనిస్టులపై ఎదురుదాడి చేయటానికి ట్రూమన్ అనుజ్ఞ ఇస్తాడా ఇవ్వడా అన్నది కూడా ఇప్పుడు తేలవలసి ఉన్నది.

బ్రిటిష్ ప్రభుత్వ వైఖరి

లండన్, జులై 22: ఫార్మోసాను

(2-వ పేజీ చూడుడు)

దక్షిణ మొలుకాస్‌లోని సెరందీవిపై ఇండోనీషియా రిపబ్లిక్ సేన ముట్టడి

తిరుగుబాటుదార్లను అణచివేసే ప్రయత్నం

జకార్తా, జులై 22: ఇండోనీషియా రిపబ్లిక్ ప్రభుత్వ బలాలు దక్షిణ మొలుకాస్ తిరుగుబాటు ప్రభుత్వాన్ని లొంగదీసే ప్రయత్నంలో సెరందీవిమీదదిగి దానిని ముంచెత్తుతున్నట్లు వార్తలువస్తున్నాయి.

సెరందీవి దక్షిణ మలక్కాస్ ద్వీపసమూహంలోకల్లా పెద్దది. దీనిమీద రిపబ్లిక్ బలాలు దిగినట్లు తిరుగుబాటుదార్లు ఆంచాన్ రేడియోద్వారా ప్రకటించారు.

ఇండోనీషియా రిపబ్లిక్ మిలటరీ ఉద్యోగులుగూడా ఈ విషయాన్ని అంగీకరించారు గాని, వివరాలేమిటో వెల్లడిచేయ నిరాకరిస్తున్నారు.

ఇప్పటికి సరిగ్గా ఒకవారంరోజుల క్రితం రిపబ్లిక్ బలాలు దక్షిణ మలక్కాస్ దీవుల తాలూకు బురూద్వీపంలో దిగాయి. ఇది సెరంద్వీపానికి తూర్పుగావుంది. ఇక్కడి తమ సైన్యాలు జయప్రదంగా తమ కార్యకలాపాలను నిర్వహించినట్లు జకార్తా ప్రభుత్వం ప్రకటించింది.

దక్షిణ మలక్కాస్ ద్వీపసమూహంలో ఆంబాన్, బురూ, సెరం, హరుకూ, సపుయా, ద్వీపాలు భాగాలుగా వున్నాయి. ఏప్రిల్ నెలలో ఇచ్చటవున్న ఇండోనీషియా సైన్యాలు రిపబ్లిక్ పక్షాన తిరుగుబాటుచేసి, స్వతంత్రాన్ని ప్రకటించినా ఈ దీవులను ఒక రిపబ్లిక్‌గా ప్రకటించలేకపోయినవి.

పోతే ఇండోనీషియా రిపబ్లిక్ ప్రభుత్వం ఇప్పటికి దాదాపు 5 సంవత్సరాలుగా పూర్వము డచ్చి తూర్పుఇండియా దీవులు అని పేర్కొనబడే ఇండోనీషియన్ భూభాగాన్నంతా ఒకేప్రభుత్వం చ్ఛత్రచ్ఛాయల్లోకి తీసుకురావాలని పోరాటంసాగిస్తూ వున్నవి. ఈ కార్యక్రమం ఆగస్టు 17 లోగా పూర్తికాగలదని ఇండోనీషియా రిపబ్లిక్ భావిస్తున్నది.

ఇక ఈ ఐక్యతకు అవరోధంగావున్నదల్లా ఈ దక్షిణమలక్కాస్ తిరుగుబాటుదార్లు మాత్రమే. వీరిని అణచెయడానికి ఇప్పుడుజకార్తా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. వీరు గనుక ఆగస్టు 17 లోగా లొంగిరాక పోయినట్లయితే వారినిమీద తీవ్రచర్యలు తీసుకోవాలని జకార్తా ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఆరోజు నాటికి వీరిలొంగిరాకపోయిన పక్షంలో డా॥ సుకర్నో ఆ తిరుగుబాటు ప్రభుత్వాన్ని రద్దు చేయగలసిందని ఆంబాన్‌నికు ఒక విజ్ఞప్తి గూడా చేస్తారు.

కాంగ్రెస్ అధ్యక్షుడుగా శంకర్ రావు దేవ్

న్యూఢిల్లీ, జులై 22: ఈ సారి కాంగ్రెస్ అధ్యక్షపదవికి ఢిల్లీ రాష్ట్రకాంగ్రెస్ సంఘంవారు శ్రీ శంకరరావుదేవు పేరును సూచిస్తూ నామినేషన్ పత్రాలను ఏ. ఐ. సి. సి. కార్యాలయంలో దాఖలు చేశారు.

'బెంగాల్ సమస్యను సంతృప్తికరంగా పరిష్కరించాలి'

శ్యామప్రసాద్ ముఖర్జీ హెచ్చరిక

కలకత్తా, జులై 22: యిప్పుడు బెంగాలు నెదుర్కొనుచున్న సమస్య సంతృప్తికరముగా పరిష్కారము కానియెడల దేశములో సంక్షోభము లేవదీయగోరువారికి బలము చేకూరునని మాజీభారత మంత్రి డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ గారు నేడు భారతప్రజలను హెచ్చరించిరి. సాంఘిక క్షేమానికి సంస్థయగు 'మిలాసీ' మాసికపంచులో నొసగిన సందేశమందు ఈ హెచ్చరికను తాను పదుద్దేశ్యములతో చేయుచుండెనని, బెంగాలు పరిస్థితులను యితర ప్రాంతముల ప్రజలు గ్రహించకుండిరని ఆయన చెప్పెను. బెంగాలుకు సంబంధించిన వార్తలు ప్రకటితము కాకుండెనని ఆయన చెప్పుచు నిజమును మరుగుపరుచుటచేత దేశమునకు చాలా హానికలుగుననిరి.

ఇప్పుడు బెంగాలులో నేర్పడియుండిన పరిస్థితి చరిత్రయందలి ఏయుగములోను, నాగరిక ప్రపంచములో నెచ్చటను యేర్పడియుండలేదని, 50 లక్షల ప్రజలు తమయిండ్లు వాకిండ్లు వదలి వచ్చినవలసివచ్చిన పరిస్థితి మరెచ్చటను ఉనికియుండి యుండలేదని ఆయన చెప్పెను. ఈ 50 లక్షలమంది ప్రాణములను రక్షించుటకు తగినయేర్పాట్లు చేయవలెననిరి. తూ. బెంగాలులో బాధలకు గురౌచున్న వేలకొలది పిల్లలు యిప్పుడు వీధులలో తిరుగుచున్నారని ఆయన చెప్పుచు ఈపిల్లలస్థితి శోచనీయముగా నున్నదని, వారిలో చిన్నతనపు ప్రయత్నించినవారిలో సగముప్రజలుకాని

(2 వ పేజీ చూడుడు)

యాంగ్డాక్ తిరిగి ఉ. కొరియన్ల వశం

(1-వ పేజీ తరువాయి)

వార్తలను పట్టి యుద్ధ స్థితి ఈకింది విధంగా ఉన్నట్లు తెలుస్తున్నది:

పశ్చిమం: అమెరికన్ సేనలే జాన్‌కి ఆగ్నేయంగాతమరక్షణ స్థావరాలను బలపరుచుకున్నవి. వారికి కుడివైపున దక్షిణ కొరియన్ సేనలు నిలిచి ఉన్నవి. ఈ వేళ కమ్యూనిస్టులు కొత్తదాడిని జరపవచ్చునని అమెరికన్లు ఎదురుచూస్తున్నారు. ఉత్తర కొరియన్లు ఎటు దెబ్బతీస్తారో కనిపెట్టే నిమిత్తం అమెరికన్ గస్తీదళాలు విశ్వప్రయత్నం చేస్తున్నవి.

టేజాన్‌కి ఇంకా పడమరగా కిందికి దోసుకుని వస్తున్న కమ్యూనిస్టు బలాలు అమెరికన్ల వామపార్శ్వాన్నిచుట్టివేయ ప్రయత్నిస్తున్నారు. టేజాన్‌కి సరిగా దక్షిణాన 45 మైళ్ళ దూరంలో వున్న ఇంసిల్‌ని కమ్యూనిస్టులు ఆక్రమించారని వచ్చిన వార్తలను మెకార్థర్ కార్యాలయం ఖండించింది. ఇంసిల్ చోంజూకి 20 మైళ్లు ఆగ్నేయంగా ఉన్నది. దీనికి పడమర 17 మైళ్ళ దూరాన కుంజీనుంచి కమ్యూనిస్టులు తొసుకుని వస్తున్నారు.

మధ్యరంగం: అమెరికన్ నీగ్రోదళాలు, దక్షిణ కొరియన్లు కలిసియే చోన్‌లో గట్టిగా నిలబడుతున్నారు. టేగూ-టేజాన్ రహదారి మీద కూడలి అయిన కుంచాన్‌ని ఆక్రమించటానికి కమ్యూనిస్టులు అదనపు సేనలను ఉరికిస్తున్నట్లు తెలుస్తున్నది.

తూర్పు: యాంగ్ డాక్ రేవును తిరిగి ఆక్రమించుకున్న అమెరికన్లు, దక్షిణ కొరియన్లు తీరంవంబడే పైకితోసుకుని పోతున్నారు.

ఆకాశరంగం: వాన జోరుగా కురుస్తున్నప్పటికీ అమెరికన్ బాంబర్లు పోయాంగ్యాంగ్ ప్రాంతంలో దాడిచేసి రైల్వేస్థావరాలమీద దెబ్బతీసినవనీ, శత్రు సైనికసమూహాల మీద అమెరికన్ విమానాలు జరిపిన దాడులవల్ల 6 టాంకులు, 6 మోటారు శకటాలు దెబ్బతిన్నవనీ మెకార్థర్ ప్రకటన వెల్లడిస్తున్నది. 15 కొరియన్ ఫైటర్-బాంబర్ విమానాలు ఒక అమెరికన్ విమానాశ్రయం మీద అకస్మాత్తుగా దాడిచేసి పోయినవనీ, కొరియన్ విమానాలు అకస్మాత్తుగా దెబ్బతీసి వెళ్లటం ఇది రెండవసారి అనీ తెలియవచ్చినది.

అమెరికన్ నౌకాదళాలు తూర్పుతీరం మీద విస్తారంగా కాల్పులజరిపి శత్రుగమనానికి ఆటంకం [illegible]చినవని మెకార్థర్ ప్రకటన వెల్లడిస్తు[illegible]

కొరియాలో బ్రిటిష్ సముద్ర విమానాలు

లండన్, జులై 22: బ్రిటిషు సంస్థానాలు జలవిమానదళం ఒకటి కొరియారంగంలో పోరాడుతున్నదని బ్రిటిషు విమానశాఖా మంత్రి ఆర్థర్ హోల్మెర్సన్ నేడు పూల్వర్ హాంప్టన్‌లో ప్రసంగిస్తూ వెల్లడించాడు.

యుద్ధరంగ ప్రస్వాత: మెకార్థర్ వ్యూహం

లండన్, జులై 23: అమెరికన్ సైన్యం, నౌకాదళాల దళాలకు దూరప్రాచ్యానికి వెళ్లటానికి సిద్ధంగా ఉండాలని చేయబడ్డ హెచ్చరికను గమనిస్తే అమెరికా కొరియా రంగానికి పెద్ద ఎత్తున సేనలు పంపనిశ్చయించినట్లు స్పష్టపడుతున్నది. ప్రస్తుతం అక్కడ ఉన్న మూడు అమెరికన్ పటాలాలు, అయిదు దక్షిణ కొరియన్ పటాలాల శేషాలుకలిసి 180 మైళ్ళ రంగాన్ని నిభాయించలేక పోరుస్తున్నవి. అందువల్ల అమెరికన్ సేనలు పెద్ద ఎత్తున ఎదురుచూడాడి జరపగలిగే అంతవరకూ, యుద్ధరంగాన్ని కదలక చేయకుండటం మెకార్థర్ ప్రస్తుత వ్యూహంగా భావించబడుతున్నది.

ప్రస్తుతం కమ్యూనిస్టులు 80 మైళ్ళ రంగాన- [illegible] వరకూ విజృంభిస్తున్నారు. ఈ దాడికి పడమటి చివర అమెరికన్ 24 వ పటాలాలూ, తూర్పు చివర మరికొన్ని పటాలాలూ పోరాడుతున్నవి. మధ్య పటాలం మధ్యరంగంలో చుంగ్జూ-యాంగ్‌ల మధ్య పోరాడుతున్న దక్షిణ కొరియన్ [illegible] (మధ్యరంగంలో అమెరికన్ నీగ్రో సేనలు [illegible] కన్పించాయి.)

ప్రస్తుతం [illegible] పట్టణం [illegible]

మార్గాలను రక్షించు కొనటం అత్యంత ప్రధాన విషయం కాబట్టి తూర్పురంగంలోనే అమెరికన్లు నిలవటానికి ప్రయత్నిస్తారనీ, పశ్చిమ రంగంలో వెనక్కు తగ్గినా ఇబ్బంది ఉండదుకనుక, అటునైపు అమెరికన్ సేనలు ఇంకా వెనక్కి తగ్గవచ్చునని చెప్పవచ్చును.

(గ్లోబ్)

ముఖర్జీ హెచ్చరిక

1-వ పేజీ తరువాయి

ఆయనచెప్పెను. రాబోవుతరము పూర్తిగా తిడిచిపేయబడునని దీనియర్థమనిరి. తమకు చాలా అన్యాయము జరిగెనని యిటీవలతాను పర్యటించినప్పుడు శరణాగతులుతమతోచెప్పిరనిరి. తమకష్టములను నివారించవలెనని వారు కోరిరనిరి. ఇట్టిమన స్వత్వములకలవారు దేశములో సంక్షోభము లేవదీయ గొరెడితరగతివారికి వశమగు అవకాశము కలదనిరి. తాను మతిదృక్పథంతో మాట్లాడుచుండెనను విమర్శలకు సమాధానము చెప్పుచు భారతదేశవిభిజన మతము పైవాధారపడినదనిర్ణయమేననిరి. ఈ నిర్ణయఫలితం గామహాకష్టముల పాలైనవారు సహాయము కోరేయెడలవారు మతదృక్పథంతో మాట్లాడుచున్నారని చెప్పగూడదనిరి. ప్రజలనిర్మాణాత్మకమగు విధమున ఈ విషయమునువిచారించి ప్రభుత్వమువారి పొరబాటులను ధైర్యముగా ప్రభుత్వమువారికి తెలుపవలెననిని, స్వాతంత్ర్యము చేకూరినతరవాతి కలిగినమహాకష్టమును ధైర్యముతో నెదుర్కొనవలెనని ఉద్బోధించిరి. ప్రభుత్వమువారును, ప్రజలును కలసి శరణాగతిసమస్యను పరిష్కరింపజాలకపోయినయెడల సంఘమునంతటిని దిగమ్రింగు మహోపద్రవము వాటిల్లుననిరి.

ఫార్మోజాపై దాడికి కమ్యూనిస్టుల సన్నాహాలు

(1-వ పేజీ తరువాయి)

సంరక్షించాలని అమెరికాచేసుకున్న నిర్ణయంపట్ల బ్రిటిషుప్రభుత్వం వైఖరి ఏమిటో విశదీకరించవలసిందని కోరుతూ నార్మన్ బార్ (కన్సర్వేటివ్) రిఛర్డ్ క్రాస్మన్, జెగ్రిమండ్ పుడ్ (లియాట్ (కార్మికపక్షం) అను నలుగురు పార్లమెంటు సభ్యులు పైమ్సులో ఈ వేళ బహిరంగలేఖ వ్రాశారు. ఈ లేఖ సారాంశం ఇది: దక్షిణకొరియా పరిస్థితి ఫార్మోసాపరిస్థితిఒకటికావు. దక్షిణకొరియా ఐక్యరాజ్యసమితివల్ల అనుఅంతర్జాతీయఒడంబడిక ద్వారాను ఒక ప్రత్యేక రాజ్యాంగం గుర్తించబడ్డది. కాబట్టి దక్షిణ కొరియామీద దండయాత్ర జరిగిన ముందు దానిని దురాక్రమణ కిందే పరిగణించాలి. సాయం చేయటంలో అస్పంగతేమీలేదు. కాని ఫార్మోసా విషయం [illegible] చేతనంటే 1943 లో [illegible] లోంలో ఫార్మోసాను [illegible] ఒక తాత్కాలిక నిర్ణయం జరిగింది. శాంతి ఒడంబడికలో ఫార్మోసా భవిష్యత్తు విషయమై అంతిమ నిర్ణయం జరుగుతుందనీ, అంతవరకు ఫార్మోసానుచైనా క్రిందనే ఉంచాలనీ ఆ సమావేశంలో తీర్మానించబడింది. అంతేకాక బ్రిటన్ ఈలోగా కమ్యూనిస్టుచైనా ప్రభుత్వాన్ని గుర్తించటం కూడా జరిగింది; అందువల్ల ఫార్మోసాకు కమ్యూనిస్టుచైనా కప్పగించడానికి బ్రిటన్ పరోక్షంగా సమ్మతించినట్లయింది. ఫార్మోసా రక్షణకై అమెరికా కమ్యూనిస్టుచైనాతో యుద్ధానికి దిగవలసివస్తే, కమ్యూనిస్టు ప్రభుత్వం దానిని దురాక్రమణగా పరిగణించి రష్యాను సంధి ఒడంబడికను అనుసరించి తనకు సాయం చేయమని విజ్ఞప్తి చేయవచ్చును.

ఆవిధంగా రష్యా అమెరికాలమధ్య యుద్ధం ప్రారంభమయే ప్రమాదం ఉంది. బ్రిటన్ ఈ విషయంలో ఏం చేయదలచిందో ఇంకా స్పష్టపడలేదు. ఫార్మోసామూలంగానే గనక ప్రపంచ సంగ్రామం ప్రజ్వలిస్తే బ్రిటన్ అప్పుడు అమెరికాకు సాయంచేసేది లేదని బ్రిటిష్ ప్రభుత్వం అమెరికాకు స్పష్టపరచిందా? నిజంగా అటువంటి పరిస్థితిలో సాయంచేయకూడదనే బ్రిటిష్‌ప్రభుత్వం అభిప్రాయమనేట్లయితే, ఈవిషయాన్ని అమెరికా ప్రభుత్వానికి ఎంత త్వరగా తెలియజెబితే అంతమంచిది. లేకపోతే ఆలస్యం అమృతం విషం అన్నట్టవుతుంది.

ఒక వేళ ఇట్లాకాక, ఏపరిస్థితిలోనైనా సరే అమెరికాకు సాయపడాలన్న జే బ్రిటిష్ ప్రభుత్వం ఉద్దేశం అయేట్లయితే, బ్రిటిష్ ప్రజానీకానికి ఆ విషయాన్ని త్వరలో స్పష్టపరచవలసిన బాధ్యత ప్రభుత్వంమీదఉన్నది.

ఎచిసన్‌కు పండిట్ నెహ్రూ మూడవ లేఖ

(1-వ పేజీ తరువాయి)

ఈజిప్టు దేశాలు కమ్యూనిస్టుచైనాను సమితిలో ప్రవేశపెట్టడానికి ఇండియాతో సహకరించాలని కూడా కోరాయి. రష్యా, కమ్యూనిస్టుచైనాలు యుద్ధంలో దిగకూడదనికూడా వీరా దేశాలకు వ్రాశారని తెలుస్తున్నది.

వార్త నిజంకాదని అమెరికా ప్రభుత్వశాఖ ప్రకటన

వాషింగ్టన్, జులై 22: కొరియాసమస్య పరిష్కరించడానికి కమ్యూనిస్టు చైనాను సమితిలో చేర్చకోవాలని పండిట్ నెహ్రూ వేసే కొత్తగా లేఖ వ్రాశారన్న వార్త నిజంకాదని ఇక్కడి అమెరికా ప్రభుత్వశాఖ, భారత రాయబార కార్యాలయంకూడా అన్నాయి.

న్యూయార్క్ టైమ్సు మాత్రం పండిట్ నెహ్రూ కొత్తగా దీన ఎచిసన్‌కు లేఖ ఎంపంచారనే వార్తతోబాటు ఆ లేఖా [illegible]

నెహ్రూ శాంతిసూచనను బలపరుస్తూ వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయానికి లేఖల పరంపర

వాషింగ్టన్, జూలై 22: వాషింగ్టన్‌లోని ఇండియా రాయబార కార్యాలయానికి కొరియా యుద్ధ విషయంలో పండిత నెహ్రూ మధ్యవర్తిత్వం నెరపాలని సూచించే లేఖలు అనేకంగా వస్తున్నాయని పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు.

కొరియా యుద్ధం ప్రపంచ యుద్ధం కాకుండా చెయ్యవలసిందని, ఈ విషయంలో విజయలక్ష్మిపండిట్ పండిత నెహ్రూతో సంప్రదించాలనీ ఈ లేఖలలో ఉన్నదట.

ఒక లేఖలో పండిత నెహ్రూ చాలా ధైర్యంతో ప్రవర్తించారనీ అయితే ఈయన కొంచెం తొందరపాటుపడుతున్నారనీ, ఈయన ఇంకా ధైర్యంతో ప్రవర్తించి కొరియా యుద్ధాన్ని ఆపుచెయ్యాలనీ ఉన్నది.

ఒక భారతాధికారి ఈ విషయంలో ప్రసంగిస్తూ పండిత నెహ్రూకు రష్యాను సంతృప్తిపరిచే అభిప్రాయం లేదనీ, కొరియా యుద్ధం విస్తరించకుండా చూడడమే ఆయన ఉద్దేశమనీ, చైనా రష్యాలకు భద్రతా సమితిలో ప్రవేశం కలిగించిన తరువాత కూడా అవి శాంతికి ప్రయత్నించకపోతే, ఆ నింద వాటిమీద పడగలదని ఆయన అభిప్రాయమనీ, చైనాకు భద్రతాసంఘంలో ప్రవేశం కలిగించడానికి ఇండియా యింతకు పూర్వం కూడా ప్రయత్నించినదనీ చెప్పారు.

అమెరికాలోని ఇండియా లీగ్ కూడా ఇండియా కొరియా తీర్మానాన్ని సమర్థించినందుకు ఇండియాను అభినందించింది.

ఫార్మోజా వియత్నాములను గురించి వచ్చే ఐక్యరాజ్యసమితిలో ప్రవేశపెట్టాలనీ ఐక్యరాజ్యసమితి ద్వారానే కొరియా సమస్యను పరిష్కరించాలనీ ఇండియా లీగ్ తీర్మానించింది.

కొరియా కాశ్మీర్‌లపై న్యూయార్కు పత్రికల వ్యాఖ్యానం

ఇండియా కొరియా రాజకీయ చేసిన ప్రయత్నాలను గురించి న్యూయార్కు పత్రికలింకా వ్యాఖ్యానిస్తున్నాయి.

న్యూయార్కు పోస్టు ఈ విషయంలో వ్యాఖ్యానిస్తూ స్టాలిన్ ముండ్లభాద ఇవ్వపోతే దానిని గులాబీలదండ అని పండిత నెహ్రూ భావించడం విచారకరమనీ పండిత నెహ్రూ రష్యాను కొరియా యుద్ధం మానిపించవలసినదని అడగాలనీ, ఇది ఇలాగ ఉండగా ఫార్మోజా, ఇండోచైనాల విషయంలో ఆసియాలో అపసమ్మతం బయలు దేరినదనీ, ఈ రెండిటి స్వాతంత్ర్యము ఐక్యరాజ్యసమితి సంరక్షించాలనీ అన్నది.

న్యూయార్కు టైమ్సు ఈ విషయంలో ఇలాగ వ్యాఖ్యానించింది. "ఇండియా కుకాశ్మీర్ సమస్య ఇంకా ఉండనే ఉన్నది. కాశ్మీర్ సమస్య చాలా చిక్కుసమస్య. ఐక్యరాజ్యసమితి దీనిలో మధ్యవర్తిత్వం నెరపుతానని అన్నది ఐక్యరాజ్యసమితి చేసిన సూచన తెన్నిటికో ఇండియా తిరస్కరించింది. ఇండియా కాశ్మీరంలో ముఖ్యభాగాలను ఆక్రమించింది. కాశ్మీరులో నూటికి 75 మంది మహమ్మదీయులు కాబట్టి వారు తమ పక్షాన చేరగని ఇండియా భయం. కాశ్మీరు కూడా కొరియాంటిదే.

ఇండియా అనధికార రాజకీయవర్గాలు ఇండియా రష్యాను జెనకవేసికొని వస్తున్నదని అనడం అన్యాయం అని అంటున్నారు. చైనా విషయం ఇండియా మొదటినుంచీ ప్రతిపాదిస్తున్నదనీ, ఇది కొరియా యుద్ధానికి పూర్వంనుంచీ వున్న విషయమేననీ నీరు చెబుతున్నారు. అయితే ఇండియా ఉత్తర కొరియాయే దురాక్రమణ చేసినదని కూడా చెప్పిందనీ, దురాక్రమణదారులను అరికట్టకపోతే ఐక్యరాజ్యసమితి భగ్నమై పోగలదని పండిత నెహ్రూ ఉద్ఘాటించారనీ కూడా ఈ రాజకీయవర్గాలు అంటున్నారు.

గవర్నరుగారి భార్యకు మలేరియా జ్వరం

బళ్ళారిజిల్లా పర్యటన కార్యక్రమం నిలుపుదల

బళ్ళారి, జూలై 23: గవర్నరుగారి భార్యకు మలేరియాజ్వరం తగిలినట్లు వార్త వచ్చింది. ఇందువల్ల బళ్ళారిజిల్లాలోగవర్నరుగారిపర్యటనసందర్భంలో ఆమెకార్యక్రమం నిలిచిపోయింది. అయితేస్థానికప్రభుత్వాస్పత్రి ఆవరణలో చేవుఆమె జరపవలసివున్న గుడుదూరు లక్ష్మీదేవమ్మ కాన్పులవార్డు ప్రారంభోత్సవాన్ని గవర్నరుగారే జరుపుతారు.

(స్వ. వి.)

గౌ॥ ర. అ. కిద్వాయిగారు

జనరలుపోస్టాఫీసు రహస్యంగాపోయి చూచుట

మదరాసు, జూలై 23: ఇండియాప్రభుత్వ తపాలాశాఖమంత్రి గౌ॥ రఫీ అహమ్మద్ కిద్వాయిగారు, నేడుదయం బెంగుళూరునుండి రైలులోవచ్చిరి. ఉద్యోగంబట్టిదంవారికి ఘనమగుస్వాగతి మొసంగిరి. హోడోసురోడ్డులో మిత్రునింట అతిథిగ రెండురోజులుండురు.

నేడుదయంవారు జనరలు పోస్టాఫీసుకు రహస్యంగాపోయి కౌంటరుదగ్గర, ఇంస్ట్రుమెంటరీయము నున్నగన్నియు సాధారణ వ్యక్తివలెచూచి, పనులన్నిదరిగాజరుగుచున్నవో లేదోచూచి స్వయముగా తెలుసుకొనిరి.

నేడు రిజియనలు డైరక్టర్ఆఫ్ మీట్రియాలజీ కార్యాలయం తనికీచేసిరి. అచట నానుగెజెటెడు ఉద్యోగుల విన్నపమాలించిరి.

స్థానిక కేంద్రప్రభుత్వోద్యోగుల సంఘాల రాయబారవర్గములకు నేడు దర్శనమిత్తురు.

కార్మిక తగవుల పరిష్కార విధానం

హైకోర్టులో కేసు

మదరాసు, జూలై 22: కార్మిక తగవుల చట్టంప్రకారం నియమింపబడిన ఇండస్ట్రియలు ట్రిబ్యూనలు ఒకసారి తీర్పుచెప్పినాక, రెండవసారి అదేకేసుపై అనుబంధపు తీర్పు చెప్పవచ్చునా? కుంభకోణం పట్టు ఉత్పత్తిదారులు- చేనేతగాండ్రు యజమాని-నాఖుగు నిర్వదనంక్రిందకు వత్తురా? వారితగవు ట్రిబ్యునలు విచారించవచ్చునా? అన్నవిషయాలు చర్చించి తీర్పుచెప్పటకు హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి రాజమన్నారు, న్యా॥ సోమసుందరం గార్ల ఎదుట కేసు దాఖలు చేయబడెను.

కుంభకోణంలో ప్రత్తినస్త్రాల ఉత్పత్తిదారులకును, నేతగాండ్రకు వచ్చిన తగవులో మగుర -ఇండస్ట్రియలు ట్రిబ్యునలు ఫిబ్రవరి 6 వ తేదీ ఒక తీర్పు, మే 26 తేదీన వేరొక తీర్పు చెప్పెను. దానిపై అపీలు దాఖలు చేయబడెను. ప్రతిపాదులకు నేటికను యిచ్చుటకు కేసు వాయిదా వేయబడెను.

ఇండియా పాకిస్థాన్ వాణిజ్య వ్యవహారాలు

28 న కరాచీలో ఉభయుల సమావేశం

న్యూఢిల్లీ, జులై 22: ఇండియా-పాకిస్థాన్ వాణిజ్య ఒడంబడిక పనిచేస్తున్న విధానాన్ని గూర్చి చర్చించడానికి జులై 28, 29 తేదీలలో కరాచీలో ఇరురాజ్యాల ప్రతినిధులు సమావేశమౌతారని తెలుస్తున్నది.

ఈ సమావేశానికి పోయే భారత ప్రతినిధివర్గానికి సి. సి. దేశాయ్ నాయకత్వం వహించగలరనిగూడా తెలుస్తున్నది.

మొన్న ఏప్రిల్‌లో ఈ ఒప్పందాన్ని ఈ రెండు దేశాలు చేసుకున్నాయి. ఇది జులై 31 తో అంతమైపోతుంది. పాకిస్థాన్ ఈ ఒప్పందం క్రింద భారతదేశానికి ఇస్తానని అంగీకరించిన జనపనారనంతా ఇంకా ఇవ్వలేదు గాబట్టి ఈ జులై సమావేశం దీన్ని మరికొంతకాలంపాటు పొడిగిస్తారని అనుకుంటున్నారు.

కాంగ్రెసువాదుల దావాల ఉపసంహరణ

జూలై 26 లోగా జరగాలని కళావెంకట్రావుగారి ప్రకటన

కాంగ్రెసువారు కోర్టులలో దాఖలు చేసిన దావాలు జూలై 26 లోగా ఉపసంహరించుకోవాలనియు, అట్లు చేయనివారు అమరునాడు కాంగ్రెసునుండి తొలగింపబడుదురనియు, కాంగ్రెసు కార్యదర్శి కళా వెంకట్రావుగారు తెలిపిరి. అన్నిరాష్ట్రములనుండి యింకా దీని గూర్చి రిపోర్టులు రాలేదనిరి.

గోవా ఖైదీల విడుదల ఇంకా జరగనేలేదు

బొంబాయి, జులై 22: గోవాలో రాజకీయ ఖైదీలను తమించి వదులుతున్నట్లు పోర్చుగల్ ప్రభుత్వం ప్రకటించింది గాని, అట్టి విడుదలలేమి ఇంకా జరిగినట్లులేదు.

ఈ రాజకీయ ఖైదీల సంసారాలస్థితి అధ్వాన్నంగా వుంది. సంపాయించే వాళ్ళనందరిని అరెస్టు చేసిన కారణంగా యీ కుటుంబాలు నానాకష్టాలకు లోనుగావలసి వస్తున్నది. అందువల్ల యీ సంసారాలకు సహాయంచేసే నిమిత్తం గోవా వాసుల సంయుక్త సమితివారు కొంత డబ్బును పంపినట్లు తెలుస్తున్నది. ప్రతి నెల యీ విధంగానే ఈ సంఘంవారు పంపగలరనికూడా తెలుస్తున్నది.

'పిరిపిగా బేసిక్ ట్రెయినింగ్, బేసిక్ ఎలిమెంటరీస్కూళ్ల స్థాపనే రాష్ట్రప్రభుత్వాశయం'

హిందూపురం సేవామందిరంలో శిక్షణ పాఠశాలకుప్రారంభోత్సవం: గవర్నర్

భావనగర్ మహారాజా అభిభాషణ

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

అనంతపురం, జులై 23: "విద్యావిషయమై మన ఆదర్శాలు గడిచిన కొన్ని దశాబ్దాలలో చాల మార్పులు చెందాయి. ముఖ్యంగా ప్రైమరీ, ఎలిమెంటరీ విద్యలను గూర్చి మన ఆశయాలు బాగా మారిపోయాయి. బేసిక్ విద్యను ఎలా బోధించాలో మనకు మార్గం చూపిన వారు గాంధీజీ. ఎలిమెంటరీ విద్య విషయమై గాంధీజీ ఆదర్శాలకు మద్రాసు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యను నిస్తున్నది. బేసిక్ ట్రెయినింగు పాఠశాలలను, బేసిక్ ఎలిమెంటరీ పాఠశాలలను ఎక్కువ చెయ్యాలని మద్రాసు ప్రభుత్వం ఆలోచిస్తున్నది." అని మద్రాసు గవర్నరు గత సాయంత్రం సేవామందిరంలో మాట్లాడుతూ అన్నారు.

సేవామందిరంలో ప్రభుత్వ ట్రెయినింగ్ పాఠశాలను ప్రారంభించారు. సేవామందిరం పెన్నార్ ఎగువతీరాన హిందూపురానికి 3 మైళ్ళ దూరాన ఉన్నది. ఈ సందర్భంలో అక్కడ ప్రత్యేకాలంకారాలు, ఏర్పాట్లు చెయ్యబడినవి.

సేవామందిరం యజమాని సంఘాన్యక్షుడు కల్లూరు సుబ్బారావు (ఎమ్. ఎల్. ఎ.) గారు గవర్నరు గారిని ఆహ్వానించి స్వాగత పత్రం సమర్పించారు. ఎమ్. గోవింద రెడ్డిగారు గవర్నరుగారికి పుష్పహారం వేశారు.

కల్లూరు సుబ్బారావుగారు స్వాగతపత్రం సమర్పిస్తూ ఇలా అన్నారు. "సేవామందిర యాజమాన్యసంఘ సభ్యులమైన మేము సేవామందిరం 8 వ వార్షికోత్సవ సందర్భంలో మీకు వినయపూర్వక స్వాగత మిస్తున్నాము, మీ రిక్కడికిరావటం మాకు మహద్భాగ్యం. మీరు గవర్నరుపదవిని స్వీకరించినప్పటినుండి మద్రాసు రాష్ట్రానికి శేక్షివంచనలేకుండామహా త్తర సేవచేశారు. మీరు, మీ సతీమణి ఈ రాష్ట్రంలో సామాన్య ప్రజలందరికీ సన్నిహితం గావచ్చి, పూర్వ రాజరికపు ఔదార్యగుణాన్ని, నూత్న ప్రజాస్వామ్య విధానపు సేవాభావాన్ని మీలో మేళవించుకున్నారు. ఈ కొత్త పాతల మేళవింపుకు మేము సంతోషిస్తూ మా రాష్ట్ర ప్రజానీకపు శ్రేయోభివృద్ధులకు అదొక తీర్థకాలం నిలిచిపోవలెనని ప్రార్థిస్తున్నాము. ఎ, ఎమ్. లింగన్న గారు స్థాపించిన మా సేవామందిరం-1942 వ సంవత్సరంనుండి గ్రామీణ బాల బాలికలకు వారి భవిష్య జీవితములకు ఉపయోగపడగల విద్యను వారి ఆర్థికస్థాయికి తగినట్లు నేర్పుతున్నది. గ్రామీణప్రజల సాంఘిక, ఆర్థిక, నైతిక శ్రేయస్సును వృద్ధి చేయటానికై సేవామందిరంవారు గ్రామసేవా సంఘాలను ఏర్పాటుచేశారు. ఉచిత గ్రామ వైద్యశాలలద్వారా గ్రామస్థుల ఆరోగ్యమును రక్షిస్తున్నారు. సేవామందిరం వారు కులరహిత సమాజమును పరిణమింపజేయటానికి కూడా కృషిచేస్తున్నారు. ఈ పనులన్నిటికీ ఉదార ప్రజల విరాళాలు తప్ప సేవామందిరానికి శాశ్వతదాయం వేరేలేదు. ఇందులో కూడా విరాళము లివ్వటానికి తగిన శక్తి లేనివారే ఎక్కువగా సహాయపడుతున్నారు. ఇవ్వగలిగినశక్తి గలవారు తక్కువ సహాయమే చేస్తున్నారు.

అయినా మేము ఇకముందు కూడా ఈ సత్కార్యములను సాగింపదలచాము. ధనికులకు ఇతోధిక సహాయం చేయగలరని ఆశిస్తున్నాము. ప్రభుత్వం వారుకూడా మా కృషికి వివిధమార్గాలలో సహాయపడతారని, తాము చేయబోయే ప్రజాహితకార్యాలకు, పరిపాలనాకార్యాలకు మా సంస్థను ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నాము. మీ ఆగమనాన్ని మేము చిరకాలం జ్ఞప్తిలో ఉంచుకుంటాము. మీకుసంతృప్తి మే సర్వదా చేకూరుస్తూ ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము."

సేవామందిరం కార్యదర్శి ఎమ్. గోవింద రెడ్డిగారు జయకాంక్షలను తెలుపుతూ, కళా వెంకటరావు, భక్తవత్సలంగార్లు, మదరాసు, మైసూరుమంత్రులు, సి. ఆర్. రెడ్డిగారు పంపిన సందేశాలు చదివారు. తరువాత వార్షికనివేదిక చదివారు.

వార్షికోత్సవానికి, బేసిక్ ట్రెయినింగ్ పాఠశాల ప్రారంభోత్సవానికి తిమ్మ ఆహ్వానించినందుకు కృతజ్ఞత తెలుపుతూ గవర్నరుగారిలా అన్నారు.

"ఈ సేవామందిరమును భారతమాతకు పుత్రులలో ఒకరైన రాజగోపాలాచారిగారు 1942 లో ప్రారంభించారని నేను విన్నాను. స్థాపకులైన లింగన్నగారు ఈ సంస్థకు 40 వేల రూ. ల విరాళ మిచ్చారని కూడా విన్నాను. గాంధీజీ సూత్రీకరించిన బేసిక్ విద్యావిధానమును ఇండియాలోని రాష్ట్ర ప్రభుత్వాలన్నీ కూడా అమలు చేయసంకల్పించాయి. మద్రాసు ప్రభుత్వంకూడా ఈ విధానము నభిమానించింది. బేసిక్ ట్రెయినింగ్, బేసిక్ ఎలిమెంటరీ పాఠశాలలను విరివిగా స్థాపించాలని మద్రాసు ప్రభుత్వాశయం. కేవలం పుస్తకపఠనమే నిజమైన విద్యకాదని మనకందరికీ తెలుసు. బుద్ధినేకాకుండా, కళ్ళను, చేతులనుకూడా ఉపయోగించటం బాలురు నేర్వాలని కూడా మనకి తెలుసు. ఈ పాఠశాలల ఆశయం ఇటువంటి సంయుక్త విద్యాబోధనమే. ఈ సేవామందిరంలో అటువంటి విద్యావిధానమే కాకుండా భావికాలంలో గొప్పనీయులైన, ఉపయోగకారులైన పౌరులు కావటానికి తగిన క్రమశిక్షణను కూడా పిల్లలకిస్తున్నారని నేను విన్నాను. మంచి విద్యనేకాక, నిర్మాణాత్మక కార్యక్రమంపట్ల ప్రేమను కూడా మీరు పిల్లలకు నేర్పుతున్నారు. ఇదే గాంధీజీ ఆదర్శం. ఈ సంస్థచేసే అత్యుత్తమ కార్యములకు ధర్మకర్తలను, కల్లూరు సుబ్బారావుగారిని నేను అభినందిస్తున్నాను. బేసిక్ ట్రెయినింగ్ పాఠశాలకూడా చిరకాలంప్రజలకు సేవ చేయాలని కోరుతున్నాను."

అంతకుముందు గవర్నరుగారు కల్లూరి సుబ్బారావుగారితోకలిసి సేవామందిరాన్ని వీక్షించారు. అందులో వివిధభాగాలలో జరిగే పనులను తిలకించారు.

ఉత్సవకార్యక్రమం అల్పాహారవిందుతో ముగిసింది.

రాష్ట్రంలో కొన్ని సంస్థానాల భాగాల మార్పు

మదరాసు, జులై 23: మదరాసురాష్ట్రానంగు చేరువనున్న సంస్థానములనుండి కొన్ని భాగాలు చేరినట్లు, చెన్నరాష్ట్రంలోనివి కొన్ని సంస్థానాలలో చేరినట్లు, వాటి పేర్లు సరిహద్దులు తెల్పుచు, పి ఎంక్లేవులు మార్చు ఆర్డరు ప్రకారం మదరాసు ప్రభుత్వంవారు నిన్నటొక అసాధారణ గజెటు ప్రకటన చేసిరి. ఈ ఉత్తరువు జనవరి 26 నుండి అమలు జరిగినట్లు పెలిపిరి

మైసూరు సంస్థానంనుండి చిత్తూరు జిల్లాలలో వరడికొప్పు, బయ్యప్పరెడ్డిపల్లి జోడిపలగాల కొప్పు, కుయంఘట్ట హరిప్పనపల్లి, గొల్లహల్లి, హనుమసేట చిన్నారదొడ్డి చేర్చబడినవి.

మైసూరు సంస్థానంనుండి బళ్ళారిజిల్లాలో జోడికాశి వాయికినహల్లి, గారిపురు, జోడిబొమ్మనహల్లి, హోమ్మగట్ట, సర్వాయనం ఓబలపురం, దేవర బుడ్డెన హల్లి.

కృష్ణజిల్లాలో హైదరాబాదు సంస్థానంనుండి యీ దిగువ ప్రాంతాలు చేర్చబడినవి:- సరిహద్దులు, నక్కలంపేట, గని ఆతుకూరు, బత్తేనపాడు, మొగలూరు, కొడవటికల్లు, కొండపేట, విస్తిపల్లి, గంగపాడు, తేగెలపల్లి, భువటపల్లి, రామచంద్రపురం, చిక్కులగూడెం, పల్లెర్లమూడి, బోరవంచ, మల్లపల్లి, పుల్లపాడు.

కృష్ణజిల్లాలోనుండి హైదరాబాదులో చేర్చబడిన యీ దిగువ భాగాలు కృష్ణజిల్లా సరిహద్దులనుండి తొలగించబడినవి:—

లింగగిరి, సీతారాంపురం, శ్రీనివాసపురం, అవరవరం, అంజనీపురం, లక్కవరం, గంగుబంధ, కోశాయిగూడెం, సర్వవరం, లక్ష్మీపురం, కలవల పల్లి కొత్తవారిగూడెం, మొలనుమూడు, మల్లవరం, రొంపిమళ్ళ.

అల్లే మైసూరులో చేరిన యీ దిగువ ప్రాంతాలు అనంతపురం జిల్లానుండి తొలగించ బడినవి.- కనజనహల్లి, సర్జమ్మనహల్లి, కొటగర్లహల్లి, సావుతికుంబపల్లి గ్రామములు.

కాశ్మీర్ సమస్యపై నాల్గవనాటి చర్చలు

న్యూఢిల్లీ, జులై 23: కాశ్మీర్ సమస్యపై నెహ్రూ, లియాకతాలీ, సర్ ఓవన్ డిక్సన్ గారలు నేటి ఉదయం దాదాపు 2 గంటల సేపు చర్చ జరిపారు. తిరిగి ఈ సాయంత్రం కూడా సమావేశమవుతున్నారు.

అరెస్టయిన హైద్రాబాద్ సోషలిస్టు నాయకుడు మహాదేవసింగ్ విడుదల

పౌరహక్కులను సంస్థానంలో పునఃస్థాపించితేగాని సత్యాగ్రహం విరమించమని ప్రకటన

హైద్రాబాదు, జులై 23: ఆదిలాబాదు జిల్లా చెన్నూరులో గత శుక్రవారం అరెస్టు చేయబడిన హైదరాబాదు సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బి. ఎన్. మహాదేవసింగును నేడు పోలీసు కాపలాలో హైదరాబాదుకు తీసుకు వచ్చి వదుండల చేశారు.

బహిరంగ సభలపై విధింపబడిన అధికార నిషేధాన్ని ఉల్లంఘించ వలెనని ప్రోత్సహించి నందుకు గాను మహాదేవసింగును అరెస్టుచేశారు. పార్టీ ఇతర కార్యకర్తలు నిషేధాన్ని ధిక్కరించటం కూడా చేశారు.

మహాదేవసింగు పి. టి. ఐ. ప్రతినిధిత

ఆహార సమస్యా పరిష్కార సాధనలో మహిళల సహాయం

ప్రతి సోమవారం అన్నంవండడం మానివేయవలసిందని కె. ఎం. మున్షీ ఉద్బోధ



బొంబాయి, జులై 22: భారతదేశ ఆహారసమస్యను పరిష్కరించ దగినవారు మహిళామణులే. వారు తోడ్పడితేయొడల మనము మన దేశమును రక్షించుకొనగలము. ఆహారమునకై మనము విదేశములపై ఆధారపడకుండా నుండవలసినయెడల స్త్రీలు సోమవారమునాడు కూరగాయలను మాత్రమే వండవలెను. ఆహారధాన్యములను వండరాదు" అని భారతప్రభుత్వ ఆహారవ్యవసాయశాఖ మంత్రి శ్రీ కే. ఎమ్. మున్షీ గారు నేడిచ్చిన వివిధ సాంఘిక, వైజ్ఞానికసంస్థలు తన గౌరవార్థమై గావించిన సత్కారసభలో నుపన్యసించుచు చెప్పిరి.

మన స్త్రీలు ఈ మార్పును తీసికొనినిరాగలిగినయెడల మన ఆహారసమస్య యంతయు అచిరకాలములో పరిష్కారము కాగలదని శ్రీ మున్షీ గారు ఉద్ఘాటించిరి.

మద్రాసు స్త్రీలకు తాను గావించి యుండిన విజ్ఞప్తివల్ల చాలా మంచిప్రయోజనము కలిగెనని ఆయన చెప్పుచు యితర ప్రాంతముల స్త్రీలు గూడ తన విజ్ఞప్తిని మన్నించి ఆహారసమస్యా పరిష్కారమునకు తోడ్పడవలెనని కోరిరి.

ఆహారం విషయమున ప్రజలు తమ అలవాట్లను మార్చుకొని కూరగాయలు, పండ్లు మున్నగువానిని భుజించవలెనని, మన అలవాట్లను మనము మార్చుకొన్నగాని, 100 కి 20 వంతులు ఆహారం మనకు అదనంగా లభించినప్పటికి మన దేశము స్వయంసమృద్ధము కాదని శ్రీ మున్షీ గారనిరి. కనుక భారతప్రజలు, ముఖ్యముగా స్త్రీలు కూరగాయలను భుజించు మన స్తత్వమును అలవరుచుకొనవలెనని, ఆహారపదార్థములకొరతను, ఆకలిబాధను తప్పించుకొనుటకుగాను కూరగాయలను యెక్కువగా పండించు కళను నేర్చుకొనవలెనని మున్షీ గారనిరి. ఇట్టిపని సలిపవలెనంటే కేవలం వ్యామోహములో చిక్కుకొనియున్న స్త్రీలకు అంత యిష్టము కాకుండెనని ఆయన చెప్పుచు వారు తమ బిడ్డలను పోషించగోరే యెడల కూరగాయలను పండించు నేర్చుకొనవలసి యున్నదనిరి.

విందులలోను, అల్పాహారవిందులలోను చాలా ఆహారము వృథా యగుచున్నందుకు శ్రీ మున్షీ గారు సంతాపము వెలిబుచ్చిరి. గొప్పసేరమని చెప్పదగిన మన అలవాట్లవల్లనే యింత ఆహారము వృథాగా పోవుచున్నదనిరి.

ఆహారధాన్యముల వెలకంటె కూరగాయల వెల మూడురెట్లుగాను న్నదను విమర్శను గూర్చి శ్రీ మున్షీ గారు ప్రస్తావించుచు భారతప్రజలలో బాధ్యతా రహిత్యము పెచ్చుపరిగి యుండుటచే పొదుపుగా వాడుకొనవలెనని చెప్పినప్పుడు వారు గగ్గోలు చేయుచున్నారనిరి. 'ఇట్టి విమర్శను నేను అర్థము చేసికొనజాలను. మనము ధీరత్వము చూపిమన దేశమునకై కొంత త్యాగము చేయవలదా?" అని మున్షీ గారడిగిరి.

కూరగాయలు, కందమూలములు మున్నగు ఉపాహారముల విషయమై ఒక పథకమును ముందు బొంబాయిలో ప్రవేశపెట్టి చూచుటకు తాను బొంబాయివచ్చెనని, ఈ పథకమును తాను బొంబాయిలో జయప్రదముగా అమలు చేయగలిగినయెడల, దేశమందంతట దానిని తాను జయప్రదముగా అమలుచేయగలుగుననీ మున్షీ గారనిరి. ఈపథకమునుగూర్చి తాను బొంబాయి ప్రభుత్వము వారితో చర్చించెనని, బొంబాయిలో కూరగాయలు చవలగాలభ్యమగునని ఆయన వెల్లడించెను.

అజ్ఞానులు మంత్రులుగా నున్నారను మన స్తత్వమును శ్రీ మున్షీ గారు నిరసించిరి. నేను ఆహారశాఖ మంత్రిపదవిని స్వీకరించినప్పుడు చాలామంది నావద్దకువచ్చి నేను యెక్కువ ఆహారపదార్థములను పండించవలసిన విధము గూర్చి నాకు సలహాయిచ్చిరి. ఎక్కువ నీరు సప్లయిచేయవలెనని కొందరు సూచించిరి. బంజరుభూములను సాగుచేయవలెనని మరికొందరు సూచించిరి. ఇవన్నియు నాకు తెలియవని వారు తలచిరికాబోలు!' అని శ్రీమున్షీ గారనిరి.

ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామమువల్ల ఉత్పన్నమైన పరిస్థితులవల్లను, దేశవిభజన వల్లను, మన ప్రత్యేకత్వమువల్లను మన దేశము యిప్పుడు బహుకష్టదశలోనున్నదని చెప్పుచు శ్రీ మున్షీ గారిట్లనిరి: "ప్రపంచమునందలి యితర భాగములకును మనకు సంబంధమేమియు లేకుండా చేసికొంటిమి. ప్రపంచ మంతియు ఏకమును జ్ఞానోదయము మనకు కలగక పోయెను. అంతర్జాతీయ మనస్తత్వము మనకు అలవడకుండెను. ఈ ప్రత్యేకత్వము మనకు పరంపరాగతముగా వచ్చినది. ఈ ప్రత్యేకత్వము మనమువిస్మరించి అంతర్జాతీయ మనస్తత్వమును అలవరచుకొనవలెను. ఇప్పుడు మన దేశము పలుపల జరుగుచున్న సంఘటనలు మహాత్తరమైనవి. సర్వశక్తి వంతమైనవి. ఈ పరిస్థితిని మనము గ్రహించకపోయిన యెడల లాభపు పని సంవత్సరములలో మనము నాశము కాకుండా నిలిచియుండుట బహు కష్టమగును"

దూరప్రాచ్య రంగానికి గూర్ఖా సైనికులు?

—(o)—

కలకత్తానుంచి నౌకలో 500 మంది ప్రయాణం

కలకత్తా, జులై 22: 500 మంది గూర్ఖా సైనికులు యివాళ కలకత్తా నుంచి నౌకలో బయలుదేరారు. వీరు ఎక్కడికి వెడుతున్నదీ తెలియదు. నౌకమాత్రం దూరప్రాచ్యానికి వెడుతున్నది.

ఈ గూర్ఖాలు బ్రిటిష్ సైన్యంలోకి సమీకరించ బడినారని ఆగ్నేయ ఆసియాలో అవసర పరిస్థితిని చక్కబరుచుటకు వీరు సైన్యంలోకి తీసుకొనబడినారని, కలకత్తాలో ఒక నేపాలీ కాంగ్రెస్‌వాది అన్నాడు.

లియోపాల్డ్ పునరాగమనం: సోషలిస్టుల అసమ్మతి

9 మంది బెల్జియన్ మంత్రుల రాజీనామా

బ్రిస్సెల్స్, జులై 22: ఆరు సంవత్సరాల ప్రవాస జీవితం వదిలి స్వదేశానికి తిరిగి వచ్చిన లియోపాల్డురాజు, సయోధ్యతో మెలగండని, భవిష్యత్తును గురించి ఆలోచించండని ప్రజలకు విజ్ఞప్తిచేశాడు. రాజధానీ నగరం చేరుకొనిన కొలది గంటలలోనే, క్రౌన్ కౌన్సిల్ సమావేశం యేర్పాటుచేసి, దానికి అధ్యక్షత వహించాడు. లియోపాల్డును బెల్జియం రాజుగా గుర్తించజాలమని, చెబుతూ, ఈ కౌన్సిల్‌నుంచి 9 మంది సోషలిస్టు స్టేట్ మంత్రులు రాజీనామా యిచ్చారు. 1919 తరువాత యీ కౌన్సిల్ సమావేశమవడం యిదే ప్రథమం. లిబరల్స్‌కూడా ఈ సమావేశాన్ని బహిష్కరించారు. రాజీనామా యిచ్చిన సోషలిస్టు స్టేట్ మంత్రులు కౌన్సిల్ సభ్యులే గాని మంత్రివర్గంలో సభ్యులుగారట లియోపాల్డు అనంతరం 100 మంది పత్రికా విలేఖరులకు దర్శనమిచ్చి మాట్లాడాడు. లిబరల్ స్టేట్ మంత్రులు క్రౌన్ కౌన్సిల్‌నుండి నిర్గమించడం, ఒక అపోహవల్ల జరిగిందని, బహుశః యిందుకు తానే బాధ్యుణ్ణని, యీ విలేఖరుల సమావేశంలో బెల్జియం ప్రధాన మంత్రి చెప్పాడు.

యీ కౌన్సిల్ లో సమగ్రమైన చర్చ జరుగుతుండగనే ఉద్దేశ్యంతో లిబరల్ స్టేట్ మంత్రులు వచ్చారు. కాని అలాంటిదేమీ ఉండదని, రాజు తన ప్రకటనను మంత్రివర్గానికి అందచేయడమే యీ సమావేశంలో జరుగుతుందని తెలుసుకొని రాజును చూడకుండగనే, లిబరల్ మంత్రులు నిష్క్రమించారు."

ప్రస్తుత మంత్రివర్గాన్నే ప్రభుత్వ అధికారంలో ఉండవలసిందిగా రాజు ఆదేశించినట్లు ప్రధాని తెలియజేశారు.

రాజు తమకు అందచేసిన ప్రకటనను బహిరంగ పరచబోమని మంత్రివర్గం ప్రమాణం గైకొన్నట్లుగూడా ప్రధానమంత్రి చెప్పాడు.

లియోపాల్డు భార్య స్విట్జర్లాండ్‌లోనే ఉన్నది. ఆమె యెప్పుడువచ్చేది చెప్పలేనని బెల్జియం ప్రధాని అన్నాడు. ఈమె సామాన్య కుటుంబీకురాలు. యుద్ధకాలంలో లియోపాల్డు యీమెను వివాహమాడాడు.

హెన్రీ స్పాక్ ప్రతికూల ప్రదర్శనం

యూరోపియన్ రాజకీయాలలో ప్రముఖ వ్యక్తి, బెల్జియం మాజీ ప్రధాని అయిన హెన్రీ స్పాక్, లియోపాల్డు పునరాగమనానికి అసమ్మతి తెలుపుతూ, 2000 మంది సోషలిస్టులతో ఒక ప్రదర్శన జరిపాడు.

కొరియా యుద్ధంలో బ్రిటన్ సహాయం

వచ్చే మంగళవారం మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం?

లండన్, జులై 22. కొరియా యుద్ధంలో అమెరికాకు బ్రిటన్ యింకా ఏ విధంగా సహాయపడాలి అనే సమస్యపై వచ్చే మంగళవారం మంత్రివర్గ సమావేశంలో ప్రధాన నిర్ణయాలు రెండు జరుగవచ్చునని తెలుస్తున్నది. కొత్తగా సైన్యంలోకి సమీకరింపబడిన వారి సర్వీసును పొడిగించాలా? (వీరిపుడు మామూలుగా 18 నెలలపాటే సర్వీసులో ఉంటున్నారు) కొరియాకు బ్రిటిషు పదాతి సైన్యాలను పంపాలా? యీ రెండింటిపైనా మంత్రివర్గ నిర్ణయం జరుగుతుంది. కొరియా యుద్ధంలో అమెరికాకు బ్రిటన్ చేసే సహాయం విషయమై రక్షణ, సప్లై, ఆర్థిక శాఖోద్యోగులు, యీవారం నిర్విరామంగా ఆలోచిస్తున్నారట.

యుగోస్లావియాపై ప్రచ్ఛన్న యుద్ధోద్ధతి

హంగరీ, రుమేనియా, బల్గేరియాల సన్నాహాలు

బెల్‌గ్రేడ్, జులై 23: మాస్కో ఆదేశం పురస్కరించుకొని, యుగస్లావియాపై ప్రచ్ఛన్నయుద్ధాన్ని ఉధృతం చేయడానికి, హంగరీ, రుమేనియా, బల్గేరియాలు సమగ్ర సన్నాహాలు చేస్తున్నట్లు యుగోస్లావియా సరిహద్దులనుండివచ్చే వార్తలవల్ల తెలుస్తున్నది.

బల్గేరియా, జులై 21 లారంధం నుంచీ యుగోస్లావియా బల్గేరియా సరిహద్దును బందు చేసిందట. ఉభయదేశాలలోను సరిహద్దుకు అటు యిటు పంటపొలాలుగల రైతులకు చాలా యిబ్బందిగా ఉన్నది. ఈ రెండు మూసివేయడం బల్గేరియా ఉద్దేశ్యం, "యుద్ధప్రమాద వాతావరణాన్ని సృష్టించడం, సరిహద్దు ప్రజలపై నానాటికీ పెరుగుతున్న టిటో పలుకుబడిని నిర్మూలం చేయడం అని తెలుస్తున్నది.

యిప్పటికి కొన్నివారాలుగా బల్గేరియా, సరిహద్దువద్ద తమ సైనిక స్థావరాలను బిగింపంగా పెంచుతున్నారనీ, సోఫియాలో ఉన్న దళాలను సరిహద్దుకు చేర్చుతున్నారని, హంగరీకూడా యుగోస్లావియా సరిహద్దువద్ద ప్రజలను భీతావహులనుచేస్తూ ప్రతిరోజు ఉదయం తమ బాంబర్ విమానాలు సరిహద్దు ప్రాంతంపై విహరించేటట్లు చేయడం అక్కడక్కడా చెదురుగా బాంబులు వేయిస్తుండడం సాగిస్తున్నారట.

గుండె, ఊపిరితిత్తుల పనిచేసే కొత్త యంత్రం

కనిపెట్టిన భారత శాస్త్రజ్ఞుని స్వదేశ ప్రయాణం

లండన్, జులై 22: కొన్ని కొన్ని శస్త్రచికిత్సల సందర్భంలో హృదయము, ఊపిరితిత్తులు చేసేపనిని నిర్వహించగల ఒక కొత్తసాధనాన్ని కనిపెట్టిన శ్రీ విశ్వబంధుగుప్తా అమెరికాలో తన పరిశోధనలను ముగించుకుని 26-వ తేదీనాడు భారతదేశానికి బయలుదేరుతున్నారు.

విశ్వబంధుగుప్తా దేశబంధుగుప్తా కుమారుడు. ఢిల్లీలో చదువుకుగించుకొని అమెరికాలో ఓహియోరాష్ట్రంలో వున్న ఫెల్స్ విద్యావ్యవస్థలో ఉన్నతవిద్య నభ్యసించారు. అచట పేటెంటుశాస్త్రజ్ఞులుగా పేరుపొందిన డా॥ లీలండ్‌కర్క్, డా॥ ప్రాన్‌గ్లన్‌లతో కలిసి, ఈ కొత్తసాధన విషయంలో పరిశోధనలు సల్పారు.

ఇంతపరకు ఈ సాధనాన్ని కుక్కలమీద ఉపయోగించి చూచారు. జయప్రదంగానే పనిచేసింది. మనుష్యులపట్ల గూడా దీనిని పట్టించడానికి ఇంకొకపరిశోధనలు జరగాలని శ్రీ విశ్వబంధుగుప్తా పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ అన్నాడు.

ఇండియాకువచ్చిన అనంతరం ఆయన ఈ పరిశోధనలు కొనసాగిస్తారు. శాస్త్రవిషయాలను గూర్చి దేశానికి తెలియజెప్పే నిమిత్తం ఒక పత్రికనుకూడా నడపనిశ్చయించుకున్నారు. ఇంతకు ఈయన వయస్సు 24 ఏండ్లు.

కెనడా మాజీ ప్రధాని మెకంజీకింగ్ మృతి

అట్టవా, జులై 23: కెనడా మాజీప్రధాని మెకంజీకింగ్, న్యుమోనియాతో బాధపడుతూ, యీవేళ మరణించాడు.

ఈయన వయస్సు 75 సంవత్సరాలు. 1948 నుంచీ అస్వస్థుడుగానే ఉంటున్నాడు. 48 నవంబర్ లో ప్రధాన మంత్రిపదవినుండి విరమించుకొన్నాడు.

కింగ్ 1948 లో పారిస్‌లో ఉన్నప్పుడు రక్తప్రసారాన్ని ఆటంకపరిచే వ్యాధి ఒకటి సంక్రమించింది. అప్పటి నుంచి ఇతడు కోలుకోలేదు. మెకంజీ కింగ్ అవివాహితుడు.

జపాన్ మాజీ మంత్రి అడ్మిరల్ టోగో మృతి

టోక్యో, జులై 22: జపాన్ మాజీ విదేశాంగ మంత్రి ఎడ్మిరల్ షిగెనోరీ టోగో హృదయవ్యాధి, పైత్యకోశవ్యాధులవల్ల నేటి ఉదయం ఆస్పత్రిలో మరణించాడు. యుద్ధ సేరాలకింద ఇతడు 20 సం॥ ల శిక్షను అనుభవిస్తున్నాడు. దనిపోయేటప్పటికి ఇతని వయస్సు 68 సం॥ లు.

జపాన్ సైన్యాధికారులంతా కలిసి తనను మోసగించి యుద్ధానికి బాధ్యతను ఆపాదించారని ఇతడు విచారణలో వాదించి తోటి ముద్దాయిలకి ఎదురు తిరిగాడు.

రష్యాలో యుద్ధంగాకుండా చూసేనిమిత్తం టోజో మంత్రి వర్గంలో విదేశాంగ మంత్రి పదవిని స్వీకరించానని ఇతడు న్యాయస్థానంలో వెల్లడించాడు. జపాన్ లొంగుబాటును ప్రకటించిన ఎడ్మిరల్ సుజూకీ ప్రభుత్వంలోగూడా ఇతడు విదేశాంగమంత్రిగానే ఉన్నాడు.

ఇతని భార్య జర్మన్ జాతీయురాలు. ఇతడిని మిత్రరాజ్యాధికారులు జైలుకు పంపుతుండగా, 'జైలు జీవితం టోజోను చంపేస్తుంది' అని ఆమె హెచ్చరించింది.

మలయా భారతీయ సంఘాల ఫెడరేషన్

స్థాపనకు ఆమోదం

కౌలాలంపూర్, జులై 22: మలయాలో వున్న భారతీయుల ట్రస్టు పక్షాలన్నింటిని కలిపి ఒక ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయడాన్ని గూర్చిన నూచనలపట్ల మలయన్ ఫెడరల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు శ్రీ ఆర్. రమణి తమ ఆమోదాన్ని వెల్లడిస్తూ, అట్టి యేర్పాటును మలయా భారతీయులంతా బలపరచడానికి సిద్ధంగా వున్నారని ఉద్ఘాటించారు.

ఇవ్వాళ్ల ఇచ్చట మలయాలోని వివిధ భారతీయ వ్యవస్థల ప్రతినిధులు శ్రీ రమణి అధ్యక్షతను, సమావేశమయ్యారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ మలయాలో ఇప్పుడు భారతీయులకు, సంబంధించిన వ్యవస్థలు 161 దాకా వున్నట్లు సొసైటీస్ రిజిస్ట్రార్ రికార్డులలో నమోదు అయివున్నదని తెలియజేస్తారు. పోతే ఈ వ్యవస్థలన్నీ కలిసి పనిచేసే ఏర్పాటుకు వ్యతిరేకంగావున్న వ్యవస్థలు ఒక డజనుకన్నా ఎక్కువలేవనిగూడా ఆయన వెల్లడిచేసారు. ఇటువంటి వ్యవస్థల్లో మలయన్ ఇండియన్ కాంగ్రెస్, అఖిలమలయాటాటుకోటిచెట్టియార్ల వాణిజ్యసంఘము పేర్కొనదగినవని శ్రీ రమణి చెప్పారు.

అనంతరం శ్రీ రమణి మలయన్ ఇండియన్ కాంగ్రెస్ అధ్యక్షుడైన శ్రీ రామనాథన్‌ను, ఈ ఫెడరేషన్ ఏర్పాటుకు వ్యతిరేకిస్తూ తీర్మానాన్ని ప్రతిపాదించవలసిందిగా కోరారు. ఆయన ఫెడరేషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తీర్తానాన్ని ప్రతిపాదిస్తే దాన్ని వ్యతిరేకించదలచుకున్నవాళ్లు మాట్లాడగలరని శ్రీ రమణికి తెలియజేసారు. ఫెడరేషన్ అంటూ అదివరకే ఏర్పడివుంది కాబట్టి, అటి ప్రతిపాదన అనవసరమని శ్రీ రమణిఅన్నాడు. ఎవ్వరు ఎట్టి తీర్మానాన్ని ప్రతిపాదించకపోయినకారణంగా, ఈ సభలో ఇంతితితో ఫెడరేషన్ ఏర్పాటును గూర్చిన చర్చ అంతమైనదని, రేపు ఫెడరేషన్ నియమావళినిగూర్చి చర్చించవలసునని తెలియజేస్తూ, శ్రీ రమణి, సమావేశాన్ని రేపటికివాయిదా వేసారు.

కలకత్తా పేరుమార్పు

పశ్చిమ బెంగాల్ ఉపసంఘంవారి సూచన

కలకత్తా, జులై 23: ప్రాచీన స్థలముల పేర్లు ఉచ్చారణ విషయమై పరిశీలించుటకు ప. బెంగాలు ప్రభుత్వమువారు ఒక సంఘమును నియమించి యుండిరి: ఇప్పుడు యీ పేర్లు ఉచ్చారణదోష భూయిష్టముగా నున్నది. కల్‌కటాను కాళికతా అని పిలువవలెనని ఈసంఘమువారు సూచించియున్నారు. ఇట్టులే ప్లాసీని పలాసీయని, కిషన్‌పూర్‌ను భిడిల్‌పూర్ అని, గాంజస్‌ను గంగయని, హుగ్లీని భాగీరథియని, బారల్‌పూర్‌నుబరక్‌పూర్ అని కలకత్తాలోని చేరింపీని చౌరంగీయని పిలువవలెనని ఈసంఘమువారు సూచించియున్నారు.

మధ్యభారత్ మంత్రుల రాజీనామా

గ్వాలియర్, జులై 22: మధ్యభారతప్రభుత్వంలో పనిచేస్తున్న మంత్రులంతా తమ రాజీనామాలను ముఖ్యమంత్రి గోపాలకృష్ణ విజయవర్గీయకు అందజేసి, వాటిని వెంటనే అంగీకరించ వలసిందిగా ఆయన్ను కోరారు.

శ్రీవిజయవర్గీయ ఏర్పాటు చేయనున్న నూతన మంత్రివర్గంలో గూడా వీరు పాల్గొన్నారు.

మధ్య భారత్ రాజధాని నగరం ఎచ్చట వుండాలి అన్నవిషయంలో వీరికిన్నీ, ముఖ్యమంత్రికిన్నీ మధ్య అభిప్రాయ భేదాలు వచ్చాయి, ముఖ్యమంత్రి ఈవిషయంలో అనుసరిస్తున్న విధానం వారికి ఎంతమాత్రం నచ్చలేదు. అందువల్లనే ఈరాజీనామాలు ఇవ్వడం జరిగింది.

ఈవిషయమై యు. పి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ ముఖ్యమంత్రి విజయవర్గీయ తాను ఈవిషయంలో మధ్యభారత్ కాంగ్రెస్ శాసనసభ పక్షంలో వివిధవర్గాలమధ్య ఏకీభావాన్ని కుదర్చలేక పోయినానని అంగీకరించారు. పోతే ఇక మంత్రివర్గాన్ని పునర్నిర్మించడం కన్నా గత్యంతరం లేదని ఆయన ఈవిలేఖరికి తెలియజెప్పారు. ఇందులో ఇందూరు ప్రతినిధులు వుండకపోయినా వుండకపోవచ్చు నన్నారు. పోతే ఈకొత్తమంత్రివర్గం వచ్చే వారంలో ఏర్పాటుచేయబడుతుందని శ్రీవిజయ వర్గీయ స్పష్టంచేశారు.

ఇవ్వాళ్ల రాత్రి శ్రీవిజయవర్గీయ సర్దార్ పటేల్‌తో మధ్యభారత్ రాజకీయసమస్యలనుగూర్చి చర్చించడానికిన్నీ, అవసరమైన సలహాలుపొందడానికిన్నీ ఢిల్లీకి బయలుదేరారు.

1871 నాటి వృత్తాంతం

కొరియాలో అమెరికాజోక్యం ఇది రెండోసారి

న్యూయార్క్, జులై 23: కొరియాలో అమెరికా ప్రవేశించి పోరాడటం ఇదే మొదటిసారి కాదు. 1871 లో కూడా ఈ విధంగానే ప్రవర్తించింది.

అప్పుడు కొరియా విదేశీయులతో ఎటువంటి సంబంధాలనూ పెట్టుకోకుండా తన మానానికి తాను గా కూర్చుని ఉండేది. కాని విదేశీయ వ్యాపారానికి అంగీకరించేట్లు చేసే ఉద్దేశంలో 1871 మేలో ఒక అమెరికన్ నౌకాదళం హాన్ నదిలోకి ప్రవేశించింది.

నదీ ముఖద్వారం దగ్గర ఉన్న కొరియన్ అధికారులతో తాము శాంతిని భంగపరచటానికి రాలేదని చెప్పి, రెండునౌకలూ, నాలుగు స్టీంలాంచీలూ నదిమీద బయలు దేరినవి. దారిలోఉన్న ఒకకోట రక్షణ ఈ నౌకాదళం మీద కాల్పులు జరపగా ఇవి ఆ ఫిరంగులను నాశనం చేసి ప్రధానబలంతో చేరుకున్నవి.

ఈ సంఘటనకు కొరియన్లు 10 రోజుల వరకూ 'తుమాపణ' ఇవ్వలేదని చెప్పి నౌకాదళ నాయకుడు ఎడ్మిరల్ రోజర్స్ 55 మంది నావికులూ, 105 మంది సైనికులూ ఉన్న ఆనౌకాదళంతో దేశంలోకి జొరపడి, రెండు కోటలను ఫిరంగులను నాశనంచేసి మూడవ కోట నొకదానిని ఆక్రమించుకొన్నాడు. ఆ మూడుకోటలనూ నాశనం చేసిఅమెరికన్ నౌకాదళం తిరిగి వెళ్లి పోయింది, (గ్లోబ్)

యుద్ధసమయంలో వేసుకున్న గుడిసెల ధ్వంసం

బొంబైలో ప్రతికూలప్రదర్శనలు: 62అరెస్టులు

బొంబయి, జులై 22: యుద్ధసమయములో బొంబయి ఉత్తరమున కొన్ని గుడిసెలు లేచియుండెను. ఈ గుడిసెలను రెండు సంవత్సరములు మాత్రమే యుంచుటకు అనుమతి యొసంగబడెను. ఈ రెండు సంవత్సరములు పూర్తియగుటచేత వానిని పడగొట్టవలసినదని బొంబాయి కలెక్టరు ఉత్తరువు గావించెను. ఈ ఉత్తరువు ననుసరించి గుడిసెలను పడగొట్ట ప్రారంభింపగా 500 కుటుంబములు నిలువనీడలేనివారైరి. ఈ కుటుంబములవారు నిన్న మధ్యాహ్నసమయమున ఊరేగింపుతో సెక్రటేరియటుకు వెళ్లిరి. కాని పోలీసులు వారిని సెక్రటేరియటులకు ఒక మైలుదూరము వరకు నెట్టివేసిరి. ఈ కుటుంబములవారు ఆ గుడిసెలలో నుండుటకు హోంశాఖమంత్రి మురార్జీ దేశాయి అనుమతింపలేదు. వారికి వేరే నివాసములను ఆయన చూపలేదు. ఈ కారణముచేత వారు తమ అసమ్మతి తెలుపుటకై ప్రదర్శనలు చేసిరి. వారు సముద్రము ఒడ్డున నున్న గ్వాలియర్ మహారాజు భవనమును ప్రవేశించి విశాలమైన హాలులో, కుర్చీలు, సోఫాలు, అద్దములు మున్నగు భోగసాధనములుకల హాలులో తిష్ఠవేసిరి. అసిస్టెంటు కమిషనరు నాయకత్వమున పోలీసులు వచ్చి అచ్చటినుండి లేచిపోవలసినదని వారిని ఆజ్ఞాపించిరి. కొంతమంది వెళ్లిపోయిరి. కాని 62 మంది అచ్చటినుండి కదల నిరాకరించిరి. పోలీసులు వారిని అరెస్టుచేసిరి. రాత్రిప్రొద్దుపోయిన తరువాత వారిలో 11 మంది యువకులను పోలీసులు విడుదలచేసిరి. తక్కినవారు జామీనివ్వ నిరాకరించుటచేత వారిని రిమాండులో నుంచవలసినదని ప్రెసిడెన్సీ మాజిస్ట్రేటు ఉత్తరువు గావించెను.

వచ్చే ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

'రాష్ట్ర కాంగ్రెసువారు ఎన్నుకొనే ఉపసంఘానికి సిఫార్సు అధికారం ఉన్నది'

చెన్నపట్నం, జులై 23: కేంద్ర పార్లమెంటరీ బోర్డువారు రాబోయే ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను ఖాయంచేసే అధికారం కలిగిఉన్నా, రాష్ట్ర కాంగ్రెసు సర్వసభ్య సమావేశంవారు ఎన్నుకొనే పంచసభ్య ఉపసంఘంవారికి సిఫార్సు అధికారాన్ని ఎవరూ తీసివేయలేదనే సంగతి అ. భా. కాం. సంఘ అభిజ్ఞవర్గాలద్వారా ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలియుచున్నది.

కాంగ్రెసునిబంధనావళి ననుసరించిరాష్ట్ర కాంగ్రెసు సంఘము పార్లమెంటరీబోర్డును ఎన్నుకొను హక్కు లేదు. కాని రాష్ట్ర సభ్యులు గల ఎన్నికల ఉపసంఘమును మాత్రము ఎన్నుకొనవచ్చును. ఆఉపసంఘము దక్షరాబోవు శాసనసభా ఎన్నికలకు సిఫార్సులు చేయు హక్కుమాత్రమే గలదు. మిగిలిన నిర్ణయపు టధికారమంతయు అ. భా. కాం. సంఘము తిరపున ఏర్పడు 11 గురు సభ్యులు గల ఎన్నికల బోర్డువారే కలిగియుందురు. ఈ 11 సభ్యులు 6 గురు పార్లమెంటరీబోర్డు సభ్యులునూ మిగతా 5 గురు అ. భా. కాం. సంఘమువారిచే ఎన్నుకొబడు సభ్యులునూ ఉండెదరు.

రాష్ట్రకాంగ్రెసు సర్వసభ్య సమావేశము వారు 5 గురు సభ్యులను రాష్ట్ర ఎన్నికల ఉపసంఘమునకు ఎన్నుకొనవలసి ఉండును.

నాసిక్ కాంగ్రెస్ మహాసభ తేదీ

గ్రహణం కారణంగా మారదు

మదరాసు, జులై 23: కాంగ్రెసు మహాసభ సెప్టెంబరు 12 వ తేదీన జరుగుననియు, ఆనాడు సూర్యగ్రహణం ఉన్నది కనుక మార్పాలను జోతిష్కుల సూచన ననుసరించుటకు వీలులేదనియు, పార్లమెంటు తేదీల ననుసరించి వర్కింగు కమిటీవారు యీతేదీ నిర్ణయించిరనియు, అంతకుముందు వర్కింగు కమిటీ సమావేశమగుటకు వీలుండదనియు, కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు నిన్న తెలిపిరి.

కళా వెంకట్రావుగారు

చెన్నపట్నం, జులై 23: అ. భా. కాంగ్రెస్ కార్యదర్శి కళా వెంకట్రావుగారు నిన్నను మద్రాసు వచ్చిరి. 29 వ తేదీవరకూ మద్రాసులో ఉందురు. వైద్యచికిత్సనిమిత్తము మద్రాసు వచ్చితిమని పత్రికాప్రతినిధులకు తెలిపిరి.

డా॥ పట్టాభి సీతారామయ్యగారు

చెన్నపట్నం, జులై 23: కాంగ్రెస్ అధ్యక్షులు భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు రేపు మద్రాసు రాలరు.

అధ్యక్షస్థానానికి పోటీ

న్యూఢిల్లీ, జులై 23: కాంగ్రెసు అధ్యక్షపదవికి నామినేషన్ పత్రాలు దాఖలు చేయటానికి ఇంకా రెండువారాలకన్నా వ్యవధి లేదు. నిర్ణీతదినం దగ్గరపడుతున్నకొద్దీ అభ్యర్థులుగా ఎవరెవరు నుంచుంటారా అన్న విషయమై ఊహాగానం మున్ముందు అవుతోంది.

కాంగ్రెసు అధ్యక్షుపదవికి శ్రీ శంకర్ రావ్ దేవ్ గారిని అభ్యర్థిగా ప్రతిపాదిస్తూ ఢిల్లీరాష్ట్ర కాంగ్రెసు ప్రతినిధులు ఇదివరకే నామినేషన్ పత్రం దాఖలు చేశారు.

అధ్యక్షుపదవికి పోటీచేయవలసిందని ఉత్తరప్రదేశ్ కాంగ్రెసువర్గాలు పురుషోత్తమదాస్ టాండన్‌గారిని గట్టిగా ఒత్తిడిచేస్తున్నట్టు తెలుస్తున్నది.

ఆచార్య జె. బి. కృపలానీగారు కూడా అధ్యక్షుపదవికి పోటీచేసే సూచనలు కనపడుతున్నయ్.

అధ్యక్షుపదవికి పోటీచేస్తారా అని యు. పి. ఐ. విలేఖరి కృపలానీగారిని ప్రశ్నించగా "నాపేరు ప్రతిపాదించబోతున్నారని ముందుగా నాకు ఎట్లు తెలుస్తుంది." అని ఆయన సమాధానమిచ్చాడు.

నాసిక్ కాంగ్రెస్‌వద్ద ప్రాయోపవేశ సంకల్పం

అఖిల భారత పాకిస్థాన్ వ్యతిరేకసంఘ కార్యదర్శి ప్రకటన

బొంబాయి, జులై 22: సెప్టెంబరు 12 వ తేదీవాడు ప్రారంభంకానున్న అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహాసభ పెండాలు సింహద్వారంవద్ద తాను నల్లజెండా ప్రదర్శనాలు జరప నిశ్చయించుకొన్నట్లు అఖిల భారత పాకిస్థాన్ వ్యతిరేక సంఘ కార్యదర్శి శ్రీ ఎల్. జి. ఛట్టే నేడు ప్రకటించారు.

ఈ సందర్భంలో ఆయనతోపాటు మరికొందరు వాలంటీర్లు గూడా నిరాహారదీక్ష పూనునున్నట్లున్నూ, ప్రస్తుతం కాంగ్రెసు పేరుతో వ్యవహరించబడుతున్న సంస్థను రద్దన్నా చేయాలి, లేదా గాంధీజంకన్నా స్వస్తి చెప్పామని ప్రకటించాలి; అన్న ఆశయాన్ని సాధించడానికి తామీ నిరాహారదీక్ష వహిస్తున్నట్లున్నూ, ఆయన యీ ప్రకటనలో వెల్లడిచేసారు.

ఈ తన ఆశయం నెరవేరడానికిగాను పండరీపుర పాండురంగణ్ణి ప్రార్థించడానికి శ్రీ ఛట్టే రేపు పండరీపురం బయలుదేరుతున్నారు. నాసిక్‌లో తాను నిర్వహించదలచుకొన్న పని జయప్రదం అయితే ఒక నెల నాళ్లపాటు శ్రీ పాండురంగణ్ణి సేవించగలనని శ్రీ ఛట్టే మ్రొక్కుకున్నారు.

కొరియా యుద్ధ నిర్వహణకు అవసరమైనధనం

అమెరికా కాంగ్రెస్‌లో బిల్లు ప్రతిపాదన

వాషింగ్టన్, జులై 22: కొరియా యుద్ధ నిర్వహణకు కమ్యునిస్టు దురాక్రమణ నిరోధనకు 1000 కోట్ల డాలర్లు మంజూరు చేయవలెనని కాంగ్రెసుకు ట్రూమన్ చేసిన విజ్ఞప్తి వచ్చే మంగళవారంలోగా బిల్లు రూపంలో పొందుపరచబడుతుంది.

దేశం ఈ అదనపు వ్యయాన్ని భరించటానికి ఏమైన కొత్త పన్నులు చెల్లించవలసి ఉంటే, ఆవైనం అంతా బుధవారంనాడు తెలియవచ్చును. ఆ రోజున కాంగ్రెసు అధ్యక్షుడు తన ఆర్థిక నివేదికను అందజేస్తాడు.

అమె

"జపాన్ వాలంటీర్లు కొరియా యుద్ధంలో పాల్గొనరు"

ప్రధాని యొషీదా అభిభాషణ

టోక్యో, జులై 22: జపాను వాలంటీర్లు కొరియా యుద్ధంలో పాల్గొనడం తన కిష్టం లేదని నేడు జపాను ప్రధాని షిగేరు యొషీదా అన్నాడు.

"జపాను మరల ఆయుధాలు ధరించి ప్రపంచశాంతి నిభంగం చేస్తున్నదన్న భయమే జపాను శాంతి ఒడంబడిక జాప్యం కావడానికి కారణంగా ఉన్నది. లేక కారణాలలో ఒకటిగా ఉన్నది. కనుక జపాను ప్రభుత్వం కొరియాకు వాలంటీరు సేనలను పంపడం వాంఛనీయం కాదు." అని ఆయన చెప్పాడు.

కొరియా యుద్ధానికి బోలీవియా సైనికోద్యోగులు

లేక్‌సక్సెస్, జులై 21: కొరియా యుద్ధంలో పాల్గొనేందుకు, బోలీవియా 30 మంది సైనికోద్యోగులను పంప నిశ్చయించిందని నేడు ప్రకటింపబడింది. లేక్‌సక్సెస్‌లోని తమ ప్రతినిధిద్వారా, యీ విషయాన్ని బోలీవియా ప్రభుత్వం, ఐక్యరాజ్య సమితికి తెలియజేసింది.

లీ విజ్ఞప్తి ఏమైనట్లు?

లేక్‌సక్సెస్, జులై 21: కొరియా యుద్ధానికి పదాతి సేనలను పంపవలసిందిగా తాను చేసిన విజ్ఞప్తి ఫలించింది లేనిదీ యిప్పుడుపుడే చెప్ప వీలులేదని సమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీ పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నాడు.

ఒక్క బోలీవియాతప్ప (అదిగూడా సైనికోద్యోగులనుమాత్రమే) మిగతా దేశాలేవీ పదాతిసేనలను పంపుతున్నట్లు తెలియపరచలేదు. అయితే చాలా దేశాలు, అమెరికా ద్వారా, జనరల్ మెకార్థర్‌తో సంప్రదించవలసినట్లు లీ చెల్లడించాడు.

సమితి ప్రధానకార్యాలయం రహస్యంగా ఒక వలంటీర్ దళాన్ని యేర్పాటు చేస్తున్నదనే వార్త అబద్ధమని లీ చెప్పాడు.

ఇంతవరకూ తొమ్మిది దేశాలు లీ విజ్ఞప్తికి యీ విధంగా సమాధానం పంపాయి.

(1) ఫిలిప్పీన్‌లు: "సమితి సర్వసేనానియైన జనరల్ మెకార్థర్‌తో సంప్రదింపులు జరుపుతాము; కొరియా యుద్ధంలో పాల్గొనేందుకు ఎవరైనా వాలంటీర్లుగా వెళ్లడానికి అవకాశం కల్పించాము అయితే పదాతి సేనలను పంపజాలము." అని ఫిలిప్పీన్ ప్రభుత్వం సమాధానము పంపింది.

2. నార్వే: పదాతిసేనలను పంపజాలమని, రవాణానౌకలను పంపుతామని చెప్పింది.

3. డెన్మార్కు: సైనిక సహాయం పంపజాలము; కావలిస్తే రెడ్‌క్రాస్ సహాయం చేస్తాము అని చెప్పింది.

4. స్వీడన్: సైనిక సహాయం చేయడం మా చేతగానిపని. అవసరమైతే ఒక హాస్పిటల్‌ను యుద్ధరంగానికి అమర్చి పంపుతాము అని అన్నది.

5. పెరూ: సైనిక సహాయం చేయలేనన్నది. ఇంకా యితరసహాయ మేదైనా కావలిస్తే ఆ విషయం మెకార్థర్‌తో సంప్రదిస్తానని చెప్పింది.

6. అర్జెంటీనా: మెకార్థర్‌తో సంప్రదించాలన్నది.

7. ఫ్రాన్సు: ఒక యుద్ధనౌక మాత్రం యిచ్చింది.

8. బెల్జియం తన చేతనైన సహాయం చేయడానికి, ముందుగా మెకార్థర్‌తో మాటలాడాలని చెప్పింది.

9. గ్రీస్: సైన్యాలను పంపనని రవాణా విమానాలు పంపుతానని అన్నది.

ఎగుమతి, దిగుమతి నిబంధనల ఉల్లంఘన

నేరస్థులను కఠినంగా శిక్షించడానికి శాసనం

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

న్యూఢిల్లీ, జూలై 20: ఎగుమతి దిగుమతి నిబంధనలను ఉల్లంఘించే వ్యాపారస్థులను శిక్షించడానికి భారత ప్రభుత్వం ఒక ప్రత్యేక విధానాన్ని ఏర్పాటుచేసింది.

నేరస్థులకి ఛార్జిషీటు దాఖలు చేసేముందు, నేరం ఒప్పేసుకొనేందుకు లేదా నేరం చేయకపోతే నిర్దోషులమని ఋజువు చేసుకొనేందుకు వర్తకులకు అవకాశం ఇవ్వబడుతుంది; సంజాయిషీ విన్నమీదట అవసరమనితోస్తే ఛార్జిషీటు దాఖలు చేయబడుతుంది. నేరాలు చేసినవారిని శిక్షించడమే గాక బ్లాక్‌లిస్టులో చేర్చి లైసెన్సులు ఉత్తరోత్తరం అటువంటి వాళ్లకు ఇవ్వకూడదని నిషేధించటం అవుతుంది.

కీ॥ శే॥ పి. వెంకటసుబ్రహ్మణ్యం నాయుడుగారు

తిరుత్తణి, జులై 20: స్థానిక న్యాయవాది పి. వెంకటసుబ్రహ్మణ్యం నాయుడుగారు మొన్న చిత్తూరులో చనిపోయారు. వీరు ఆంధ్రాంగ్ల భాషలలో చక్కనిపాండిత్యము కలవారు. తిరుత్తిని జిల్లా రైతు సంఘము, చిత్తూరు మండలకాంగ్రెసు సంఘములలో కార్యకర్త సభ్యులుగా నుండి ప్రజాసేవ చేసినారు. వయస్సు 47 ఏండ్లు తల్లి, భార్య 3 రు కుమారులు 3 యు కుమార్తెలు కలరు.

సమితి సర్వసభ్య సమావేశంలో కొరియా సమస్యపై చర్చజరగేసూచన

లేక్‌సక్సెస్, జులై 22: వచ్చే సెప్టెంబరులో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశమైనపుడు కొరియా సమస్య, ఎరిట్రియా భవిష్యత్తు, జెరుసలమ్ అంతర్జాతీయ ప్రతిపత్తి ప్రధానంగా చర్చకు వస్తవి. యీ సమావేశానికి 62 అంశాలతో కూడిన చర్చనీయాంశ ప్రణాళిక ఒకటి తయారుచేసి సమితి కార్యాలయం ఈ వేళనే దానిని విడుదల చేసింది.

కొరియా స్వాతంత్ర్య సమస్య చర్చనీయాంశ ప్రణాళికలో అగ్రస్థానం వహిస్తుంది.

ట్రిగ్వీలీస్థానే సమితి కార్యదర్శి పదవికి ఉత్తరాధికారిని యెంచుకోవలసిన అవసరం కూడా ఒకటి ఏర్పడింది; ట్రిగ్వీలీ 5 ఏళ్ల, ఉద్యోగ కాలపరిమితి వచ్చే ఫిబ్రవరితో అంతమైపోతుంది. యీ అంశానికి కూడా కార్యక్రమంలో ప్రధాన స్థానమే యివ్వబడుతుంది.

కార్యదర్శి పదవికి అభ్యర్థిగా తాను మళ్లీ నిలవగోరటంలేదని ట్రిగ్వీలీ ఇదివరకు ఒకసారి అన్నాడు. కానయితే, ఇది కొరియాలో యుద్ధం ప్రారంభం అవటానికి పూర్వం మాట.

చైనా జాతీయ ప్రతినిధి కోరికపై చైనా సమస్య కూడా చర్చనీయాంశ ప్రణాళికలో చేర్చబడింది. చైనా అంతరంగిక వ్యవహారాల్లో రష్యా జోక్యం కల్పించుకుంటున్నదని జాతీయ ప్రభుత్వం నేరారోపణ చేసింది.

జెరుసలమ్‌ను అంతర్జాతీయం చేసే విషయమై అరబ్బులకు యూదులకు సమాధానము కుదర్చటం తమకు సాధ్యము కాలేదని భద్రతామండలి అసెంబ్లీకి నివేదిస్తుంది.

పైరృతి ఆఫ్రికా ప్రతిపత్తి, దక్షిణాఫ్రికాలోని భారతీయుల సమస్య ఈరెంటిమీద దక్షిణాఫ్రికా ప్రభుత్వం జనరల్ అసెంబ్లీలో తీవ్ర విమర్శలకు గురి అవుతుంది.

ఉత్తర ఆఫ్రికాలో తన ప్రథమసంవత్సర పరిపాలన గురించి లిబియా కమిషనరు డా॥ అడ్రియన్ ఫెల్టు జనరల్ అసెంబ్లీకి నివేదిస్తాడు. ఎరిట్రియా భవిష్యత్తు గురించి కమిషన్ నివేదికకూడా సమర్పించ బడుతుంది. ట్రిగ్వీలీ తయారుచేసిన ద్వాదశవర్ష శాంతి ప్రణాళికకూడా సమావేశంలో చర్చకు వస్తుంది.

బీహారు రాష్ట్రంలో ఆహార క్షామం

పాట్నా, జులై 23: బీహారు రాష్ట్రంలో పూర్ణియా, సహరా జిల్లాలలో ఆహార క్షామం ఏర్పడినట్లు తనకు వర్తమానం వచ్చిందని బీహారు ముఖ్యమంత్రి కృష్ణసిన్హా నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

ఇంతవరకు ఈ రెండు జిల్లాలలోను అన్నం లేక 6 గురు చనిపోయినట్లుగూడా ఈ వార్తలవల్ల తెలుస్తున్నదని శ్రీ సిన్హా వెల్లడి చేశారు ఈ విధంగా అన్నం లేక ప్రజలు చనిపోవడం అన్నది విని అంతా నిర్గుపడ వలసివుంది, ప్రభుత్వం ఇక ఈక్షామచాధను నివర్తించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తుందని ఆయన ఈ సందర్భంలో స్పష్టం చేశారు.

పూర్ణియా సహరా జిల్లాలలో క్షామభాధను తొలగించడానికి ప్రభుత్వం ఒక ప్రణాళికను తయారు చేసిందని, ఈ ప్రణాళిక వసరించి సహరాలో 6½ లక్షల రూపాయలు, పూర్ణియాలో 3½ లక్షల రూపాయలు ఖర్చుతో బాధితులకు సహాయం చేయడం జరుగుతుందని బీహారు ముఖ్యమంత్రి వెల్లడి చేశారు.

అంతే కాక ఆప్రాంతాల్లో ప్రభుత్వం కంట్రోలు ధరలకు 22 వేల మణుగుల ధాన్యాన్ని అమ్మడానికి ఏర్పాట్లు దేస్తున్నదని, ఈ సందర్భంలో బీహారు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని గూడా అర్థించి, వారిని మరో 20 టన్నుల ధాన్యాన్ని అదనంగా బీహారు రాష్ట్రానికి కేటాయించ వలసిందిగా కోరిందని శ్రీ సిన్హా తెలియ చేశారు.

తిరుత్తణిలో ఆహారస్థితి

తిరుత్తణి, జులై 20: ఈవూరి రేషన్ షాపులలో ప్రజలకు బియ్యం సప్లయి సరిగా జరుగుటలేదని తెలియుచున్నది. ఈ తాలూకాలో విరివిగా సేకరించిన ధాన్యము, రాగులు, సజ్జలు, ఇతర ప్రదేశములకు పంపివేయటవల్ల కష్టపరిస్థితులు సంభవించినట్లు చెప్పబడు చున్నది. చాటుమాటున ఒక శేరుబియ్యము రూపాయిన్నరవంతున అమ్ముతున్నట్లు తెలియుచున్నది. బీదలు చాలా బాధపడుతున్నారు.

స్థానిక బోర్డు హైస్కూలు తెలుగుపండితుడు విద్వాన్ కె. దేవశిఖామణిపిళ్లెగారిని పాఠశాలబోర్డు హైస్కూలకు బదలాయించి ఈసందర్భమున హైస్కూలు విద్యార్థులు మొన్న ఒక సభజరిపి వారికి వీడుకోలిచ్చారు.

స్వయంగమనాస్త్రాలు

లండన్, జులై 21: స్వయంగమనాస్త్రాలు ఎట్లా పనిచేస్తున్నదీ తెలుసుకోడానికి గాను ఒహోమా దీవుల్లో ఒక కేంద్రాన్ని నెలకొల్పి దాన్ని సమష్టిగా నడపడానికి బ్రిటన్, అమెరికాలు నేడు ఒక ఒప్పందం చేసుకున్నాయి:

ఈ ఒప్పందంమీద నేడే సంతకాలు జరిగినట్లు అమెరికా విదేశాంగ శాఖవారు ప్రకటించారు.

దేశమంతటా వచ్చే మార్చి నాటికి వ్యవసాయ కూలీలకు కనీసవేతనాలశాసనం వర్తింపు

—కేంద్ర సలహా సంఘ నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 21: కనీసవేతనాల చట్టాన్ని అనుసరించి ఏర్పాటుచేసిన కేంద్ర సలహాసంఘంవారు రెండురోజులపాటు సమావేశమై, చట్టంలోచెప్పబడిన ప్రకారం 1951 మార్చి 15 నాటికి వ్యవసాయకూలీలపట్ల కనీస వేతనవిధానాన్ని అనువర్తింపచేయాలని నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

జరిగిన రెండురోజులుగా అతిదీర్ఘ సమాలోచనలు జరిపినఅనంతరమే సంఘంవారు యీ నిశ్చయానికి వచ్చినట్లు తెలుస్తున్నది. ఈ సంఘసభ్యులలో కొంతమందిముఖ్యంగా వ్యవసాయ కూలీలవిషయాన్ని 1951 మార్చి అనంతరం ఆలోచించాలన్న భావం కలవాళ్ళుగూడా కొందరువున్నా, అధికసంఖ్యాకులు పరిశ్రమలలోకన్నా ముందు వ్యవసాయంపట్లనే ఈ కనీస వేతన విధానాన్ని అమలుజరపాలని నిశ్చయించినట్లు వ్యక్తమవుతున్నది. ఇట్లానిర్ణయించడానికి కారణం వ్యవసాయంవల్ల జీవితవ్యయప్రమాణం హెచ్చుతగ్గులు నిర్ణయమౌతున్నవిగనుక, అందువల్ల శ్రామికుల విషయం ఆతరువాత ఆలోచించవలసి వుంటుందని వీరు భావించడమేనని తెలుస్తున్నది.

ఈ సంఘంలో యజమానుల తరపున గాని కేంద్రప్రభుత్వం తరపునగాని, రాష్ట్రప్రభుత్వాలతరపునగాని మొత్తం 45 మందిసభ్యులు వున్నారు. భారతకార్మిక మంత్రివర్గం కార్యదర్శి శ్రీ వి. కె. ఆర్. మీనన్ ఈ సంఘానికి అధ్యక్షులుగావున్నారు. ఈరెండురోజులుగా జరిగిన ఈ సమావేశంలో సంఘంవారు ఈ క్రిందిఅంశాలనుగూర్చి చర్చించారు.

(1) రోజుకు ఎన్నిగంటలు పనిచెయ్యాలి; ఓవర్ టైమ్ రేట్లు ఎట్లా ఉండాలి; (2). 1948 కనీస వేతనచట్టం 30 వ అంశాన్ని అనుసరించి కేంద్రప్రభుత్వం ఈ విషయంలో ఏర్పాటు చేయవలసిన నిబంధనల స్వరూపం. 3. మిల్లులకు వడ్లుసరిగ్గా రాష్ట్రప్రభుత్వాలు అందజేయలేక పోతున్న కారణాలు, వందువల్ల కల్గుతున్న ఇబ్బందులు; కానీ సవేతనాలకు వీటికికల సంబంధం.

ఈ సంఘసమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ. వి. కె. ఆర్. మీనన్ కనీస వేతనాలను నిర్ణయించే విషయంలో ఈ సలహాసంఘం చేయవలసినపని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు సలహాలను ఇవ్వడమే కాక, రాష్ట్రప్రభుత్వాలు ఏర్పాటుచేసిన సలహాసంఘాల కార్యకలాపాలను సరిదిద్దుతూ, వాటిని ఏకోన్ముఖం చేయడంగూడాదని తెలియజేసారు. పోతే ఈ చట్టాన్ని సలహాసంఘాల సూచన ప్రకారం అమలుజరపవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదీ, రాష్ట్రప్రభుత్వాలదీ అనీ, ఈ విషయాన్ని గూర్చి త్వరలో కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకోబోతున్నదని ఆయన తెలియజేసారు.

చట్టంప్రకారం అయితే, 1950 మార్చి 15 నాటికే ఈ కనీస వేతనాలు నిర్ణయం కావలసివున్నా, అన్ని రాష్ట్రాలు అట్లా చేయలేక పోవడంవల్ల ఆకాలాన్ని ఒక ఆర్డినెన్సు ద్వారా 1951 మార్చి 15 నాటికి పొడిగించడం జరిగింది, ఇకనైనా అన్ని ప్రభుత్వాలు ఈ గడువునాటికి కనీస వేతనాలు నిర్ణయించ గల్గుతాయని తాను భావిస్తున్నానని ఆయన చెప్పారు.

పోతే, త్వరలోనే కేంద్రప్రభుత్వం తాను వివిధ ప్రాంతాలలోను వ్యవసాయకూలీల వేతనాల విషయమై జరిపించిన పరిశీలన ఫలితాంశాలను వివిధ రాష్ట్రప్రభుత్వాలకు అందచేయ నున్నదని గూడా తెలుస్తున్నది.

"యుద్ధంద్వారా నాగరికత రక్షించబడదు"

బ్రిటిష్ ఎటార్నీజనరల్ ప్రసంగం

డర్‌హాం, ఇంగ్లాండ్, జులై 22: బ్రిటను ఎటార్నీ జనరలయిన సర్ హార్ట్లీ షాక్రాస్ ఇక్కడ డర్‌హాంగని పనివారియెదుట ప్రసంగిస్తూ, కొరియాలో శాంతిభద్రతలపై యుద్ధం విజయం సాధించినట్లయితే లేదు బ్రిటనుకు కూడా అదేగతి పట్టగలదన్నాడు.

పుణ్యకాలం మించకముందే ప్రపంచ ప్రజలు కొరియానుంచి గుణపాఠం నేర్చుకొని నాగరికతను రక్షించే సద్భావంతోకూడిన సంప్రతింపులుగాని యుద్ధంకాదని తెలుసుకోవాలనీ, సంప్రతింపులద్వారా ఈ సమస్య పరిష్కారం కాగలదని ఆశించవలసి ఉన్నదనీ, పదేళ్ళక్రితం జెకోస్లొవాకియా స్వాతంత్ర్యం నిర్మూలమవుతుంటే మిగతాప్రపంచం చూస్తూ ఊరుకోవడంవల్ల స్వాతంత్ర్యానికే పెద్దముప్పు కలగిందనీ, కొరియాలో బలం జయించినట్లయితే, అదే పద్ధతులు ఇతరచోట్ల అనుసరించి స్వతంత్రప్రజలు స్వాతంత్ర్యం కొరకు ప్రాణాలర్పించడమో, లేక నిరంకుశ పరిపాలనకు తలఒగ్గడమో చేయవలసి వస్తుందనీ ఆయనఅన్నాడు.

నౌకావ్యాపార చట్టసవరణ

న్యూఢిల్లీ, జులై 22: నౌకావ్యాపార చట్టాన్ని భారతదేశపు రిపబ్లికన్ ప్రతిపత్తికి అనుగుణమైన విధంగా సవరించటానికి ఒక బిల్లు తయారు చేయబడుతుంది.

రిజర్వునిధినుండి వాడుకోడానికి బ్యాంకులకు సౌకర్యాలు

బొంబాయి, జులై 21: ఏదైనా అవాంతరంవచ్చి గత్యంతరం తేని పరిస్థితి ఏర్పడినప్పుడు, రిజర్వు నిధిలోంచి డబ్బుతీసి వాడుకోడానికి బాంకులకు ఇకనుంచి అవకాశం కల్పించబడుతుందనీ 1949 వ సంవత్సరపు ఇండియన్ బాంకింగ్ కంపెనీల చట్టంలోని 17 వ సెక్షన్‌ను భారతప్రభుత్వం ఇందుకు అనుగుణంగా సవరించ నెంచిందనీ తెలుస్తున్నది. ఈ సెక్షన్‌లో ఉన్న మరికొన్ని లోటుపాట్లనుకూడా సరిదిద్దటం అవుతుంది. నికరాదాయంలోంచి నూటికి 20 వంతులు తీసి ఏటా రిజర్వునిధికింద జమకట్టాలనీ, చెల్లించిన మూలధనం ఎంతో ఉందో అంతకు సరిపడ్డ రిజర్వునిధిని ఈ విధంగా నిలవ చేయాలనీ, ఈ చట్టంలోని 17వ సెక్షన్ నిబంధిస్తున్నది. ఈ రిజర్వునిధిని ఏపరిస్థితిలోను కదిలించ కూడదని కొందరు న్యాయశాస్త్ర నిపుణుల అభిప్రాయం. ఇండియన్ బ్యాంక్సు అసోసియేషన్‌వారు ఈమధ్య ప్రభుత్వం వద్ద కురాయబారం వెళ్లి ఈ నిబంధనవల్ల బాంకునికరములో నూటికి 30 వంతులకన్న డివిడెండ్లకింద పంచిపెట్టడానికి వీల్లేక పేతున్నదని పెద్దపెద్ద లాభాలు వచ్చినవోజుల్లోగూడా డివిడెండ్లకింద పంచే డబ్బు చెల్లించిన మూలధనంలో నూటికి 1.95 వంతులమించటంలేదనీ, విజ్ఞప్తిచేసుకున్నారు. ఇండియన్ బాంక్సు అసోసియేషన్ వారు ఇంకో విషయంకూడా భారత ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. చట్టంలో రిజర్వునిధి ఏర్పాటు చెయ్యాలని మాత్రమే ఉన్నదికాని దాని ఉపయోగ ప్రయోజనాలేమిటో నిర్వచించలేదు.

హఠాత్తుగా ఏకారణంవల్లనైనాడిపాజిటర్లకు డబ్బు వెంటనే చెల్లించలేని పరిస్థితి ఏర్పడితే బాంకు దివాలాతీయవలసిం దేగానీ రిజర్వునిధిని మాత్రం ముట్టుకోటానికి వీల్లేదు, ఈ నిబంధనవల్ల బాంకు ఒక్కొక్కరికిని అనవసరంగగూడా చాలా కష్టాలు కలుగుతున్నాయనీ, కనుక దీనిని సవరించవలసిందనీ వారు విజ్ఞప్తి చేశారు.

చీరాలలో కాలేజి స్థాపన ప్రయత్నము

పౌరప్రముఖుల సమావేశంలో కమిటీ ఏర్పాటు

రూ. 50 వేలు విరాళ మివ్వడానికి పూటుకూరి రామయ్యగారి వాగ్దానం

చీరాల, జులై 19: ఈ వూళ్ళో త్వరలో ఒక కాలేజి స్థాపించుటకు సన్నాహములు చేసేందుకు పూటుకూరి రామయ్యగారి అధ్యక్షతను ప్రముఖ పౌరుల సభ జరిగింది. త్వరలో కాలేజి ఏర్పాటుకు ప్రయత్నములు జరుపుటకు తీర్మానించారు. అందుకు ఈ క్రింది సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేశారు. పూటుకూరి రామయ్యశ్రేష్టి పిబా కంపెనీ ఏజంటు 'వైశ్య పితామహా' కొత్తమాసు రంగనాయకులు గుప్త, షేక్ షెరీఫ్ (మునిసిపల్ కమీషనరు), (గంధి వీరరాఘవులుగుప్త (మ్యునిసిపల్ కౌన్సిలర్), శింగరాజు శ్రీనివాసరావు పంతులు (హైస్కూలు హెడ్ మాష్టరు), గుంటూరు నాగేంద్రుడు, చీరాల వెంకట్రావు పంతులు, మద్దు సుబ్బారావు, అన్నదాత నాగేంద్రుడు (మునిసిపల్ చైర్మన్), వి. శ్రీనివాసరావు (డిప్యూటీ కమ్యూనిటీ అఫీసరు) గార్లు.

కాలేజి స్థాపనకు వలసిన ద్రవ్యంకోసం ధనికులకు, పంచాయతీ బోర్డులకు మునిసిపాల్టీలకు విజ్ఞప్తి చేస్తూనూ చీరాల మునిసిపల్ కౌన్సిల్‌వారిని రు. 25000/-లు, స్థానిక ఐ. యల్. టి. డి. కంపెనీ వారిని రూ. 25,000/-లు ఇవ్వమని కోరుతూ తీర్మానించారు. శాసన సభ్యుల సహకారం అర్థించారు.

కాలేజికి తన పేరుపెట్టితే రు. 50,000/-లు విరాళము ఇస్తానని పూటుకూరి రామయ్యశ్రేష్టిగారు సభలో వెల్లడించారు.

కాళహస్తీశ్వరాలయంలో చోరి

కాళహస్తి, జులై 20: శ్రీకాళహస్తీశ్వరదేవాలయములో 17 వ తేదీ రాత్రి చోరీ జరిగినది. శ్రీస్వామివారికి, అమ్మవారికి అలంకరించిన నగలు, మొత్తము పూర్వధనల ప్రకారం రు 700/- వరకు తస్కరింపబడినవి. ఇంతవరకు ఎట్టి ఆచూకీ రాలేదు.

శ్రీ కళా వెంకట్రావుగారు

మదరాసు, జులై 22: శ్రీ కళా వెంకట్రావుగారు, (కాంగ్రెసుకార్యదర్శి) నేడు ఢిల్లీనుండి మదరాసు వచ్చిరి. కాంగ్రెసు సంఘం మిత్రులువారికి స్వాగత మొసంగిరి.

దేశంలో ప్రతికుటుంబానికి భూమి ఉండాలి మిల్లు కూలీలే మిల్లుయజమానులు కావాలి

కమ్యూనిజము నరికట్టటానికి స్వామి సీతారాంగారి సూచనలు

వరంగల్, జులై 20: భూమిమీద పన్నులను రద్దుచేయాలి. దేశంలోగల వ్యవసాయ భూముల నన్నిటినీ ప్రజలందరికీ పంచాలి కుటుంబంలోగల సభ్యుల సంఖ్యనుబట్టి, కుటుంబానికి ఇంత చొప్పున భూమినికేటాయించాలి. 25, 30 ఏళ్ల కొకసారి గ్రామంలోని ఆయకట్టును ప్రజలకు పునర్విభజించాలి. ఏ కుటుంబపు భూమిని ఆకుటుంబమే దున్నుకోవాలి" అని స్వామి సీతారామశాస్త్రిగారు మద్రాసు భూమి రివిన్యూ సంస్కరణల సంఘ కార్యదర్శికి ఒక విజ్ఞప్తిని పంపుతూ వ్రాశారు. ఆయన ఇంకా ఇలా గన్నారు.

"దేశంలో ఏకుటుంబమూ భూమి లేకుండా ఉండరాదు. ఏకుటుంబమూ భూమిలో పని చేయకుండా ఉండరాదు. రాజ్యంలో ఎంతపెద్ద అధికారయినా వ్యవసాయంలో పాల్గొనకుండటానికి వీలులేదు.

వ్యవసాయం పనిలేని సమయంలో ప్రతి కుటుంబమూ చేతి పరిశ్రమలు నడుపుతూ వుండాలి. భూమిలేనివ్యక్తి నిజంగా బానిస అనినా అభిప్రాయం. అందరికీ భూమి ఉన్నప్పుడు భూస్వామి, కూలీ అనే తేడా పోతుంది. అల్లాగే మిల్లు యజమానికి మిల్లుకూలీకి భేదం తొలగించాలి. మిల్లు కూలీలే మిల్లు యజమానులై దాన్ని నిర్వహించాలి. ప్రభుత్వమే మిల్లుయజమానిఅయితే ఇంకామంచిది.

నేను చెప్పిన విధానంవల్ల విప్లవాత్మకమైన మార్పులు రాగలవు. ప్రజలు సుఖంగా ఉంటూ అభివృద్ధి పొందగలరు. ఇది గాంధీ మేడల సిద్ధాంతంకాదు. 4 శతాబ్దాల కిందట పల్నాడుసీమలో ఇలాంటి పరిస్థితులుండేవి.

ఈ పరిస్థితులు వచ్చేలోపున సంధికాలంలో ఈ మార్పులు చెయ్యాలి. పరోక్ష భూస్వామ్యమును రద్దుచేసి, దున్నేవాడినే భూస్వామిని చెయ్యాలి. పంటవిలువనుండి వ్యవసాయపు ఖర్చులను, కుటుంబపోషణ కవసరమైనంతను దున్నిన వానికివ్వాలి. మిగతాదాన్ని భూస్వామికీ, కౌలుదారుకూ పంచాలి. గ్రామంలో భూమిని దున్నిన భూస్వామిని పరోక్ష భూస్వామిగా పరిగణించాలి. అయితే మైనర్లను. అంగవికలులను,, స్త్రీలను దేవ, ధర్మాదాయములను మినహాయించవచ్చును.

ప్రస్తుత భూమిశిస్తు విధానమును రద్దు చేయాలి. వ్యవసాయాదాయమును కూడా వృత్తి ఆదాయం క్రిందనే పరిగణించి వృత్తి పన్నును, రాబడి పన్నును విధించాలి. నీటి తీరువను బాగా తగ్గించాలి. ప్రకృతి సిద్ధజలం చెరువులు. నూతులు (ప్రజలు త్రివ్వించినవి) మున్నగువాటివల్ల సాగయ్యే భూములకు నీటి తీర్వ ఉండరాదు. గ్రామంలో ఉండే ప్రతి మనిషీ తనశక్తికొలది పని చెయ్యాలి. వారి అవసరములకు తగినట్లుగా రాబడినిద్వావలి.

కేవలం సంస్కరణలవల్ల లాభంలేదు. విప్లవపరిణామాలు రావటం అత్యవసరం. కమ్యూనిస్టు దృక్పథం విరివిగా వ్యాపిస్తున్నది. దాని నరికట్టాలంటే ఈమార్పులు అతిశీఘ్రంగా రావాలి. లేకపోతే ధనికులు నిర్దాక్షిణ్యంగా నొక్కివేయబడతారు. దేశమంతా మహోపద్రవంలో మునిగిపోతుంది.

కనుకరానున్న దానిని ప్రజలు గుర్తించి కాలాను గుణ్యంగా ప్రర్తించవలసివుంటుందని నావిజ్ఞప్తి."

ఆహార కంట్రోలు నేరాలు

మదరాసు రాష్ట్రంలో జులయి 15 తో అంతమయ్యే పక్షమునందు మొత్తం 360 ఆహార కంట్రోలు నేరములు విచారింపబడెను. ఉ. ఆర్కాడు, బళ్లారి, చంగల్పటు జిల్లాలు కాక యితర జిల్లాల కేసులుమాత్రం 360 గలవు. కర్నూలులో 1, నీలగిరి 4, ప. గోదావరి 5, చిత్తూరు 5, గుంటూరు 5, నెల్లూరు 9, మధుర, విశాఖపట్నం చెరి 12, తూ. గోదావరి 13, తంజావూరు 15, ద. కనరా 16, మలబారు 20, ద. ఆర్కాటు 21, రామ్నాడు 27, సేలం 30, తిరుచునాపల్లి 31, మదరాసు 35, తిన్నవెల్లి 36, కోయంబత్తూరు 55 కేసులు.

ఎక్కువమంది నేరస్తులు పేదవారే. 299 కేసులలో రు50 లోపు జరిమాలు. 37 కేసులలో రు100, లోపు 10 కేసులలో రు200 లోపు 7 కేసులలో రు500 లోపు, ఒకరికి రూ రు500జరిమానావిధించబడెను. కొలవండి 3 నెలలవరకు కొందరికి శిక్షలు విధించబడెను. 20 కేసులుగు జూవుకాలేదు. 20కేసులుఉపసంహరించుకొనిరి.

అమెరికా ఆహారసమృద్ధి

వాషింగ్టన్, జులై 22: అమెరికాలో ఆహారంపుష్కలంగా వున్నదని, కొరియా యుద్ధంవల్ల ఆహారపరిస్థితిలోపన్నే మార్పేమీ వుండబోదని అమెరికన్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

పోలీసు జోక్యంవల్ల దొమ్మీ నివారణ

బోదవాడ గ్రామస్థులు 5 గురి అరెస్టు

చీరాల, జులై 19: ఇక్కడకు 18 మైళ్ల దూరములో వున్న బోదవాడలో నిన్న పోలీసు జోక్యంవల్ల దొమ్మీ తప్పిపోయింది. ఈ సందర్భంలో ఈ దిగువ సంగతులు తెలిశాయి. బాకుట్ల సబ్‌కోర్టువారి డిక్రీమీద ఒక రైతు ఒకభూమిని స్వాధీనము చేసుకొన పోయాడు. వైరి పార్టీవారు కర్రలతో బల్లి కోర్టు అమీనాను అటంకపరిచారు. ఇంతలో డిక్రీదారు తరఫునకూడా కొందరు జనము చేరారు. గలభా జరుగునని అనుమానంపై పరుచూరు పోలీసువారికి రిపోర్టు చేయబడింది. సబ్ ఇన్‌స్పెక్టరు సర్వేపల్లి హనుమంతరావుగారు వెంటనే సాయుధులైన పోలీసులతో కలహ ప్రదేశమునకు బల్లి గలభానివారించి భూమి స్వాధీనము జరిపించారు.

దొమ్మీ జరుపుటకు యత్నించిరనే ఆరోపణపై 5 గురిని అరెస్టుచేసి రిమాండుకు పంపారు. పోలీసువారు కేసు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)

పాతనందాయపాలెంలో దొంగతనం

పోలీసు దర్యాప్తువల్ల చోరీఆస్తి దొరకుట

ఒక యువకుని అరెస్టు

చీరాల, జులై 19: ఇక్కడికి 20 మైళ్ల దూరములో వున్న పాతనందాయ పాలెంలో ఈ నెల 11 వ దొంగలు ఒకయింటికి కన్నము వేసి రు 435/-లు ఖరీదుచేయు నగలు, రు 1170/-లకు మూడు ప్రామిసరీనోట్లు, ఒక విక్రయదస్తావేజు ఎత్తుకుపోయారు. ఫిర్యాదుపై బాపట్ల పోలీసు సబ్‌యిన్‌స్పెక్టరు మహమ్మద్ ఖాసింసాహెబు పరివారంతో అ గ్రామమునకు వెళ్లి దర్యాప్తు చేశారు. తత్ఫలితముగా చోరీఅయినట్లు రిపోర్టు అయిన ఆస్తీఅంతా దొరికింది. ఈ సందర్భములో పారిపోయిన వెంకటేశ్వర్లు అను యువకుని అరెస్టు చేశారు. స్వ. వి.

రాయదుర్గం స్కూలు పండితుని అరెస్టు

మించేరి కొట్లాటతో సంబంధమున్నదని ఆరోపణ

రాయదుర్గం, జులై 21: స్థానిక బోర్డు స్కూలు కన్నడ పండితుడు కరిభయ్యగారు మొన్న బళ్లారి వెళ్లుచుండగా బళ్లారి పోలీసువారు అరెస్టుచేశారు. మించేరి కొట్లాటలో వీరికి కూడా సంబంధమున్నదని ఆరోపణ చేసినట్లు తెలిసింది.

కొట్లాటతో తమకు ఏలాంటి సంబంధము లేదనీ, మించేరి తమ అత్తగారి వూరైనందువల్లను, గ్రామరెడ్డి తన బంధువైనందునవల్లను, తమకుమారుడు అక్కడ వుండడంచేత నూ తాము అక్కడికి వెడుతున్నమాట నిజమేననీ, అసలు అరెస్టువారంటు జిల్లాబోర్డు ప్రసిడెంటు ద్వారా రావాలనీ, వారంటులో తమహోదా ఇతర విషయాలు సరిగాలేవనీ ఆయన ప్లీడరుకు వెళ్లుటకు నిరాకరించిరనీ, పోలీసువారు బలాత్కారముగా తీసుకవెళ్లారనీ, కూడా తెలిసింది. స్వ. వి.

జూలకల్లు హత్యకేసు

నిందితులు నిర్దోషులని తీర్పు

గుంటూరు, జులై 18: జూలకల్లులో గత జులై 11-న నాదెళ్ల బిచ్చాలురెడ్డిని చంపారని బీరవల్లి రాఘవరెడ్డి మొదలైన 8 మందిపై గల కేసును జిల్లాజడ్జి విచారించి నిందితులు నిర్దోషులని తీర్పు చెప్పారు.

ప్రాసిక్యూషన్ కథనంప్రకారం ముద్దాయిలు, బిచ్చాలురెడ్డి బహిర్భూమికి వెళ

పశ్చిమ కృష్ణాలో కాంగ్రెస్ పంచాయతీ ఎన్నికలు

నందిగామ తాలూకాలో ఎన్నిక అయినవారి జాబితా

నందిగాము తాలూకాలోని కాంగ్రెస్ పంచాయత్ ఎన్నికలలో ఈ దిసువవారు ఆయా పంచాయతులకు ఎన్నిక అయారు :

కొనాయపాలెం :- గొటికి సిద్ధారెడ్డి, కంతం యల్లమందారెడ్డి, గన్నవరపు నరసింహం, అనుముల వెంకటేశ్వర హోణశాస్త్రి, మహంకాళి వెంకటేశ్వర్లు, అంగిశెట్టి ముత్తయ్య, పల్లెర్ల లింగారెడ్డి, పాటిబండ్ల శేషరామయ్య, మేదర మెట్ల చినసురయ్య గార్లు.

వెలది క్రొత్తపాలెం :- పాటిబండ్ల వెంకటసుబ్బయ్య, శాఖమూరి అనంత పద్మనాభప్రసాద్, కోయ కోటయ్య, మాలంపాటి రంగయ్య గార్లు.

రేపాల :- యలకా లక్షారెడ్డి, కొల్లులక్ష్మీనర్సయ్య, మోదుకూరి రామదాసు, జూలకంటి వెంకటాద్రి, కొల్లు రామకోటయ్య, ఆరె గురవయ్య గార్లు.

లక్కవరం :- యింటూరు కొండలరావు, బాలేపల్లి గోపయ్య, మేడేపల్లి హనుమంతరావు గార్లు.

పెండ్యాల : తాటుకూరు సీతారామాంజయులు, గుదే మూర్తెయ్య, గుదే పద్దయ్య, దరిశి కోటయ్య, గుదె పద్దయ్య గార్లు.

గౌరవరం : కూచి నారాయణ, నెట్టెం రామయ్య, నెట్టెం పిచ్చయ్య, మహంకాళి వెంకటేశ్వర్లు, చెరుకూరు కోదండరామయ్య, శిరిపురపు గురవయ్య, తేళ్ళూరి పాపిరెడ్డి గార్లు.

యర్లపాడు : తన్నీరు వెంకయ్య, రాయల వెంకట్రామయ్య, పాల్లా కోటయ్య, అందలోలు అనంతరామయ్య, సెలపుదిటి వెంకటప్పయ్య, పసల బాలయ్య, పామర్తి వీరభద్రయ్య, కొంగర చినసంగయ్య, ముక్కపాటి గోపయ్య గార్లు.

మునగాల : కొప్పర్ల రామకోటయ్య, ఉప్పల లక్ష్మారెడ్డి, వేటపాపయ్య, పోలిశెట్టి చినసూరయ్య గార్లు.

అల్లూరు : అల్లూరు చినవెంకటేశ్వరరావు, కోటేరు వెంకట్రామారెడ్డి, కొమా చిన జములయ్య, పిల్లి పుగుపోత్తం, వేమిరెడ్డి నారాయణరెడ్డి, దాములూరి సీతారామయ్య, మాగంటి రామయ్య, ప్రత్తిపాటి అప్పారావు గార్లు.

పెద్దాపురం : దేవభక్తుని సీతారామయ్య, గడ్డం వెంకటరత్న, ఉప్పలూరు ఉద్దండు, పసుపులేటి వెంకటేశ్వర్లు, చిన్నంశెట్టి రాఘవయ్య, ఉప్పల సూరారెడ్డిగార్లు.

మల్కాపురం : దేవిశెట్టి జోగయ్య, నేలపల్లి వెంకటప్పయ్య, నేలపల్లి కోటయ్య, రజ్జా రామచంద్రయ్య, పులజోలు పిచ్చయ్య, [illegible] గార్లు.

కొత్త రామచంద్రాపురం : పాలడుగు పరశురామయ్య, తింగెళ్ల ఆంజనేయులు, పాలడుగు రామదాసుగార్లు.

జుజ్జూరు :- ఆకుల జగ్గయ్య, మాడపాటి వెంకటసుబ్బారావు, తల్లపుశెట్టి బసవారెడ్డి, కూసు సీతారామయ్య, పంచుమర్తి నారాయణ, కోయ రామస్వామి, శీలం వెంకటరెడ్డిగార్లు.

జయంతి :- మద్దినేని వెంకట్రామయ్య, చావా సూరయ్య, సూర్య దేవర రామనాయుడు, శీలం వెంకటకృష్ణారెడ్డి, కర్నాటి వెంకటేశ్వర్లు, గూడూరు సరిశిరెడ్డి, బోజర్ల సంగయ్య, కూచు సంగయ్య, బల్లిరత్నం, నందిగం కొటయ్యగార్లు.

చిల్లకల్లు :- జవ్వాజి సత్యనారాయణ, కాసరగడ్డ వెంకటేశ్వర్లు, కట్టెకోల జేవిడ్, జరపనకోటి రామయ్య, కన్నేటి పిచ్చయ్య, పోరంకి కృష్ణంరాజు, సుంకర సాంబశివరావుగార్లు.

కంచికచర్ల :- దమ్మాలపాటి వెంకటప్పయ్య, బండారుపల్లి కోటయ్య, నుండిలి పేరయ్య, బలుసుపాటి వెంకట్రామయ్య, బుడ్డి వెంకటనరసయ్య, పోపూరు వెంకయ్య గార్లు.

తేరువాయి :- గుంటూరు వెంకట్రామనర్సయ్య, కన్నమరెడ్డి అమృతారెడ్డి, పోటు లచ్చయ్య, గుండా ముత్తయ్య, తోగిటి రామనర్సయ్య, జీడిపట్ల సీతారామరెడ్డి, ఓగంటి కోటయ్య, గుండా నారాయణగార్లు.

తోటరావలపాడు :- బండారు భోజేశ్వరరావు, ధామలూరు రామయ్య, మేదూరు మల్లయ్య, బొంతిరెడ్డి వెంకటేశ్వరరావు, యిగుకలపాటు చినరామయ్య, ములకలపల్లి చినకోటయ్య, బత్తుల తిరపతయ్య, చీరెడ్డి లక్ష్మారెడ్డి గార్లు.

జగ్గయ్యపేట 'బి' :- దోరెపల్లి లక్ష్మీపతి, ఘంటిపాటి వెంకటేశ్వర్లు, బొమ్మగాని ఆదినారాయణ గార్లు.

జగ్గయ్యపేట 'ఎ' :- దాసరి తిరుపతి, యింటూరు సూరయ్య, [illegible] గార్లు.

[illegible] :- గూడలివీరయ్య, వాసిరెడ్డి వీరప్రసాద్, వాసిరెడ్డి సూరమాంతయ్య, భోచింతా సాంబయ్య, బుద్ధి నేని రామయ్య, ఇనుప్పుల రామయ్య, నల్లపురి నారాయణరావు, గాదల రామయ్య, మేడా వెంకటప్పయ్య, గడ్డం పాపయ్యలు గార్లు.

అకుపాములు :- నిప్పటి లక్ష్మయ్య, కొప్పుగాని రోశయ్య, [illegible] గార్లు.

గోపయ్య, రంగారోశయ్య, నర్రారుక్కయ్య గార్లు.

పెనుగంచిప్రోలు : పలమకన్ని వెంకటలక్ష్మీనరసింహారావు, బుద్ధారపు వెంకటనరసయ్య, పల్లపనేని నారాయణ, నిమ్మగడ్డ వెంకటనరసయ్య, గుండ్రపేసురత్నం, లగడపాటి పుల్లయ్య, మామిడి పెదవెంకయ్య, కాకాని గోపయ్య, మురుకట్ల సంగయ్య, కాకాని వీరయ్య గార్లు.

చందర్లపాడు :- వాసిరెడ్డి విశ్వనాథరావు, కోమటి మురహరిరావు, కిలారు రామయ్య, గడిపూడి రామయ్య, యార్లగడ్డ బాపయ్య, కస్తాల భూషణం, బండారు రామశేషయ్య, మన్నెం వెంకటేశ్వర్లు, గంగబోయిన నారాయణరావు, చివుకుల అనురయ్య గార్లు.

చింతలపాడు :- హూనపనేని మాశేశ్వరరావు, పుట్లపల్లి గంగయ్య, ఆలపాటి లింగయ్య, నెలకుర్తి అచ్చయ్య, నెలకుర్తి వీరయ్య, పబ్బతీ చిన కృష్ణమూర్తిగార్లు.

దబ్బాకుపల్లి :- మునగాల శ్రీరాములు, చిట్టూరి లక్ష్మీనారాయణ, వాసిరెడ్డి రాఘవయ్య, చిక్కు నారాయణ, వాసిరెడ్డి నరసింహయ్య, తుమ్మలపల్లి కోటయ్య, సందిడి శ్రీరాములు, మునగాల కోటయ్య గార్లు.

కన్నెపేడు :- బావా గోపాలకృష్ణయ్య, నుల్లెల సత్యనారాయణ, ఆనం హనుమారెడ్డి, మారెళ్ళ అమ్మిరెడ్డి, తిప్పారెడ్డి నారాయణరెడ్డి, కొమరగిరి రామలింగేశ్వరరావు, బావా కొండయ్య, కాలేటి వెంకయ్య గార్లు.

కొణతాలపల్లి : యేజండ్ల వెంకటసుబ్బయ్య, మేడా వెంకటేశ్వర్లు, పారుపల్లి సూర్యనారాయణ, మానికొండ రామకృష్ణారెడ్డి, షేకు ఖాసింసాహెబు, షేకు హుస్సేనుసాహెబు, వేముల కిష్టయ్య, నరాల అంజిరెడ్డి, కరీగు లక్ష్మయ్య, గుర్రాల వెంకట నారాయణరెడ్డిగార్లు.

ముప్పాళ్ల : పోపూరు భద్రయ్య, తుర్లపాటి వీరభద్రరావు, రాయుడు గోపాలకృష్ణయ్య, మహేశ్వర పెదకోటి లింగం, నల్లాది కోటిరామయ్య, పతకమూరి భద్రయ్య, నల్లాని వెంకటాద్రి, బత్తుల వెంకయ్య, సువర్ణకంటి అక్కయ్య, కోట ముప్పాళయ్య గార్లు.

కొణకంచి : కాకుమాను విశ్వనాథం, కనగాల నరసయ్య, షేకు మీరాసాహెబు, తులసి గోపయ్య, పొందూరు సోమయ్య, కొసరగడ్డ వీరయ్య, పాపెం దూపారెడ్డి, కడియాల రంగయ్య గార్లు.

రాఘవాపురం :- బాపలమడుపు వెంకయ్య, కొసా సూర్యనారాయణ, అమరనేని వెంకయ్య, పంచుమర్తి సంగయ్య, గుబేనాయణ, మన్నేపల్లి లక్ష్మీనారాయణగార్లు.

షేకుమహమ్మద్ పేట :- యీశ్వరప్రసాద వెంకటనారాయణరావు, గంటెల శ్రీకృష్ణరావు, గంటెల కృష్ణారావు, చింతలపాటి గోపాలకృష్ణమూర్తి, కేశిరాజు లక్ష్మీకాంతరావు, పక్కింటుల చినవెంకయ్య, పమిడిమర్రి అచ్యుతానందం, మహమ్మద్ యిస్మాయిల్ గార్లు.

నందిగామ :- సుంకర సుబ్బారావు, వేముల వెంకటకేశవరావు, బలిశెట్టి సూర్యనారాయణ, అబ్దుల్ ఖాదర్, అంగడాల [illegible] గార్లు.

మాగల్లు :- అవధానుల విశ్వేశ్వరరావు, పారుపల్లి సత్యనారాయణ, తాత్కూరి వెంకటసర్వయ్య, యార్లగడ్డ గోపాలరావు, చెరుకుమల్లి వెంకటయ్య, అబ్బూరి చినలక్ష్మయ్య, పాలేటి వెంకయ్య, పారా చిన్నప్పగార్లు.

గుమ్మడిదుర్రు :- వడ్లమూడి వెంకయ్య, వెలది అనంతరామయ్య, కోయ ఆదినారాయణ, పొందూరు శీతయ్య, వేమూరి శీతారామయ్య, నక్కారత్నం, నారిశెట్టి చిన యలమందయ్య, కొండ్రు నాగభూషణరావు, చిగురుపాటి వీరయ్య, షేకు నాసర్ సాహెబు గార్లు.

ముండ్లపాడు :- చిగురుమామిళ్ల వెంకయ్య, మారంపిచ్చయ్య, నలజాల మల్లికార్జునరావు, మందపాటి రామనాథరావు, నరాల వెంకటాద్రిరెడ్డిగార్లు.

లింగాల :- పొన్నంబాపయ్య, మట్టపలి నారాయణ, యడవల్లి రామకృష్ణానందం, కట్టాతిరుపతియ్య, కక్కిర నరసింహయ్య, కోటేపల్లి వెంకయ్య, వేమిరెడ్డి నర్సిరెడ్డి, చామర్తి వీరభద్రరావు, గురిజాల పున్నయ్య, గద్దల చినగోపయ్య గార్లు.

మంగొల్లు : గూడా అనంతరామశర్మ, కనపర్తి సత్యనారాయణ, కనపర్తి శేషాచలం, గణితి రోశయ్య, వైకుంఠపు వెంకయ్య, మేడేపల్లి సత్యనారాయణ, మామిళ్ళపల్లి రామకోటేశ్వరాచార్యులు, కనపర్తి పాపారావు, కొమిశెట్టి వెంకయ్య, గింజుపల్లి శేషయ్య గార్లు.

జొన్నలగడ్డ : ఉండే మొదలు నారాయణ, కందిమళ్ల పుల్లయ్య, సయ్యద్ జమాన్ సాహెబు, మిడిదిడ్డి నరసింహం, లగడపాటి శేషయ్య, కొంకపీటి పుల్లయ్య, బొల్లా సూరయ్య, వాశిరెడ్డి వెంకట సుబ్బయ్య, కోమరగిరి రంగారావు, లగడపాటు క్రిష్ణయ్య గార్లు.

విజయవాడ తాలూకాలో ఎన్నిక అయినవారి జాబితా

చాగంటిపాడు : మొవ్వా శేషయ్య, కర్లం బసివిరెడ్డి, మర్రెరు వెంకటసుబ్బయ్య, జంగా పరశురామిరెడ్డి, మగెడ్డి బసివిరెడ్డి, కొషిరామ కోటిరెడ్డి, జొన్నల నాగిరెడ్డిగార్లు.

కుంచనపల్లి : సూరపనేని వెంకట్రామారావు, బొమ్మారెడ్డి చినసుబ్బారెడ్డి, ఆళ్ల గోపాలరావు, వంగిపాటి సోమిరెడ్డి, ఈడ్పుగంటి బాల వీరరాఘవయ్య గార్లు.

తోట్లవల్లూరు : గొరిపర్తి రామయ్య, [illegible] పాషా సాహెబు, అమ్మెం వెంకట్రామయ్య, కల్లూరు సలీమాన్, కవిలెంక [illegible] గార్లు.

పిన్నమనేని క్రిష్ణయ్య, శొంఠి మూలబాస్కరరావు, సూరిశెట్టి సూరయ్య, షేకు మవూబూబు గార్లు.

మురుసుమల్లి :- గొల్లపూడి వెంకయ్య, దామెర వెంకటప్పయ్య, పజ్రాల వెంకటరెడ్డి, ఆలవాల తిరుపతి రెడ్డి, మావూరు జమలారెడ్డి గార్లు.

తాడేపల్లి :- రాంశెట్టి కోటయ్య, జాలపలి రామకృష్ణయ్య, జోహాజాన్ సుందరం, కొడాలి నారాయణరావు, మట్టా వేదాద్రి, పేరేచర్ల వెంకటరామరాజు, వేముల రామయ్య, మొవ్వా శివరామకృష్ణయ్య, జోయ్ని పల్లి నాగయ్య, సూర్యదేవర గోపాలకృష్ణయ్య గార్లు.

ప్రొద్దుటూరు :- భీమవరపు వెంకటేశ్వర రెడ్డి, భీమవరపు స్వామిరెడ్డి, బొట్ట చంద్రారెడ్డి, అట్లూరి కోటేశ్వరరావు, అక్కినేని రాజగోపాలరావు, చలసాని వెంకటేశ్వరరావు, సూర్యదేవర గోపాలరావు, వార్ల వీరరాఘవయ్య, గంటసాల సాంబశివుడు, కనకమేడల వెంకట్రామయ్యగార్లు.

గొడవర్రు :- నలుకుర్తి జాన్ కోటయ్య, యలమంచిలి మధుసూదనరావు, సుంకర నాగేశ్వరరావు, గోసలగూడి ముత్తయ్య, కొల్లి సుబ్బయ్య, మూర్తిపాడి వెంకటసుబ్బారావు, యలమంచిలి వెంకటసుబ్బారావు, సర్రా కుమారస్వామి గార్లు.

గన్నవరం తాలూకాలో ఎన్నికఅయినవారి జాబితా

ఉంగుటూరు :- దేవినేని రామకోటయ్య, పిడికిటి రామకృష్ణబ్రహ్మం, యీడుపుగంటి వెంకటేశ్వరరావు, పాట్లూరి గోవర్ధనరావు, బొబ్బారాజయ్య, సుంకర రాజయ్య, సుంకర వెంకటేశ్వర్లు, పాతూరి చినవీరయ్య గార్లు.

ఉయ్యూరు :- సుమ్మడి శ్రీరాములు, గాజులపూర్ణ చంద్రరావు, నాదండ్ల అనంతరావు, వల్లభినేని రామస్వామి గార్లు.

మంటాడ :- గరికిపాటి కోటయ్య, కోడిబోయిన సూర్యనారాయణ, కోడిబోయిన వెంకట్రామయ్య, మేరుగ దేవరాజు, మింజేల వెంకట్రామయ్య, మర్రివాడ చంద్రశేఖరరావు, వీరపనేని వెంకటకృష్ణయ్య, వల్లభినేని కృష్ణమూర్తిగార్లు.

మేడూరు :- పిండి వెంకటకృష్ణారావు, వీరంకి బాపయ్య, యలమంచిలి ధశరథరామయ్య, బిందెల బెన్ మెన్, పుప్పాళ్ళ వెంకట్రామయ్య, యెలమంచిలి వెంకటరామయ్య, గుళ్ళపల్లి నాగభూషణం, పిన్నమనేని కోటయ్య, కోనఆదినారాయణ, యలమంచిలి చిననాగయ్య అనే వీరయ్య గార్లు.

యింగుపల్లి :- కోగంటి రామశేషయ్య, తలశిల వెంకటసుబ్బయ్య, చిగురుపాటి కుటుంబయ్య, కోగంటి గోపాలకృష్ణయ్య, వెళ్ళన్వ వెంకటాద్రి, తుమ్మల రామబ్రహ్మం, సజ్జా వెంకటకుటుంబరావు, కేతినేని గోపాలం, మధిర సోభనాద్రి, యరజర్ల వెంకటరత్నంగార్లు.

కపిలేశ్వరపురం :- పోరంకి లక్ష్మీనాంచారరాజు, తాతినేని తాతయ్య, మండవ వెంకటరత్నం, లంక శేషయ్య, తాతినేని వెంకటరత్నం, చిగురూరి గోపాలక్రిష్ణయ్య గార్లు.

నున్న :- భీమవరపు గోపిరెడ్డి, అవుతు నాగభూషణరెడ్డి, కలకోటి గోపిరెడ్డి, సూరగాని తాతయ్య గార్లు.

ముదునూరు :- తుమ్మల [illegible] నారాయణ, పంగా వెంకటసుబ్బారెడ్డి, గొల్లి వెంకటేశ్వరరావు, మొవ్వా సత్యనారాయణ, ఉప్పలపాటి చలపతిరావు గార్లు.

అయినపూరు :- జున్నా కోటయ్య, అదిమూలం చౌదరి, కొట్టు కృష్ణమూర్తి, తమ్మరాఘవరెడ్డి, మాదల వెంకట్రామయ్య, చేబోలు వెంకటసుబ్రహ్మణ్యం, గోదావరి వెంకయ్య, కొణతం పిచ్చయ్య, కొండా లక్ష్మారెడ్డిగార్లు.

పమిడిముక్కల :- మైనేని పరశురామయ్య, మొవ్వా నాగేశ్వరరావు, గురివిందపల్లి నీలాంబరం, తుమ్మల వెంకటసుబ్బయ్య, మైనేని కమలయ్య, యేసుగధాటి కోటిసూర్యప్రకాశరావు, నరహరిశెట్టి వీరాస్వామి గార్లు.

ఆరుగొలను :- పత్తినపల్లి వెంకటేశ్వర్లు, కొండిపావులూరి వెంకట సుబ్బయ్య, గండి అప్పలస్వామి, వీరం ధర్మయ్య, అక్కినేని వెంకటేశ్వరరావు, మొవ్వా వెంకటేశ్వరరావు, నందూరు రామకృష్ణయ్య, లింగం వెంకటరత్నం, మండా వెంకటేశ్వరరావు గార్లు.

చోరగుడి :- పాటిబండ్ల రామకృష్ణారావు, వేమూరి గంగయ్య, వేమూరి వెంకటేశ్వర్లు, తోట సుబ్బయ్య, మణిమెల వెంకయ్య, అమిరెడ్డి రామమూర్తి గార్లు.

కాటూరు :- వల్లభినేని వెంకట సుబ్బారావు, కడియాల శేషనారాయణ, వెల్లంకి హనుమంతరావు, సూర్యదేవర వెంకట గోపాలయ్య గార్లు.

వదురుపావులూరు :- మహ్మద్ గాలబ్, కొండపావులూరి పెదవెంకటచలం, సూర్యదేవర వెంకటప్పారావు, బెజ్జం జ్ఞానందం, బొబ్బా శీతారామయ్య గార్లు.

అంపాపురం :- గూడపాటి వెంకటసుబ్బయ్య, మారు వల్లభరాయుడు, బెజవాడ వీరాస్వామి, కొక్కాని రామకృష్ణయ్య గార్లు.

కొండపానుబోలు :- గొట్టిపాటి వెంకట సుబ్బనారాయణ, బాయిన వెంకట సుబ్బారావు, కతారు అచ్చయ్య, ముప్పానేని నరసింహమూర్తి, మేడిబోయిన సుబ్బారావు గార్లు.

ఆకునూరు :- దావులూరు వెంకటేశ్వరశర్మ, దేవిరెడ్డి బోటిరెడ్డి, ఓగిరాల విశ్వేశ్వరరావు, కొక్కాని బ్రహ్మేశ్వరరావు, కొకునూరి రామారావు, పెలగపూడి నాగేశ్వరరావుగార్లు.

తేలప్రోలు :- తియ్యూరు పున్నారెడ్డి, బొమ్మారెడ్డి జగన్నాథరెడ్డి, నాగిరెడ్డి బాలిరెడ్డి, వింతా నాగభూషణరెడ్డి, పొన్నంపల్లి యేసుదాసు, వింతా సుబ్బారెడ్డి, కాగితం సుబ్బారెడ్డి, పంచకర్ల శ్రీనివాసరావు, వింతా మల్లికొమ్మన రెడ్డిగార్లు.

గన్నవరం :- జాస్తి వెంకటేశ్వరరావు, దుగ్గిరాల భాస్కరరావు, దొప్పలపూడి వెంకట సుబ్బారావుగార్లు.

కేసరపల్లి :- గద్దె వెంకటరత్నం, నెక్కలపూడి సూర్యనారాయణ, పెండ్యాల పూర్ణచంద్రరావుగార్లు.

పురుషోత్తమ పట్టణం :- అడుసుమిల్లి సీతారామయ్య, గూడవల్లి శోటిసూర్యప్రకాశరావు, మల్లంపాటి యంగయ్య, మంగలం దశరథరామయ్య గార్లు.

కౌనుమోలు :- అల్లూరి రాఘవయ్య, కోవెల తిరువంగళాచార్యులు, చిలమలశెట్టి కొటేశ్వరరావు, ప్రత్తిపాటి ఆదినారాయణ, యడ్లదేవరపు పాపన్న, కొమినేని నాగభూషణం, వెలగపూడి శేషయ్య గార్లు.

వీరపల్లి : సుంకర వెంకటేశ్వరరావు, పుప్పటూరి వెంకటాద్రి, లంకల వెంకటప్పయ్య, వెలగపూడి యేడుకొండలు, బగ్గా సుబ్బయ్య, మేడెం సుబ్బారావు, శింగవరపు చిన్నయ్య, వనబోయిన అర్జునరావు గురివిందపల్లి యిరిమియ్య, అందవోలు నాగభూషణం గార్లు.

హనుమంతపురం : రత్నం వీరరాఘవయ్య, మదాసు లక్ష్మయ్య, యార్లగడ్డ వీరబ్రహ్మం, పైడిముక్కల అబ్రహం, అనగాని పోతింరాజు, కొల్లిపర వెంకటేశ్వరరావు, మైనేని వెంకటేశ్వరరావు, పొరంకి రాఘవరాజు, యలమంచిలి సూర్యనారాయణ, ఆనెపల్లి నాగయ్య గార్లు.

పెనుమత్స : యలమంచిలి సూర్యనారాయణ, దండమూడి కమలనాభం, గుంటూరి కోటేశ్వరరావు, దోసపల్లి రాఘవయ్య, దండమూడి సర్వయ్య, దండమూడి గోపాలకృష్ణయ్య, యార్లగడ్డ కోటయ్య, యలమంచిలి చెన్నకేశవులు గార్లు.

మానికొండ : యడ్లపల్లి శ్రీకృష్ణయ్య, నూరెడ్డి సత్యనారాయణ, మట్టాజ్ఞానలోచనరావు, యడ్లపల్లి భీమేశ్వరరావుగార్లు.

పెల్లిపాడు : పల్లోతు వెంకటసుబ్బయ్య, బొమ్మారెడ్డి గోపిరెడ్డి, సూరపనేని నాగభూషణం, తలశిల రామకోటయ్య, తిరుమలశెట్టి విశ్వనాథం గార్లు.

కలపపాములు :- అనగాని శోభనాచలం, వెల్లంకి వీరరాఘవయ్య (తండ్రి సేతురామయ్య), ఆలపాటి కుటుంబరావు, వల్లంకి బసవరప్రసాదరావు (తండ్రి పూర్ణయ్య), వెల్లంకి పూర్ణచంద్రయ్య, పెందుర్తి వెంకటప్పయ్య, గూడవల్లి నాగభూషణం, కలపాల అజరయ్య, కలపాల పరశురామయ్య గార్లు.

పెదఆవుటపల్లి :- నండూరి సీతాపతి, కాట్రగడ్డ కుటుంబరావు, కొలుసు గోపాలుడు, నిమ్మగడ్డ రామారావు, మరదు సుబ్బారావు, షేక్ ఇబ్రహీం, కొలుసు రామస్వామి, మాగంటి వీరాస్వామి, పుట్టికోటయ్య, నిమ్మకూరి దయాశాలి గార్లు.

ఆర్తూరు :- కుదరవల్లి విశ్వేశ్వరరావు, తమ్మారెడ్డి వెంకటసుబ్బయ్య, పుట్టగుంట సీతారామయ్య, బింతిసుబ్బారెడ్డి, పజ్రాలనాగిరెడ్డి, పోతునూరు వెంకట్రామయ్య గార్లు.

చిన ఓగిరాల :- చొప్పరపు కృష్ణారావు, (తండ్రి శేషయ్య), చొప్పరపు వెంకయ్య, బండిపోలాతురావు, పాలడుగు వెంకటశివన్నారాయణరావు, రామినేని గోపాల కృష్ణయ్య గార్లు.

ఉయ్యూరు :- అబ్దుల్ అజీజ్, దాసరి మస్తాన్ రావు, కంతేటి వెంకటచలపతిరాజు, పెద్దప్రోలు వంకటచలం, చలసాని మల్లికార్జునరావు, యీడ్పుగంటి మోషే, పోలగాని రామలింగంగార్లు.

బుద్ధవరం :- ముక్కామల సుబ్బారావు, గూడవల్లి నర్సయ్య, ముక్కామ వెంకటరత్నం, గుర్రం వెంకటరత్నం గార్లు.

నూజివీడు తాలూకాలో ఎన్నికైనవారి జాబితా

ముక్కొల్లుపాడు : కోటగిరి వెంకట సూర్యప్రకాశరావు, వెల్లి నాగభూషణం, చెలికాని వెంకటసుబ్బారావు, కలగర సత్యనారాయణ, పర్వతనేని వెంకట సుబ్బయ్యగార్లు.

మీర్జాపురం : అక్కినేని వెంకటప్పారావు, పామర్తి వెంకయ్య, తాండ్ర జగన్నాథరావు, కొండిపావులూరి వెంకయ్య, కన్నింగంటి వెంకట్రామయ్య, గద్దె రామస్వామి, నువ్వుల వెంకటకృష్ణారెడ్డి, చెరుకూరి వెంకటేశ్వరరావు, కొండిపావులూరి వెంకయ్యగార్లు.

చింతలపల్లి : అన్నగాని కృష్ణమూర్తి, కోనేరు వీరభద్రరావు, పాండురు ధర్మలింగారావు, వాసిరెడ్డి వెంకటపతిరావు, సోగాని అప్పయ్యగార్లు.

ముసునూరు : కాజ సీతారామచౌదరి, దాసరి వెంకటసుబ్బయ్య, రేగుల ఆంజనేయులు, చలసాని నాగభూషణరావు, అక్కినేని ఆంజనేయులు, దేవినేని నాగభూషణంగార్లు.

రమణక్కపేట : వంకదారు మంగళాద్రి, రంగు సుబ్బయ్య, చిట్టూరు నాగయ్య, షేక్ మస్తాన్ సాహెబ్, మహదాస్యం భాగ్యకార్లు, నారుమల శ్రీరామమూర్తి, నందిపాముల జక్రయ్యగార్లు.

యీదర : ముసునూరు వెంకటేశ్వర్లు, దన్నపనేని నారాయణరావు, దన్నపనేని బుచ్చిరామారావు, బొమ్మిశెట్టి అప్పయ్య, గోగినేని సత్యనారాయణగార్లు.

పేలేరు :- గోగినేని వెంకట్రాద్రి, అలిశ్నేని రామశాస్త్రులు, ఇంటి ఆదాము, అలిశ్నేని శేషయ్య, మొవ్వా కొండయ్య, అడపా నారాయణరావు, ఎనమదల లక్ష్మీనారాయణ, ఎనమదల లక్ష్మయ్యగార్లు.

రాలిచెర్ల :- ఆకేపల్లి సీతారామయ్య కోడగిరి వెంకటశోభనాద్రి అప్పారావు, వల్లూరి పరదయ్య, బసవరాజు సీతారామశర్మ, లావు నాగయ్య, సూరపనేని సూర్యనారాయణ, అన్నే గోపాలరావు, సుంకవ అంజయ్యగార్లు.

బొద్దనపల్లి :- సూరెడ్డి సీతారామయ్య, నిమ్మసత్యనారాయణ, కడియాల వెంకటేశ్వరరావు, నిమ్మగడ్డ సీతారామయ్య, బొద్దనపల్లి గోపాలకృష్ణరామశోభనశర్మ, యలమర్తి ప్రకాశం, కొసరాజు రమణయ్య, నీలపాల వెంకటరత్నం, కోటగిరి విశ్వనాథరావు, ఆళ్ళ శ్రీరాములు గార్లు.

అడివి నెక్కలము :- మొక్కపాటి వెంకట్రామయ్య, సోడిశెట్టి బుల్లి వెంకయ్య, ముప్పానేని కృష్ణమూర్తి, నాదెళ్ళ సత్యనారాయణ, సోడిశెట్టి కోటయ్యగార్లు.

గొల్లపల్లి :- బండి వెంకటేశ్వర్లు, గోగినేని భద్రాచల సీతారామయ్య, పాతూరి నర్సయ్య, అద్దేపల్లి వెంకటేశ్వరరావు, పోబకంపల్లి కృష్ణారావు, పలిగాని వెంకటస్వామి, శ్రీమతి తిరుమల పల్లెర్ల మూడి శ్రీనివాస వరదాచార్లు, పర్వతినేని వెంకటరత్నంగార్లు.

పల్లెర్ల మూడి : ఉప్పలపాటి రామయ్య, కత్తుల సుబ్బారావు, రాపర్ల వెంకటప్పయ్య, దావులూరి సుబ్బారావు, మేడేపూడి సుబ్బారావు, దావులూరి లక్ష్మీనారాయణ, గూడపల్లి నాగభూషణంగార్లు.

పోతురెడ్డిపల్లి : వీరమాదనేని సాంబమూర్తి, వేములపల్లి వెంకటరత్నం, యాదల రామారావు, అక్కినేని ఆంజనేయులు, అక్కినేని వెంకట్రామయ్య, అక్కినేని అమ్మితరామయ్య, గారపాటి జయరామారావు, పామర్తి పంగిడయ్యగార్లు.

నూరవరం : మాచినేని రామారావు, కోగంటి వెంకటేశ్వరరావు, చాపరాల పిచ్చయ్య, అడ్డుమిల్లి వెంకటేశ్వరరావు, అన్నే గోపాలకృష్ణయ్య, ఘంటా కన్నయ్య, టంకల పోలయ్య, మూడెళ్ళ అప్పలస్వామిగార్లు.

ఆగిరిపల్లి, గోపవరం పంచాయతీల ఎన్నికలు ఆపివేయబడినవి.

విజయవాడ పట్నం

విజయవాడపట్టణ కాంగ్రెసు ప్రాథమిక పంచాయతీలకు యీదిగువ అభ్యర్థులు ఆయా పంచాయితీల నుంచి ఎన్నిక అయారు.

8 వ పంచాయతీ :- పచ్చిపులుసు వెంకటసుబ్బారావు, బయన వీరరాఘవరావు, చింతా సర్వారావు, గుంటూరు వెంకట్రావు, కందుపిళ్ళ రాములు, రాయనరాములు, భధూత్ మక్ సరసింగ్ జీ, బైపిళ్ళ నారాయణరావు గార్లు.

4 వ పంచాయతీ :- తమ్మిన ముత్యాలు, లంకె నాగభూషణం, కేశిరెడ్డి సూర్యనారాయణ, ముదిలికనక సింహాచలం, గొల్లపల్లి కోటయ్య, షేక్ హమీద్, ముసురు కొండెలు, గుంతపురామన్న గార్లు.

11 వ పంచాయతీ :- ఆకులరాములు, చలసాని రఘునాథరావు, కంది అప్పలస్వామి, పాలబలస దేవపాంన్య, పెల్లాన లక్ష్మణరావు, పూనూరు శామ్యుయేలు గార్లు.

13 వ పంచాయతీ :- వంక నూరిశాస్త్రి, మారం కనకయ్య, కొనకళ్ళ బ్రహ్మయ్య, సీతంరాజు సీతారామన్న గార్లు.

14 వ పంచాయతీ :- మహమ్మద్ యాసీను, వల్లభినేని అప్పనరావు, త్రిపురనేని అప్పలస్వామి, పర్వతం వెంకటేశ్వరరావు, పి. గురుస్వామి. టి. బి. పి. రామచంద్రరావు; విష్ణుభొట్ల రామకృష్ణసోమయాజులు గార్లు.

15 వ పంచాయతీ :- డి. వి. యల్. నరసింహారావు, గొట్టిపాటి సూర్యనారాయణ, కొల్లిశెట్టి హనుమయ్య, వడ్లపూడి నాగేశ్వరరావు, కొమారపు వీరాస్వామి, విశ్వనాథ సోమశంకరశాస్త్రి, నుల్లెల శ్రీరామమూర్తి గార్లు.

16 వ పంచాయతీ :- కొత్రగడ్డ పిచ్చయ్య, అబ్బూరి లక్ష్మీనరసింహశర్మ, తెంటు నరయ్య, షేక్ హుస్సేనుసాహెబ్, గడ్డము జోనాతన్, పరసయిస్సాకు, జమ్ములమర్రు, వాలకంటిపేటురు, జిల్లా దేవదత్తం, తాళ్లూరిశివారి దాసుగార్లు.

8 వ పంచాయతీ :- షేక్ అహమ్మద్ సాహెబ్, కంచుమిళ్లే పద్మనాభం, చుండూరు సీతారామయ్యగార్లు.

10 వ పంచాయతీ :- రాపర్ల నరసింహారావు, పింగళి పానకాలరావు, సన్నిధానం కృష్ణమూర్తి, దమ్మాలపాటి రామారావు, పెనుమత్స పట్టాభిరామరాజు, కొకర్ల పూడి సుబ్బరాజు, గొట్టుముక్కుల సూర్యనారాయణరాజు, డిట్లకవి వెంకటరామాంజనేయులు, నండూరు వెంకట్రావు, తాడంకి సంబేవరావు గార్లు.

12 గురు విద్రోహుల మరణం

వరంగల్ జిల్లాలో పోలీసులకు దుండగులకు జరిగిన ఘర్షణలఫలితం

సికింద్రాబాదు, జులై 23 వరంగల్ జిల్లా, పాల్వంచ తాలూకాలో సాయుధ విద్రోహులతో జరిగిన పోరాటంలో పోలీసులు 8 నుంది విద్రోహులను హతమార్చారు.

ఇల్లెందుతాలూకా కొప్పలబంజరు సాహిబ్ కొండల్లో మరొక పోరాట సందర్భంలో పోలీసులు ఇద్దరు విద్రోహులను చంపారు

పెంగడప అడవిలో మరొక ఇద్దరి నిదే విధంగా పోలీసులు వధించారు.

'పశ్చిమ జర్మనీపై దాడి జరిగితే,'

అమెరికా హైకమిషనర్ ప్రకటన

ఫ్రాంక్‌ఫర్టు, జులై 22 పశ్చిమ జర్మనీ మీద దాడిజరిగితే, దానిని ప్రతిఘటించడానికి జర్మనీ సైన్యాలను ఉపయోగిస్తారా లేక అమెరికన్ సైన్యాలే పోరాటం అంతా జరుపుతాయా అని అమెరికా నేషనల్ బ్రాడ్కాస్టింగ్ కంపెనీ ప్రతినిధి జర్మనీలోని అమెరికన్ హైకమిషనరు జె మాక్లాయ్‌ని ప్రశ్నించగా ఆయన ఇలా సమాధానమిచ్చాడు: "జర్మనీలో సైనికదళాలను మేము నిర్మించటంలేదు. కాని ఒకవేళ యుద్ధంవచ్చి స్వతంత్రతకై జర్మన్లు యుద్ధంలో పాల్గొంటామని ముంద

సంపాదకలేఖలు

"యమ్మిగనూరుబోర్డు హైస్కూలు"

ఆర్యా, స్థానికబోర్డు హైస్కూలు తెరచి ఒకనెల అయింది. ప్రతిసంవత్సరం ఎల్. టి. టీచర్లు లేక బాలురు నానాయిబ్బంది పడుచున్నారు. నాలుగు అయిదు సంవత్సరములనుండి లెక్కలు, సైన్సు, ఉపాధ్యాయులు లేరు. కావున జిల్లాబోర్డువారు వెంటనే ఎల్. టి. టీచర్ల నియామకం జరుపవలెనని కోరుచున్నాను.

యమ్మిగనూరు : 'ఒక పౌరుడు.'

రంగు అద్దకంవారికి ఖాదీగుడ్డ

ఆర్యా, గుడ్డలపై కంట్రోలు పెట్టినప్పటి నుంచి ఈ గ్రామంలో రంగు అద్దకం వృత్తి చేయువారికి సైనుగుడ్డలదొరకక అనంతపురం జిల్లా టెక్స్‌టైల్ అధికారులు అలాట్ చేయుచున్నారు. ఈ సైను ధర యెక్కువగా వుండుటవల్ల అద్దకమునకు గిట్టదనీ, ఖాదీ గుడ్డ చౌకధరలో వున్నందున దానిని సరఫరా చేయుమనీ టెక్స్‌టైల్ అధికారులకు విన్నవించుకున్నప్పటికి ప్రయోజనం లేకున్నది.

కాన అనంతపురం జిల్లాకలెక్టర్ గారు ఈపరిస్థితులను గ్రహించి ఖాదీగుడ్డ సరఫరా ఏర్పాటు చేయాలని కోరుచున్నాను.

పామిడి, టి. జి. రమణారావు.

కేంద్ర సంగీత కళాశాల

ఆర్యా, మద్రాసులో కేంద్రసంగీతకళాశాల ఒకటి స్థాపించినారు. ఆ కళాశాలలో చెన్నరాజ్యంలోని అన్ని విశ్వవిద్యాలయములకుతగిన స్థానములు ఇచ్చిరి గాని ఆంధ్రవిశ్వకళాపరిషత్తుకి వారికి ఇవ్వక పోవటానికి కారణము ఏమిటో తెలియటములేదు. కాబట్టి వెంటనే ప్రభుత్వమువారు కేంద్ర సంగీతకళాశాలలో ఆంధ్రవిశ్వకళా పరిషత్తుకి తగిన స్థానము ఇప్పించగలరని కోరుచున్నాను.

విజయవాడ: వడ్లమూడి బలరామమూర్తి

తినరాని బియ్యం

ఆర్యా, షుమారు రెండు నెలల నుండి ఈ వూరి బియ్యంరేషను షాపులలో చెరి సగం మట్టితో కలసి వున్న బియ్యమును అమ్ముచున్నారు. పైగా బియ్యం దుర్వాసనపడులు. నానా అవస్థలూ పడుతూ వున్నారు. అధికారులు తినడానికి యోగ్యమైన బియ్యం సప్లయి చేయించడం అత్యగత్యం.

నూజివీడు: టి. కె, విశ్వనాథం.

రేడియో

జులై 25 మంగళవారం

విజయవాడ

7 వార్తలు; 7.15 ఎన్. జి. కిట్టప్ప (రి) 7.30 శకుంతలా అనందరావు; 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా; 8-30 పురాణం పురుషోత్తమశాస్త్రి; 12-30 మిడిల్ స్కూళ్ళకు; 1-50 వార్తలు; 2 సితార్: నిలయ విద్యాంసుడు; 2-15 హైస్కూళ్ళకు. 2-45 ఎ పలె. 4 ఎలిమెంటరీ పాఠశాలలకు. 5-30 ఎ పలె. 6-20 సాయం సంగీతము (రి). 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7 వార్తలు; 7-15 గ్రామస్థులకార్యక్రమం; 7-30 చిత్రవాణి (రి) 7-45 లయభా; 8 పాండవోద్యోగ విజయములు: తిరుపతి వెంకటకవుల రచనకు రేడియో అనుకరణ; 9-15 యూనివర్శిటీలకు; 9-30 గుంటుపల్లి రామమూర్తి.

మద్రాసు (ఎ)

7 స్వాగతము. 7-30 టి. కె. రంగనాథన్ 8-15 ఉదయం సంగీతము (రి). 8-30 బి పలె. 1 బి పలె. 1-50 సినిమారికార్డులు. 2-10 బి పలె. 2-45 కదంబము. 5-30 తిరునల్లూర్ వీరరాఘవన్ పయోలిన్. 6-20 పూనా ఎన్. రాజగోపాలన్. 7 గీతమంజరి (రి). 7-45 డి కె. పట్టమ్మాళ్. 9-30 బి పలె. 10 వాద్య సంగీతము (రి).

మద్రాసు (బి)

7 వా॥ 7-15 వైకం సరస్వతి (రి). 7-30 ఎ పలె. 8-30 ఎన్. త్రిపురసుందరి. 12 కార్మికుల కార్యక్రమం. 12-30 మిడిల్ స్కూళ్ళకు. 1 మహిళా మండలి. 1-40 సినిమారికార్డులు. 1-50 వా॥ 2 సారంగి. నిలయవిద్వాంసుడు. 2-15 హైస్కూళ్ళకు. 2-45 ఎ పలె. 4 ఎలిమెంటరీ పాఠశాలలకు. 5-30 ఎ పలె. 6-20 సాయం సంగీతము (రి). 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7 వా॥ 7-15 గ్రామస్థులకార్యక్రమం. 7-30 తోళ్ళ పరిశ్రమ. ముడిపదార్థములు-నాణెం రామలింగేశ్వరరావు ప్రసంగము. 7-45 ఎ పలె. 9-30 చెంబై నారాయణన్. 10 ఎ పలె.

హైద్రాబాద్

7 వా॥ 7-15 కె. శంకరశాస్త్రి. 8-15 కె. శంకరశాస్త్రి 8-30 ఖ్యాల్ అసావరి, ఠుమ్రి భైరవి యశోదాబాయి. 9-15 దాద్రా, ఘజల్ కౌసీజ్ ఫాతిమా. 12-30 హిస్కియా (రి). 1 కోరస్ (రి) రాగమంజరి (రి). 1-40 జంత్రవాద్యోత్సవం (రి). 1-50 వా॥ 5 బాలవినోదం. 6-20 దాద్రా, ఘజల్ కౌసీజ్ ఫాతిమా. 6-30 దాద్రా యశోదాబాయి. 6-45 గ్రామసీమ. 7 వా॥ 7-15 గ్రామసీమ. 8-15 ప్రపంచ జనాభా [illegible] 9 [illegible] ఎన్. త్రివేణి [illegible] వా॥ 8-40 [illegible] ఫాతిమా. 8-50 [illegible] 9-30 [illegible] కె. కె. [illegible] 10 ఖ్యాల్ [illegible] యశోదాబాయి.

గుంటూరు జిల్లాలో కలరా స్థితి

377 మందికి సోకి 177 మంది మరణం

గుంటూరు, జులై 18: ఈనెల 15 తో అంతమైనవారములో ఈజిల్లాలోని 38 గ్రామములలో కలరా వుండెను. ఇప్పటికి 377 మందికి సోకి 177 మంది మరణించారు. అద్దంకి రేంజిలోని 13 గ్రామములలో 91 మందికి సోకి 46 మంది, నరసరావుపేట రేంజిలోని 2 గ్రామములలో 13 మందికిసోకి 6 గురు, మాచర్ల రేంజిలోని 3 గ్రామములలో 90 మందికి సోకి 55 మంది, సత్తెనపల్లి రేంజిలోని 2 గ్రామములలో 17 మందికి సోకి 10 మంది, వినుకొండ రేంజిలోని 18 గ్రామములలో 166 మందికిసోకి 60 మంది మరణించారు. ఇప్పటికి అద్దంకి రేంజిలో 8268 మందికి, నరసరావుపేట రేంజిలో 1175 మందికి, మాచర్ల రేంజిలో 6156 మందికి, సత్తెనపల్లి రేంజిలో 1368 మందికి వినుకొండ రేంజిలో 5833 మందికి కలరా నివారణకు యింజక్షనులు చేశారు. జిల్లామొత్తంమీద 22,800 మందికిపైగా యింజక్షనులు చేశారు. చెన్నరాజ్య ఆరోగ్యశాఖ అసిస్టెంటు డైరెక్టరు కె. పి. థామస్ జిల్లా ఆరోగ్యశాఖాధికారి కెప్టెన్ గోఖేల్ గార్లు ఈ ప్రాంతములో మకాముచేసి నివారణ కార్యక్రమము స్వయముగా తెలిఖీచేస్తున్నారు. ఈ పనికై అదనపు సిబ్బందిని నియమించి పరిస్థితిని అదుపులోకి తీసుకొనివచ్చుటకు తీవ్ర కృషి జరుగుతున్నది. (స్వ. వి.)

ఉద్యోగుల కమ్యూనిస్టు ప్రచారం

సజ్జావారిపాలెంలో ఇద్దరి అరెస్టు

రేపల్లె, జులై 19: మలేరియా ఫీల్డు అసిస్టెంటు దాసరి రామారావు (నారాకోడూరు), జిల్లాబోర్డు స్కూలు ఉపాధ్యాయుడు చల్లగాలి గోపాలరాజు (కంతేరు)లను, ఈ తాలూకా సజ్జావారిపాలెంలో కమ్యూనిస్టు ప్రచారము చేస్తున్నారని స్థానిక పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు పి. శేషగిరిరావుగారు అరెస్టు చేశారు. వారి వద్ద కొంత కమ్యూనిస్టు సారస్వతముకూడా పట్టుబడినట్లు తెలిసింది.

డుక్కు రాఫులు అను అతనికి, సారాయి కలిగివున్నందుకు, స్థానిక సబ్ మేజస్ట్రేటుగారు 4 మాసములు కఠినశిక్ష విధించినారు. (స్వ. వి.)

సోంపేట తాలూకా హరిజన సమావేశం

జులై 26 నుండి సత్యాగ్రహం చేయాలని నిర్ణయం

సోంపేట, జులై 21: సోంపేటతాలూకా హరిజనులు నిన్న సోంపేటలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు కొత్తపల్లి పున్నయ్యగారి అధ్యక్షతను సమావేశమయ్యారు. తాము చెయ్యదలచిన సత్యాగ్రహం, దాని ఆచరణ పద్ధతినిగూర్చి వారు చర్చించారు.

సత్యాగ్రహ దినంలోగా ప్రభుత్వం కలగజేసుకుని, హరిజనులకు న్యాయం కలుగజేయగలదని పున్నయ్యగారు తమ విశ్వాసం వెల్లడిస్తూ, ఆవిధంగా ప్రభుత్వం కలగజేసుకొనకపోతే సత్యాగ్రహానికి సిద్ధంగా ఉండాలని ఆయన హరిజనుల నుద్బోధించారు.

సత్యాగ్రహానికి వలంటీర్లను తయారు చెయ్యటానికై ఒక సబ్‌కమిటీ నేర్పరిచారనీ, 150 మంది సత్యాగ్రహానికి పేర్లిచ్చారని, సత్యాగ్రహం జులై 26 న కొత్తపల్లి పున్నయ్యగారి నిరాహారదీక్షతో ప్రారంభం నిశ్చయింపబడిందనీ జిల్లా హరిజన క్షేమ సంఘ సభ్యుడు కె. నరసయ్యగారు వ్రాశారు.

ఫ్రెంచి ఇండియా భవిష్యత్తు

ఫ్రాన్సు అధ్యక్షునితో సి ఆర్. శ్రీనివాసన్ చర్చ

పారిస్, జులై 22: అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ అధ్యక్షుడు శ్రీ సి. ఆర్. శ్రీనివాసన్, ఇండియాలో ఫ్రెంచి భూభాగాల భవిష్యత్తు విషయమై ఫ్రెంచి విదేశాంగమంత్రి రాబర్ట్ షూమన్‌తోనూ, అసోసియేటెడ్ స్టేట్స్ శాఖామంత్రితోనూ చర్చించాడు. శ్రీ శ్రీనివాసన్ ఫ్రెంచి రిపబ్లిక్ అధ్యక్షుడైన విన్సెంట్ ఆరియల్‌ను గూడా సందర్శించాడు.

సి. ఆర్. శ్రీనివాసన్ మూడు రోజులుగా పారిస్‌లో ఉన్నాడు. యివాళే యాయన బొంబాయికి బయలుదేరాడు. పారిస్‌లోని భారత రాయబారి శ్రీనివాసన్‌కు విందు యిచ్చాడు.

చక్కెర దిగుమతి

మదరాసు రాష్ట్రమునకు ఆగస్టు నెలలో బరు మాసములందు చక్కెర దిగుమతి [illegible] ఇండియా ప్రభుత్వంవారు తెగించిరి. మీ నెలకు పూర్వం మాదు నెలలకు 21800 ట. యిచ్చియుండు, యీ నెలకు నెలలకు 13,294 ట. పంపెదరు. అయినా, నిలవ పరుపరుచు చేస్తే ప్రజలకు పంపకంచి వాపం లో మార్పుండదని అధికారులు తెల్పుచున్నారు.

రాష్ట్రవార్తలు

గుంటూరు

యిండియన్ టుబాకో ఎసోసియేషన్ స్థానికశాఖ సర్వసభ్య సమావేశములో ఈ క్రింది నూతన కార్యవర్గము ఎన్నిక అయింది. అధ్యక్షుడు యమ్. వి. రమణయ్య, కార్యదర్శి కొనకళ్ల సత్యనారాయణ, శోధికారి కింజీ. (గోల్డెన్‌టుబాకో కంపెనీవారు)

"డై లెక్ట్రికల్ స్పిరిచుయలిస్టు" అను కొత్త ఇంగ్లీషు మాసపత్రికకు సంపాదకుడు, పబ్లిషరు, ప్రింటరుగా యస్. యస్. రామారావుగారు డిక్లరేషన్ పొందారు. ఈక్రొత్త మాసపత్రిక 1 వ ఆగస్టు నుండి గుంటూరు నుండి వెలువడుతుంది.

వరంగల్లు

ఆంధ్రరాష్ట్ర హిందీప్రచారసంఘంవారి క్కడి రామన్న పేటలోనడుపుచున్న హిందీ విశారదా విద్యాలయంలో 16 న డాక్టరు వి. రామమోహనరావుగారి అధ్యక్షతను 'మానవుని జీవనములో పరిశ్రమల ప్రాధాన్యం' గురించి విద్యార్థులు ఉపన్యాసములు చేశారు.

చీరాల

స్థానిక ప్రొహిబిషన్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ యీవూరి మెడికల్‌స్టోర్స్‌ను నిన్న సోదాచేసి పర్మిట్ లేని 5 గాలన్ల ద్రాక్షమాల్టును స్వాధీనముచేసుకొన్నారు. స్టోర్స్ మేనేజరుమీద కేసు పెట్టారు.

కందుకూరు

స్థానిక లోక్ అండ్ సేలు సొసైటికి బత్తెపు పెరుమాళ్లునాయుడు (ఎం. ఎల్. ఏ.) అక్కరాజు లక్ష్మీనరసింహం (కదుకూరు) కాకర్ల పూడి గోపాలకృష్ణంరాజు (భీమవరం) గాదిరాజు సింహాద్రిరావు(కొండముడుసుపాలెం) తోకల సుబ్బయ్య (మోపాడు) గార్లు డైరెక్టర్లుగా ఎన్నిక అయారు.

మదనపల్లి

కోటిరెడ్డి పల్లెలో బోర్డు ఎలిమెంటరీ పాఠశాల స్థాపన జరిగింది. సి. రామిరెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపారు. యం. వి. పాపన్న గుప్తగారి అధ్యక్షతను జరిగిన సభలో జిల్లాబోర్డు మెంబరు సి. దాస్‌గారు జిల్లాబోర్డువారు ఈ సంవత్సరం 13 వున్నత పాఠశాలలును, 31 ఎలిమెంటరీ పాఠశాలలును స్థాపించారని తెలియచేశారు. పాఠశాలభవనం ఈ గ్రామ స్వంతదారులు వెంకటరెడ్డిగారు వుచితముగా కట్టించారు. ఆర్. పార్వతమ్మగారి వందనములతో సభముగిసింది.

మదనపల్లి మహిళాసమాజం 8 వ వార్షికోత్సవము మొన్న ఆర్. సుశీలాదేవిగారి అధ్యక్షతను జరిగింది. కార్యదర్శిని వసంతలక్ష్మి, నివేదికను చదివారు. క్రొత్త సంవత్సరమునకు కె. సుందరాబాయమ్మగారిని అధ్యక్షురాలుగాను, వసంతలక్ష్మిగారిని కార్యదర్శినిగా ఎన్నుకొన్నారు. (స్వ. వి.)

కృష్ణ రాజసాగర్ తిరిగి మామూలుగా నీటిసప్లయి

బెంగుళూరు, జులై 22: ఈ మధ్యనీరు లేక ఎండిపోయినట్లు కనిపించిన కృష్ణరాజ సాగర్ రిజర్వాయరులో తిరిగిఇప్పుడు నీరు మామూలుమట్టానికి నిండుకొనివుంది, దీనికి కారణం కావేరీమైదానంలో సుష్టువర్షాలు పడడమే. ఆగస్టునాటికి ఈ రిజర్వాయరులో నీటిమట్టం 124 అడుగులదాకా వుండవచ్చునని మైసూరు ఆహారమంత్రి వెల్లడి చేసారు. నిరుడు నీటిమట్టంకన్నా ఇది 9 అడుగులు ఎక్కువ.

ఉత్తరవిశాఖ ముఖ్యపట్నం

మదరాసు, జులై 21: రెవిన్యూ మంత్రి గౌ॥ సీతారామరెడ్డిగారు ఉత్తర విశాఖజిల్లా ముఖ్యపట్నం స్థలనిర్ణయం కొద్ది రోజులలోనే చేయనున్నామని మా విలేఖరి ప్రశ్నింపగా తెలిపిరి.

శ్రీకాకుళం, చింతాడ మున్నగు స్థలములన్నియు చూడడమయినదనియు బొత్తిగా ఎట్టి సదుపాయాలులేని చోట్లగూడ కొందరు సూచించుట వింతగ నున్నదనియు, తమ అభిప్రాయం తెలిపిరి. ముఖ్యపట్నం ఏదో ప్రకటించగానే, కార్యాలయాలు స్థాపించుటకు తగు ఏర్పాట్లు జరుగగలవనిరి.

ప్రభుత్వంవారు శ్రీకాకుళం నగరాన్నే ముఖ్యపట్నంగా చేయుదలచినట్లు వెంకట్రావుగారు మంత్రిగా నున్నపుడు తెలిపియుండిరి. ఇపుడా మాటను ఉపసంహరించుకొని, ఆర్థిక ప్రతిబంధకాల పేరిట విభజన కార్యం వేసుకెళ్లుదురేమోననియు, అంగుకే అవసరం లేకపోయినా ముఖ్యపట్నంగూర్చి పునర్విచారణ చేయుచున్నారనియు శ్రీకాకుళంలో అభిజ్ఞవర్గాల వారనుకుంటున్నారు.

మదరాసు ట్రాంకంపెనీ సంఘం ఉపాధ్యక్షుడు రహీం, మరి 14 గురును 27-6-49 తేదీ అక్రమంగా సమ్మెకట్టిరను కారణమున 7 వ రాజధానీ మేజస్ట్రేటుగారు చెరి రూ 10 జరిమానా విధించిరి.

ట్రాంకంపెనీలకు ఇండస్ట్రియలు ట్రిబ్యునలు విచారించుచుండగా వీరు అభేదిషయమయి సమ్మెచేయుట న్యాయవిరుద్ధమని ఇండస్ట్రియలు డిస్పూట్సుటంటం 26 వ సెక్షనుప్రకారం శిక్షవిధించిరి.

కదిరి

గవర్నరుగారు హిందూపురము వచ్చినప్పుడు రాష్ట్రక్షేమనిధికిగాను వారికి అందచేయడానికి ఈ తాలూకా సప్లయి ఆఫీసర్ ఎ. వెంకటరత్నంగారు తాలూకాలో రు 4000 వసూలుచేశారు.

ఒంగోలు

సంగీతవిద్వాన్ ధేనువకొండ సుబ్బారావుగారి సరస్వతీ నికేతన సహాయార్థం ఈనెల 14 మొదలు 18 వరకు గానసభలు జరిగినవి. ఆంధ్రదేశమందు ప్రఖ్యాతిగాంచిన విద్వాంసులు యీ సభలో పాల్గొన్నారు. ధేనువకొండ చిన్నయ్యగారి వర్ధంతి వుత్సవములు కూడ జరిగినవి.

ఈ నికేతనమునందు విద్యార్థులకు వుచితంగా గాన,వాద్య,నాట్యకళలయందుతర్ఫీదు ఇస్తున్నారు. సుమారు 50 మంది బాలబాలికలు ఉన్నారు. దీనికి ప్రజల సహకారము అవసరమనీ, సుబ్బారావుగారు విజ్ఞప్తి చేశారు.

చిత్తూరు

రామకృష్ణరాజుపేట సమీపములోని శ్రీ కాళికాపురం గ్రామస్థుడు గోవిందరాజ మొదలియార్ పై లైసెన్సులేకనే మిల్లుబట్టలు అమ్ముతున్నందుకు పెట్టిన కేసును జిల్లామేజిస్ట్రేటుగారు విచారించి నిన్న ముద్దాయికి రూ. 200/- లు జుల్మానా విధించారు.

తాడేపల్లిగూడెం

మద్యనిషేధమంత్రి నీలం సంజీవరెడ్డిగారు అల్లూరి సత్యనారాయణరాజు (యం. యల్. ఏ.), నడింపల్లి తిరుపతిరాజు, జిల్లాకలెక్టరు, భీమవరం డిప్యూటీ కలెక్టరు, జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసర్లతో భీమవరంనుంచి ఈ సాయంత్రం ఇక్కడికి వచ్చారు. రహదారి బంగాళాలో కొద్దినేపు జిల్లా అధికారులతో సంప్రతించారు. తర్వాత మంచాల గెరట్రాజుగారు యేర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు.

మంత్రిగారికి పిడ్కోలు యిచ్చుటకు స్థానిక రెవిన్యూ, పోలీసు, వుద్యోగులు, తాలూకాకాంగ్రెసు అధ్యక్షుడు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి తదితరులు స్టేషనుకు వెళ్లారు. సంజీవరెడ్డిగారు ప్రయాణంచేసే మెయిలులోనే, విజయవాడ జిల్లా పర్యటన పూర్తిచేసుకొని తిరిగివచ్చుచున్న రెవిన్యూ మంత్రి సీతారామరెడ్డిగారు వున్నారు. జేతిరెడ్డి సత్యనారాయణరెడ్డిగారు రెవిన్యూ మంత్రిగారికి పుష్పమాలలు వేశారు. అల్లూరి సత్యనారాయణరాజు, తిరుపతిరాజుగార్లు రెవిన్యూమంత్రిగారితో మాట్లాడారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఎమ్, ఎస్‌సి. డిగ్రీ ఫలితాలు

వాల్తేరు, జులై 20: 1950 జూన్‌లో జరిగిన ఎమ్. ఎస్. సి. కెమికల్ టెక్నాలజీ పరీక్షలో ఈ క్రింది నెంబర్ల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు.

ఫస్టుక్లాసు: 438 439 440 441 444 445 447.

సెకండుక్లాసు: 443 446 448.

442 నంబరు ఫలితము త్వరలో ప్రకటింపబడుతుంది.

ధాన్య సేకరణ తగ్గుట

మదరాసు రాష్ట్రమునందు గత వారం ధాన్య సేకరణ 1961 టన్నులు తగ్గినది. ప. గోదావరిజిల్లాతో విపరీతంగా తగ్గినది. అంతకు ముందువారం 3534 ట. సేకరింపబడెను. ఈ వారం 1902 ట. రాష్ట్రమొత్తంపై 1,43,532 ట. గలదు. అంతకు ముందువారం 158580 ట. ఉండెను. మదరాసు నగరంలో జులై 20 తే. 11244 ట. ఉప్పుడు బియ్యం, 7569 ట. పచ్చి బియ్యం ఉండెను. ఇది 36 రోజులకు సరిపోవును.

జిల్లావారీగా యీ దిగువరీతి సేకరణ జరిగెను. పక్క తెలిపిన సంఖ్యలు అటుక్రింద వారంవి:-

తూ. గోదావరి 11464 (199) గుంటూరు 545 (482) కృష్ణ 218 (439) మధుర 219 (220) నెల్లూరు 522 (648) చ. ఆర్కాటు 296 (291) తంజావూరు 871 (939) తిరుచి 517 (732) ప. గోదావరి 1902 (3534) చంగల్పట్టు 8 (16) కర్నూలు 80 (25) మలబారు 176 (267)

బస్సు సర్వీసులు

ప్రయాణీకులకు సౌకర్యాలు

ఆర్. ఆర్. దళవాయిగారు, మదరాసు బస్సు ప్యాసింజరుల సంఘం అధ్యక్షులు ప్రభుత్వంవారు బస్సు వ్యాపారంలో లాభాలకు పరిమితి యేర్పరచుకొని, మిగిలినదంతా ప్రయాణీకులకు సౌకర్యాలకు వెచ్చించాలని, విలేఖరుల సభలో సూచించిరి. బస్సులు టయిము ప్రకారం పైళ్లవలె నడుచుటకన్న, అవసరమయినపుడల్లా బయలుదేరుచుండాలనియు, సంఖ్య యెక్కువ చేయాలనియు సూచించిరి.

హైద్రాబాద్ బారిస్టర్‌పై కోర్టుధిక్కారపు కేసు

బారిస్టర్ ప్రకటన ముద్రణనేరం: 5 గురు సంపాదకులపై కేసు

హైద్రాబాదు, జులై 22: బారిస్టరు మీర్ అక్బర్ అలీఖాన్‌పైన, మరి 5 గురు స్థానిక పత్రికా సంపాదకులపైన మోపబడిన 'కోర్టుధిక్కారకేసు' నేడు ప్రత్యేక న్యాయస్థానం ఎదుట విచారణకు వచ్చింది.

హైదరాబాదు కోర్టుధిక్కారపు చట్టం ప్రకారం కేసును విచారించటానికి గాని, దానిని గుర్తించటానికి గాని ప్రత్యేక న్యాయస్థానానికి అధికారంలేదని డిఫెన్సు న్యాయవాది వాదించారు.

కేసును వినటానికి అధికారం లేకపోయిన ప్రత్యేక న్యాయస్థానం దానిని గుర్తించవచ్చునని, పై విచారణకు హైకోర్టుకు పంపవచ్చునని స్వాభిప్రాయముగా అడ్వొకేట్-జనరల్ రాజారామ అయ్యర్ చెప్పారు.

చట్టంప్రకారం హైకోర్టు కొక్కదానికే అధికారమున్నదా, లేక ప్రత్యేక న్యాయస్థానానికి కూడ కేసునువినే అధికారం, గుర్తించి హైకోర్టుకు పంపే అధికారం ఉన్నదా? అని న్యాయస్థానాధ్యక్షుడు జె. ఎ. పింటో అడ్వొకేట్-జనరల్‌ను అడిగారు.

కేసులోని న్యాయవిషయక అంశాలను పరిశీలించటానికి అడ్వొకేటు జనరల్‌కు గడువుగా కేసును జులై 29 కి వాయిదా వేశారు.

లాయికాలీ మంత్రివర్గం విచారణకేసులో ఒక ముద్దాయి—"బారిస్టరు మీర్ అక్బర్ అలీఖాన్ చేసిన ప్రకటనకు, అది 5 స్థానిక వార్తాపత్రికలలో ప్రకటింపబడినందుకు" అసమ్మతి తెలుపుతూ, ఒక పిటీషన్‌ను ప్రత్యేక న్యాయస్థానంలో దాఖలుచేశాడు.

మీర్ అక్బరలీఖాన్ తన ప్రకటనలో "ముద్దాయిలు నేరం ఒప్పుకోవా" లని వ్రాశారు.

1951 లో గాన్యూస్ ప్రింటు స్వయం సమృద్ధి

భారత పరిశ్రమల శాఖ కార్యదర్శి వివరణ

సికింద్రాబాదు, జులై 22: 1951 వ సంవత్సరానికల్లా భారతదేశం న్యూస్ ప్రింటు అవసరాలలో స్వయం సమృద్ధి మవుతుందని భారత పరిశ్రమలు, సప్లయి శాఖా కార్యదర్శి ఎస్. ఎ. వెంకటరామన్ నేడిక్కడ చెప్పారు. హైదరాబాదులోని సిర్పూర్ పేపరుమిల్సు త్వరలో పనిచేయ మొదలిడుతుందని ఆయన చెప్పారు.

కొరియా యుద్ధం ప్రారంభమైనతర్వాత న్యూస్ ప్రింటు ధరలు పెరగటాన్ని గురించి చెబుతూ, ప్రభుత్వ కఠిన చర్యలు తీసుకోగలదని కూడా ఆయన అన్నారు.

వెంకట్రామన్ ఇక్కడ ఉన్న మూడు రోజుల్లోనూ, ఎమ్. కె. వెల్లోడి, ఆర్థిక మంత్రి సి. వి. ఎస్. రావు గార్లతో హైదరాబాదు సంస్థానంలో ప్రభుత్వపు కంట్రోలు క్రిందనున్న కొన్ని పారిశ్రామిక సంస్థల భవిష్యత్తు విషయమై సంప్రదించారు.

సింగరేణి బొగ్గు గనికి విద్యుద్యంత్రం అవసరమని, అందువల్ల ఉత్పత్తి 10 లక్షల నుండి 15 లక్షల టన్నులవరకూ పెరగ గలదని, పరాగా యంత్ర పరికరోత్పత్తి సంస్థను అభివృద్ధి చేస్తే దక్షిణ భారతమున కంతకూ సరిపోయే యంత్రపరికరాలు తయారు కాగలవని, ఇలాగే తెక్కిన పరిశ్రమలను కూడా విస్తృతం చెయ్య వచ్చునని ఆయనన్నారు.

ఉపయుక్త కుటీర పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వమునకు సహాయం చేయటానికి జపానీ నిపుణుడొకనిని తాను ఒక పదిహేను రోజుల్లో ఇక్కడికి పంపనున్నానని కూడా ఆయన నన్నారు.

వెంకట్రామన్ గారు బొంబాయి వెళ్లి, రేపు ఢిల్లి వెడతారు.

లాయకాలీ పరారీ కేసు ముద్దాయిలు

డిఫెన్సుకు బొంబాయి సొలిసిటర్ల కంపెనీ నిరాకరణ

హైద్రాబాదు, జులై 22: మీర్ లాయకాలీ పరారీ కేసులో ఆరుగురు ముద్దాయిలకు డిఫెన్సును తాము ఏర్పాటు చేయబోవటంలేదని బొంబాయి సొలిసిటర్ల కంపెనీ 'మెస్సర్స్ లిటిల్ ఎండ్ కో' వారు జె. ఎ. పింటో అధ్యక్షతనఉన్న ప్రత్యేక న్యాయస్థానానికి తెలియపరిచారు. ఆరుగురు ముద్దాయిలలో ఇద్దరు లాయకాలీ మంత్రివర్గ సభ్యులు, నలుగురు మజ్లిస్ నాయకులు.

పేరుమోగిన విద్రోహి వడ్ల గోపయ్య అరెస్టు

సికింద్రాబాదు, జులై 22: మధిర తాలూకా బాలార్వేట గ్రామస్థులు వడ్ల గోపయ్య అనే పేరుమోగిన విద్రోహిని పట్టుకుని పోలీసుల కప్పగించారు. ఇతడు కమ్యూనిస్టు అని అంటున్నారు. 12 నెలలనుంచీ అజ్ఞాతంగా ఉంటున్న గోపయ్యను జులై 20 తేదీన ఒక గ్రామస్థుడు చూసి, పొలాల్లో పనిచేసుకుంటున్న తతిమా వారికి సంగతి అందజేశాడు. అందరూ చుట్టుముట్టి పట్టుకోబోగా గోపయ్య పారిపోయాడు. ఎలాగైతే నేమి గ్రామస్థులు అతనిని బంధించి పోలీసుల కప్పగించారు.

వరంగల్ జైలునుండి 575 గురు డిటెన్యూల విడుదల

హైదరాబాదు ప్రభుత్వ ఉత్తర్వులు

హైద్రాబాదు, జులై 23: వరంగల్ జిల్లా జైలునుండి 575 మంది డిటెన్యూలను విడుదల చేయవలసిందని హైదరాబాదు ప్రభుత్వం ఆజ్ఞాపించినట్లు నేడిక్కడ తెలిసింది.

ఈ ఖైదీలు నేడే విడుదల అవుతారని నిన్న ఈ జైలును దర్శించిన విడుదల సంఘం వారు చేసిన సిఫార్సుల ననుసరించి ప్రభుత్వం పై ఉత్తర్వు చేసినట్లు కూడా తెలిసింది. విడుదల సంఘంలో ప్రత్యేక కార్యాధికారి టి. అంతాచారి, ప్రత్యేక కమిషనర్ కెప్టెన్ నంజప్ప గార్లు, మరికొందరు స్థానిక ప్రతినిధులు ఉన్నారు.

స్పష్టమైన నేరారోపణలు లేనిడిటెన్యూలందరిని విడుదల చేయాలని హైదరాబాదు ప్రభుత్వం చేసుకున్న సంకల్పానుసారమే ఈ విడుదలలు జరుగుతున్నవి.

ప్రకటన

ఆమదాల వలసలో (విశాఖపట్టణం జిల్లా) మా ఆంధ్రదైనిక, సచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు మరల Y. గోవిందరావుగారిని 28-7-50 నుండి నియమించడమైనది.

మేనేజరు,
ఆంధ్రపత్రిక, జి. టి. మదరాసు.

అచ్చు ఆఫీసు అమ్మకం

మద్రాసు ట్రిప్లికేను హైరోడ్డు నెం. 750 లో పనిచేయుచున్న ప్రొగ్రెసివు ఆర్టు ప్రింటర్సు అను అచ్చు ఆఫీసు అమ్మబడును. డబ్బాలు క్రవును మెషీను, డెమ్మి టెడీలు, క్రవును టేబిళ్లు, కటింగు మెషీను, టైపులు వగైరా ఆస్తులు వుండు టెలిఫోను, పవరుకూడ కలవు.

అయ్యంకి వేంకటరమణయ్య,
ప్రొప్రయిటరు, విజయవాడ.

నోటీసు

తూర్పుగోదావరిజిల్లా కోర్టులో O. P. 61/1950

చనిపోయిన నేతి మహీపతిశాస్త్రి ఆస్తి విషయంలో పిటిషనరు: నేతి కామేశ్వరమ్మ సా॥ రాజమండ్రి.

చనిపోయిన నేతి మహీపతిశాస్త్రికి "ఓరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటి లైఫ్ అష్యూరెన్సు కం. లి॥ బొంబాయి"వారి వల్ల రావలసిన పాలసీ సొమ్ము రు. 4,472-5-0 లున్ను, "ఈస్టు అండ్ వెస్టు ఇన్సూరెన్సు కం॥ లి॥ బొంబాయి" వారివల్ల రావలసిన పాలసీ సొమ్ము రు. 1,760-0-0 లున్ను వెరశి రు. 6,232-5-0 లున్ను రాబట్టుకొనుటకు సదరు మహీపతిశాస్త్రి తల్లి అయిన పిటీషనర్కు వారసత్వపు సర్టిఫికెట్టు యిప్పించమని కోరుతూ దరఖాస్తు చేసినందున అందుకు ఎవరికైనా ఆక్షేపణ వున్నయెడల తెల్పుకొనుటకుగాను ది 23-8-50 తేదీకి వాయిదా వేయబడినది. అందుకు ఆక్షేపణ గలవారు సదరు వాయిదా రోజున ఉదయం 10 గంటలకు యీ కోర్టువారి ఎదుట మనవిచేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు ఆర్డరు కావబడును. అని తెలియచేయడమయినది

పి. వి. చలపతిరావు, బి ఎ, బి ఎల్.,
పిటీషనగుతరపు వకీలు, రాజమండ్రి 17-7-50

గొప్పతగ్గింపు ధరలఅమ్మకము

అతి తక్కువ ధరలలో మా కాతాదారులకు సప్లయి చేయుటకుగాను ఒరిజినల్ స్విస్ లివర్ వాచీల కొత్త కలెక్షైమెంటు మాకు యిప్పుడే చేరినది. 15, 17 జూయల్ వాచీలన్నియు 5 సం.ల గ్యారంటి, మిగతాని 3 సం. ల గ్యారంటి. ప్రతివాచీతో గ్యారంటి సర్టిఫికెట్టు, అందమైన పట్టా, మొకమలు పెట్టె ఉచితంగా సప్లయి చేయబడును. వాచీలు వి. పి. పి.గా పంపబడును, ప్యాకింగు, పోస్టేజి, అమ్మకంపన్ను ఉచితము.

ఉచిత బహుమతులు:—ఒకే ప్యాకింగులో యే రెండు వాచీలకైనా ఆర్డరిస్తే 2 బెల్సులో కంప్లీటుగా ఒక అమెరిక